

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 265 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, డిసెంబర్, 28, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


### మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళి అర్పించిన

# మోదీ, అమిత్ షా..

### మోతీలాల్ నెహ్రూ మార్గ్ నివాసంలో మన్మోహన్ పార్థివదేహం
### మన్మోహన్ భార్యను ఓదార్చిన మోదీ
### మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించనున్న చంద్రబాబు



న్యూఢిల్లీ, డిసెంబర్, 27: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాళి అర్పించారు. ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్‌లో ఉన్న మన్మోహన్ నివాసంలో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. కాసేపటి క్రితం మన్మోహన్ నివాసానికి మోదీ,అమిత్ షావెళ్లారు. ఆయన పార్థివదేహానికినివాళి అర్పించిన అనంతరం... ఆయన భార్యతో మోదీ మాట్లా డారు. ఆమెను ఓదార్చారు. మన్మోహన్ మృతిపట్ల సంతాపాన్ని తెలియజేశారు. మరోవైపు,ఈ మ ధ్యాహ్నం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయ ల్దేరుతున్నారు. మన్మోహన్ సింగ్ కు చంద్రబాబు నివాళి అర్పించనున్నారు

# మన్మోహన్‌కు కడసారి వీడ్కోలు పలికిన సోనియా

- మన్మోహన్ నివాసానికి వచ్చిన సోనియా, రాహుల్
- మన్మోహన్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచిన సోనియా



న్యూఢిల్లీ, డిసెంబర్, 27: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్,రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. సోనియా గాంధీ నిన్న అస్వస్థతకు గురయ్యారు. అయితే, పార్టీలో కురువృద్ధుడిగా పేరుగాంచిన మన్మోహన్ సింగ్ తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో, ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి నేడు మన్మోహన్ నివాసానికి వచ్చారు. మన్మోహన్ సింగ్ పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట తనయుడు రాహుల్ గాంధీ ఉన్నారు.

### కుమార్తె వచ్చాకే మన్మోహన్ సింగ్

# అంత్యక్రియలు

- గత రాత్రి కన్నుమూసిన మన్మోహన్ సింగ్
- అమెరికా నుంచి బయల్దేరిన కుమార్తె
- ఈ అర్ధరాత్రి తర్వాత భారత్ చేరుకునే అవకాశం
- మన్మోహన్ అంత్యక్రియలు రేపు జరుగుతాయన్న కాంగ్రెస్ వర్గాలు



న్యూఢిల్లీ, డిసెంబర్, 27: భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన కాసేపటికే తుది శ్వాస విడవడం తెలిసిందే. రెండు పర్యాయాలు ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ ఇక లేరన్న వార్త తెలిసి యావత్ భారతావని విచారంలో మునిగిపోయింది. మన్మోహన్ భౌతికకాయం ప్రస్తుతం ఢిల్లీలోని నివాసంలో ఉంది. ఆయనకు పూర్తిస్థాయి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయన పార్థివదేహంపై జాతీయ పతాకాన్ని కప్పి ఉంచారు. కాగా, మన్మోహన్‌సింగ్ కుమార్తెల్లో ఒకరు అమెరికా నుంచి రావాల్సి ఉండడంతో, ఆయన అంత్యక్రియలను రేపు నిర్వహించనున్నారు.



### ప్రజలకు ఏం చేయాలని మన్మోహన్ ఎప్పుడూ ఆలోచిస్తుండేవారు: హజారే

న్యూఢిల్లీ, డిసెంబర్, 27: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే సంతాపాన్ని ప్రకటించారు. దేశ అభ్యున్నతికి, సమాజ సంక్షేమానికి మన్మోహన్ ప్రాధాన్యత ఇచ్చారనిఅన్నారు. పుట్టినవారంతా మరణిస్తారని కానీ, వారుచేసిన గొప్ప పనులు,వారసత్వం మాత్రం మిగిలి పోతాయని చెప్పారు. దేశఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను మన్మోహన్ చూపించారని కొనియాడారు.

### మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి

# సీఎం రేవంత్‌రెడ్డి నివాళి



న్యూఢిల్లీ,డిసెంబర్ 27: మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అనారోగ్య కారణాలతో 26 డిసెంబర్ రాత్రి తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజ నర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. కాగా.. కొంతకాల ంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు న్న మన్మోహన్ సింగ్.. స్పృహ కోల్పోయారు. ఎయిమ్స్ లోని మెడికల్ ఎమర్జెన్సీకి తరలించారు. రాత్రి 9:51 గంటలకు మన్మోహన్ కన్నుమూసినట్టు ఎయిమ్స్ ప్రకటించింది. 1932 సెప్టెంబర్ 26న అవిభక్త భారత్‌లోని పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన మన్మోహన్ సింగ్.. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా సేవలందించారు.

### మన్మోహన్ సింగ్‌కు

# భారతరత్న ఇవ్వాలి

### తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ

నిన్న రాత్రి తుది శ్వాస విడిచిన మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి
మన్మోహన్ అంటేనే సంస్కరణలు గుర్తుకొస్తాయన్న మల్లు రవి

హైదరాబాద్,డిసెంబర్, 27,తెలంగాణ పత్రిక : మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి విజ్ఞప్తి చేశారు. మన్మోహన్ లేనిలోటు ఈ దేశానికి తీరనిదన్నారు. మన్మో హన్ సింగ్ నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు. ఢిల్లీలో ఆయన పార్థివదేహానికి ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు. మల్లు రవి కూడా ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... మన్మోహన్ అంటేనే సంస్క రణలు గుర్తుకు వస్తాయన్నారు.

### భరతమాత ముద్దుబిడ్డల్లో

# మన్మోహన్ ఒకరు...

### దేశానికి తీరని లోటు.. మన్మోహన్ మృతిపై రాష్ట్రపతి ముర్ము స్పందన
### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత
### విద్య, పరిపాలనను సమానంగా విస్తరింపజేసిన అరుదైన రాజకీయ నాయకుల్లో మన్మోహన్ సింగ్ ఒకరని కితాబు



న్యూఢిల్లీ,డిసెంబర్, 27: భారత మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విద్య, పరిపాలనను సమానంగా విస్తరింపజేసిన అరుదైన రాజకీయ నాయకుల్లో మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.
దేశానికి ఆయన చేసిన సేవ, ఆయన రాజకీయ జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటని అన్నారు. భరతమాత ముద్దుబిడ్డల్లో ఒకరైన మన్మోహన్‌కు మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.




### పంజాగుట్ట నిమ్స్ దగ్గర ఉద్రిక్తత.. సిబ్బంది నిరసన

హైదరాబాద్,డిసెంబర్, 27,తెలంగాణ పత్రిక: పంజాగుట్టలోని నిమ్స్ ఎమర్జెన్సీ విభాగం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. నిమ్స్ వర్కర్‌ను పంజాగుట్ట పోలీసులు కొట్టడాన్ని నిరసిస్తూ సిబ్బంది ఆందోళనకు దిగారు. గురువారం ఓ పేషెంట్ ఎంఆర్ఐ స్కానింగ్‌కోసం నిమ్స్ ఆసుపత్రికి వచ్చారు. స్కానింగ్ పూర్తయిన తర్వాత చూడగా.. బంగారు గొలుసు కనిపించకపోవడంతో ఆరోగి విధుల్లో ఉన్న వర్కర్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. చివరకు ఆ బంగారు గొలుసు రోగి వద్దే లభించింది. విచారణలో భాగంగా నిమ్స్ వర్కర్‌ను పంజాగుట్ట పోలీసులు కొట్టారంటూ ఇతర సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు.



### ఘోర బస్సు ప్రమాదం..

# 8 మంది మృతి

పంజాబ్,డిసెంబర్, 27: బఠిండాలో ఘోర ప్రమాదం జరిగింది. వంతెనను రెయిలింగ్‌ను ఢీకొట్టిన బస్సు.. కాల్వలో పడింది. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా, మరో 18 మంది గాయపడ్డారు. జీవన్ సింగ్ వాలా గ్రామ సమీపంలో ఈ ఘటన జరిగింది. క్షతగాత్రులు షహీద్ భాయ్ మణి సింగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 50 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తున్నబస్సు సర్దుల్‌గఢ్ నుండి బఠాండాకు వెళ్తుండగా జీవన్ సింగ్ వాలా దగ్గర కాలువలో పడడంతో ఈ ప్రమాదం జరిగింది. ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానికుల సహకారంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

### తెలంగాణ ఏర్పాటు వరకు

# మన్మోహన్ విశేష సహకారం

- తెలంగాణ ఉద్యమం సమయంలో మన్మోహన్ సింగ్ అందించిన సహకారం మరువలేనిది: కేసీఆర్
- తెలంగాణ సమాజానికి ఆయన అత్యంత ఆప్తుడు అన్న కేసీఆర్ ఆర్థిక సంస్కరణల రూపకర్తగా అద్భుతమైన సేవలు అందించారని కితాబు

హైదరాబాద్,డిసెంబర్, 27,తెలంగాణ పత్రిక : తెలంగాణ ఉద్యమం సమయం నుంచి రాష్ట్రం ఏర్పాటు వరకు మన్మోహన్ సింగ్ అందించిన సహకారాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరిచిపో దని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. భారత్‌లో ఆర్థిక సంస్కరణల రూపకర్తగా మన్మోహన్ సింగ్ దేశానికి అద్భుతమైన సేవలు అందించారని ప్రశంసించారు. మన్మోహన్ సింగ్‌తో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. తెలంగాణ కోసం తాము ఉద్యమించిన సమయంలో ప్రతి సందర్భంలోనూ ఆయన మనోధైర్యాన్ని నింపారని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ఏర్పాటయిందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అత్యంత ఆప్తుడు అన్నారు.



# అతివేగానికి ఇద్దరు యువకులు బలి

- మాదాపూర్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం..
- బైక్ అదుపుతప్పి డివైడర్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి
- మృతులు బోరబండకి చెందిన రఘుబాబు, ఆకాన్ష్‌గా గుర్తింపు



హైదరాబాద్,డిసెంబర్,27,తెలంగాణ పత్రిక: అతి వేగానికి ఇద్దరు యువకులు బలయ్యారు. మాదాపూర్ పరిధిలో బైక్ అదుపుతప్పి డివైడర్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు. అయ్యప్ప సొసైటీ 100ఫీట్ రోడ్లో బుల్లెట్ బైక్‌పై వేగంగా ఇచ్చిన ఇద్దరు యువకులు డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డుపై పడ్డారు. ఈ ఘటనలో ఓయువకుడు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు హాస్పిటల్ తరలిస్తుండగా ప్రాణాలు వదిలాడు. మృతులు బోరబండకి చెందిన రఘుబాబు, ఆకాన్ష్‌గా గుర్తించారు. బైక్ నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న మాదాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. ఇదిలా ఉండగా.. వేగం కన్న.. ప్రాణం మిన్న.. అతివేగం ప్రాణానికే ప్రమాదకరం.. ఇలాంటి సూచనలు ఎన్ని పెట్టినా,పోలీసులు, రవాణాశాఖ ఎన్ని తనిఖీలు చేపట్టినా వాహనదారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు ముంచుకొస్తున్నాయి.

# మొగిలిపాక గ్రామంలో

## నూతనంగా శ్రీ ఆంజనేయస్వామి శివాలయం. గుడి కమిటీ ఎన్నిక



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 27.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి.గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ సమక్షంలో.నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి శివాలయం గుడి కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా. ముద్దసాని లక్ష్మారెడ్డి. ముద్దసాని జయసింహారెడ్డి. ముద్దసాని మంజుల. జడిగే వెంకన్న. మొగిలి పాక పరాశ రాములు. ను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ వెళ్లి కలవడం జరిగింది. గుడి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి రావలసిందిగా ఎమ్మెల్యేను ఆహ్వానించినారు..ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానం చేసినారు. .. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి. ముద్దసాని రామచంద్ర రెడ్డి. అంజిరెడ్డి. నవీన్ రెడ్డి.రాజశేఖర్ రెడ్డి.పాల్గొన్నారు.

# ఆఫీస్ లలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు చిత్ర పటాలు పెట్టాలి

## గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు



**మంగపేట,డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)**మండలంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మండల నాయకులు ఈసంపెల్లి సురేందర్ మాదిగ అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం విలేకర్ల సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా, బీమ్ రావ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు చిత్ర పటాలు ప్రతి ప్రభుత్వ ఆఫీస్ లలో ప్రవేట్ విద్య సంస్థలలో పెట్టాలలి ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ కులాల ప్రజలకు రాజ్యాంగం వల్లనే ఓటు హక్కు నుండి మొదలుకొని విద్య ఉద్యోగ అవకాశాలు అందుతున్నవి ఇలాంటి మహనీయుల చిత్ర పటాలు ఆఫీస్ లలో లేక పోవడం చాలా బాధాకరం డా అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ చిత్ర పటాలు పెట్టాలి లేని పక్షంలో వారిని ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రతి ఆఫీస్ లలో బీమ్ రావ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ చిత్ర పటాలు పెట్టాలి అదే విదంగా జయంతి వర్ధంతిలు వేడుకలు ఘనంగా జరుపాలి వర్ధంతులకు జయంతిలకు ప్రభుత్వం ప్రత్యక బడ్జెట్ విడుదల చేయాలనీ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజా సంఘాల డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లంజపెల్లి సారయ్య తిప్పని సత్యం దాసరి లక్ష్మీనారాయణ లంజపెల్లి నాగయ్య దాసరి శ్యాంబాబు మాస్కపెల్లి సత్యనారాయణ లంజపెల్లి ఆదినారాయణ బోడ నారాయణ బొల్లె నర్సింహారావు లంజపెల్లి సమ్మయ్య మాదిగ పాల్గొన్నారు.

# ప్రకృతిని,భూమాత ను కాపాడుటలో మేము భాగస్వాములు అవుతాం

## - స్వచ్ఛంద సంస్థలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27(తెలంగాణ పత్రిక ):** జిల్లా కేంద్రంలో సరస్వతి విద్యానిలయంలో శుక్రవారంతెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ 2015 సంవత్సరంలో ప్రారంభించి ఇప్పటికి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంస్థ గా గుర్తింపు పొంది పర్యావరణ మీద ఉమ్మడి రాష్ట్రలా లో 276స్కూల్ లలో పని చేస్తూ సుమారు 35 లక్షలకు పైగా మొక్కలు నాటి పర్యావరణం కోరకుపనిచేస్తూన్న మాసంస్థకు మీరందరూ భాగస్వాములై ప్రకృతిని,భూమాత ను కాపాడుటలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములై పర్యావరణం కొరకు కంకణ బద్దులు కావడం అభినందనీయమని అన్నారు.మనం మట్టి,గాలి, నీరు, కలుషితం కాకుండా చూడాలని ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని, ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దండ మురళీధర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నెమ్మాది సంజీవయ్య, కొండారెడ్డి, ముప్పారావు నరేందర్, యాతకుల సునీల్, బాలాజీ, జ్యోతుల శ్రీనివాస్, సుధాకర్, వంశీ, వేణు మాధవ్,మామిడి పరంధాములు,డి. మదనచారి, అలెగ్జాండర్, సిజిఆర్ జిల్లా బాధ్యులు మామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి మల అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవం

## పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)** కాప్రా డివిజన్ సాయిరాం నగర్ సాయిబాబా నగర్ లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవం శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి లు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శ్రీ సాయి సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గణపతి హెూమం, కలిశాభిషేకము, కోటి తులసి అర్చన,పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తుని చాటుకున్నారు చుట్టూ పరిసర ప్రాంతం అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది తదుపరి 2000 మందికి అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ హరినాథ్ రెడ్డి, కోశాధికారి శేఖర్ చారి,జాయింట్ కోశాధికారి ప్రసాద్, సీనియర్ నాయకులు బండారి నీలం రెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, అన్న ప్రసాదం వల్లమాల ప్రవీణ్ సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి, షేర్ మణెమ్మ, రజనీకాంత్ రెడ్డి, సీతారామరెడ్డి, నవీన్ గౌడ్,బంక వెంకటేష్ వివిధ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది

# నూతన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కమిటీ ఆవిర్భవం



**మంగపేట,డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)** ములుగు జిల్లా మంగపేట మండలం లో వర్కింగ్ చేసే పాత్రికేయులు కలసి మండల కేంద్రంలో సమావేశమై మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ని ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కమిటీ అధ్యక్షులుగా తాళ్లూరి మధుకర్ ప్రధాన కార్యదర్శి గా వెలిగేటి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు చిట్యాల రాజశేఖర్ కోశాధికారి సామల సాంబశివారావు గౌరవ సలహాదారు చెట్టుపెల్లి లవకుమార్ ను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు తాళ్లూరి మధుకర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సభ్యులకు మండలంలో అనేక వర్కింగ్ కమిటీలు ఉన్నా వాటికీ దీటుగా ఎదుర్కొని పలు సమస్యలపై పోరాడుతానని ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కరించ గలనని అందరికి అందుబాటులలో ఉంటానని వాగ్దానం చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నూతి వెంకటేశ్వర్లు అచ్చే మహేష్ పరికి శ్రీనివాస్ యాసం హరీష్ ఏండి రఫీ చిట్యాల సాంబశివారావు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి దిగ్భ్రాంతి గురి చేసింది



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27(తెలంగాణ పత్రిక ):**మాజీ ప్రధానమంత్రి ప్రపంచంలో నే గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త మన్మోహన్ సింగ్ మరణం దేశం యావత్తు కు దిగ్భాంతి గురిచేసిందని సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేశ్ తెలిపారు. శుక్రవారం సుధా బ్యాంకు ఆవరణలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి వేసి పూల మాలలు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థిక సరళీకృత విధానాలను భారత దేశంలో అనుసరింపజేసి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షింపజేసి పునారిల్లుతున్న దేశ ఆర్థిక వ్యవస్థనుగాడిలో పెట్టి దేశ ప్రధానిగా ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ రోజున భారతదేశ ప్రపంచంలోనే ఐదవ గొప్ప ఆర్థిక శక్తిగా ఎదగడానికి బీజాలు వేసి, పునాదులు వేసి క్రమశిక్షణ ,ఆర్థిక వైద్యుడిగా ఎంతో పరిజ్ఞానం కలిగి మన దేశానికి ఎనలేని సేవలు చేశారని అందుకు సుధ బ్యాంకు ఘనమైన నివాళులర్పిస్తుంది అని అన్నారు.వారు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా జీవితాంతం ఆర్థిక రంగంలో పనిచేసి దేశానికి ఆర్థికంగా పరిపుష్టి చేయడానికి వారు చేసిన సేవలను భారతదేశము కొనియాడుతు నివాళులు అర్పిస్తుందని తెలిపారు. అమలులో అన్నఆధార్ కార్డు, సమాచార హక్కు చట్టం మొదలైనవి ఎన్నో కొత్త విధానాలను ప్రవేశపెట్టి ప్రపంచ పటంలో భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు రవీందర్ రెడ్డి మాధవి, సైదులు, సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మ శాంతికి చెకురాలి ప్రత్యేక ప్రార్ధనలు చేసిన

## - ఉస్మానియా మస్జిద్ కమిటీ



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 27**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినందుకు హుజూర్నగర్ ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. 27-12-24 శుక్రవారం నాడు మధ్యాహ్నం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఉస్మానియా మజీద్ వక్ఫ్ లో ఉస్మానియా మజీద్ కమిటీ వక్ఫ్ మాజీ అధ్యక్షులు, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ ఆత్మ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక సంస్కరణల కర్తగా, కేంద్రఆర్థిక శాఖ మంత్రిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా, ఆర్బిఐ గవర్నర్గా, అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశ 13వ యూపీఏ ప్రధానిగా పది సంవత్సరాలు అవిశ్రాంతంగా పరిపాలించిన పద్మ విభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ కాలంలో ఆధార్, ఉపాధి హామీ, ఆర్.టి.ఐ చట్టం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన గొప్ప పరిపాలన దక్షుడు అన్నారు. మన్మోహన్ సింగ్ లేని లోటు పూడ్చలేనిదని అన్నారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ షేక్ సైదా, షేక్ జానీపాషా మాక్సూద్ మౌలానా మదా ర్ సాబ్ గాలిబ్ సాబ్ ఇబ్రహీం సోహెల్ ఇమ్రాన్ నసీర్ జావీద్ మజీద్ రజఅలీబాబా సిరాజ్ షారు మీరా జలీల్ జానీమియా మంజూర్ అహ్మద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో మాజీ ప్రధానికి ఘన నివాళులు



**కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 27.**కోటగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ (డిసిసి ప్రధాన కార్యదర్శి) ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కొట్టం మనోహర్ మాట్లాడుతూ.. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశానికి చేసిన సేవలు మరువలేవమని కొనియాడారు. ప్రధానమంత్రి రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతోనే అంకితమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులందరికి గౌరవించే విధంగా ఆయన ఉపన్యాసంలో మాట్లాడేవారని గుర్తు చేశారు. ఆయన ప్రవేశపెట్టి ఆర్థిక సంస్కరణలు భారత వ్యవస్థలు గణనీయంగా అభివృద్ధి చేశాయని పేర్కొన్నారు. ఆయన 2004 సంవత్సరం నుండి 2014 అని వరకు భారత దేశ ప్రధానిగా కొనసాగారని గుర్తు చేశారు. ఆయన ఆత్మ శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్ మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు మాజీ ఎంపీటీసీ సోన్ కాంబ్లే సాయిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింది



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-**దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో దేశం గొప్ప నాయకుని కోల్పోయిందని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట పై గల వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణంలో దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతూ, మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి, రెండు నిముషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాకర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో జన్మించిన మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగి, దేశ ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకు విశేషంగా కృషి చేశారని, దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిని దేశం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన విధానాలు దేశంలో పేదరికం తగ్గించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అపూర్వ దివ్యాంగుల పాఠశాల లో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి ఘన నివాళి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27(తెలంగాణ పత్రిక ):** భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) కి అపూర్వ దివ్యాంగుల పాఠశాల యజమాన్యం మరియు విద్యార్థిని,విద్యార్థులు తరపున శుక్రవారం భారతదేశ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డి మదనాచారి మాట్లాడుతూ ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్ను దేశం గుర్తించిన నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అపూర్వ బధిరులపాఠశాల నిర్వాకులు సరిత,ఉపాధ్యాయులు స్వరూప,నీరజ, హేమలత, మంజుల,కాంతమ్మ,పార్వతి, ఈశ్వర్, సమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్ లో సైలెన్సర్స్ పై స్పెషల్ డ్రైవ్







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)**ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో సైలెన్సర్స్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, 13 సైలెన్సర్ కేసులు బుక్ అయినాయని ఎస్హెచ్ఓ లక్ష్మీ మాధవి తెలిపారు, ఆర్ఎస్ఐ నరేష్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టాఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సంపాదకీయం

## వలస కార్మికుల ఆకలి కేకలు..!

ఎక్కడనుంచో వచ్చి పని చేస్తున్న తమకు హక్కూ, చట్టమూ వుందని తెలీక కాంట్రాక్టర్ ఇచ్చిన కూలి తీసుకోవడం తప్ప ఎదిరించడం లేదు. చేయమన్నంత కాలం పని చేయడమే తప్ప పని గంటల లెక్క వారికి తెలీదు. ఇచ్చినంత పుచ్చుకోవడమేగానీ ఇంత తక్కువ ఇచ్చారేమని అడిగే ధైర్యమూ వారికి లేదు. ఇంటికి వెళ్లకూడదంటే బాధతో పని చేయడమే తప్ప ఎందుకు పంపరని ప్రశ్నించడంలేదు. ఎక్కడ పనిచేయాలని చెబితే అక్కడ పనిచేయడమే తప్ప అది ప్రమాదకర ప్రదేశమని, ఏ చిన్న ప్రమాదం జరిగినా తాను చనిపోతానని ఏ కోశానా అనుకోడు. ఇదంతా తన కుటుంబాన్ని పోషించుకోవడానికి చేస్తున్న పనిగానే వలస కార్మికుడు భావిస్తున్నాడు. ఇదే పరిశ్రమాధిపతులకు, లేబర్ కాంట్రాక్టర్లకు ఒక వరంగా మారింది. వలస కార్మికులను మోసగించడానికి ఇదొక అస్త్రమైంది. విద్యార్హతలు కల్గిన వారికి ఎక్కువ జీతం ఇవ్వాల్సి వస్తుందని, తక్కువ జీతానికి పనిచేస్తున్న వలస కార్మికులను ప్రమాదకర ప్రదేశాల్లో పెట్టుకొని పనిచేయించడంతో ప్రతీ ప్రమాదంలోనూ వీరు చనిపోవడమో, తీవ్రంగా గాయపడ్డమో జరుగుతోంది. అచ్యుతాపురం సెజ్‌లోని అసెన్షియా, సీనర్జిన్ కంపెనీ, వివిధ పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల్లో చనిపోయిన, గాయపడినవారు ఎక్కువ మంది వలస కార్మికులే. యజమానులు ఏ పరిహారం చెల్లించకుండా, వైద్యం చేయించకుండానే వారిని సొంత ప్రాంతాలకు పంపిస్తున్న ఘటనలున్నాయి. సిఐటియు జోక్యం చేసుకున్న చోట బాధిత వలస కార్మిక కుటుంబాలకు కొంత న్యాయం జరుగుతున్నా, బయటకు తెలిని ప్రమాదాల్లో వారు తీవ్రంగా నష్టపోతున్నారు. మృత దేహాలను, క్షతగాత్రులను రహస్యంగా సొంత ప్రాంతాలకు పంపిస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ (జెఎన్‌పిసి), అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా, ఇతర పరిశ్రమలు, హెటిరో, డెక్కన్ కెమికల్ పరిశ్రమలోనూ, ఎన్ఎఒబి నిర్మాణంలోనూ జరిగిన ప్రమాదాల్లో ప్రాథమిక వైద్యం చేయించకుండానే ఇళ్లకు పంపిన విషాదకరమైన పరిస్థితులున్నాయి. అస్సాం, బీహార్, చత్తీస్‌గఢ్, జార?ండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది వలస కార్మికులు ఇక్కడ వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్నారు. వీరికి పని, వేతన భద్రత లేదు. కనీస సదుపాయాల్లేని జైలు కంటే ఘోరమైన చీకటి రేకుల షెడ్లలో బంధించినట్లు వలస కార్మికులను పెడుతున్నారు. మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల సౌకర్యం వీరికి వుండదు. రాత్రి డ్యూటీ చేసుకొని నిద్ర పోదామన్నా సరైన వసతి లేదు. పరిశ్రమల్లోనే కాదు, ప్రమాదకరమైన, కఠినమైన నిర్మాణ పనుల్లోనూ వలస కార్మికులు వున్నారు. ఎన్ఎఒబి నిర్మాణ పనుల్లో స్థానిక నిర్వాసిత, ప్రభావిత గ్రామాలకు చెందిన 371 మంది వుండగా, ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు దాదాపు నాలుగు వేల మంది వున్నారు. ప్రతీ 20 మంది కార్మికులలో ఒకరు వలస కార్మికుడు అని అంచనా. దేశంలో వలస కార్మికుల ఆకలి కేకలు, మరణాల వార్తలు పదే పదే వస్తున్నాయని.. వారికి సాయం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టాయని సుప్రీంకోర్టు పలుసార్లు ప్రశ్నించింది. కోవిడ్ సందర్భంలో తమ సొంత ప్రాంతాలకు వెళ్లడానికి వలస కార్మికులు పడ్డ కష్టాలపై సుప్రీంకోర్టు చలించిపోయింది. ''స్వస్థలాలకు వెళ్లాలని ప్రయత్నిస్తున్న వలస కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు మాకు ఆందోళన కలిగిస్తున్నాయి. వారికి రిజిస్ట్రేషన్, రవాణా, ఆహారం, తాగునీరు అందించడంలో పలు లోపాలను మేం గుర్తించాం'' అని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు వలస కార్మికుల బతుకుల్లో ఏ మార్పూ లేదు. ఏ సదుపాయాలూ వారు పొందడంలేదు. వలస కార్మికుల చట్టం 1979 ప్రకారం వారికున్న హక్కులేవీ అమలుచేయడంలేదు. వలస కార్మికులను పనిలో నియమించుకొనే కాంట్రాక్టర్లు లైసెన్సులు పొందాలన్న నిబంధన సరిగా పాటించడంలేదు. పాటించిన కొంతమంది కాంట్రాక్టర్లు వారికి నివాసిత ప్రాంతాల్లో కనీస వసతులు కల్పించడంలేదు. వలస కార్మికుల నుంచి కమీషన్ పొందడంపై వున్న శ్రద్ధ, వారి బాగోగులపై వుండడంలేదు. కుటుంబాలకు విద్య, వైద్య సదుపాయం కల్పించాలన్న నిబంధన అమలుచేయడంలేదు. ప్రయాణ చార్జీలు ఇవ్వడం లేదు. సెలవులు సరిగా ఇవ్వరు. కనీస వేతనాలు చెల్లించరు. అత్యవసర పరిస్థితుల్లో ఇళ్లకు వెళ్లాలన్నా పంపించరు. వలస కార్మికుల చట్టం 1979 కార్మికుల హక్కులను, ప్రయోజనాలను పరిరక్షించే అతి ముఖ్యమైన చట్టం. యజమానుల దోపిడి నుంచి రక్షించే చట్టం ఇది. వలస కార్మికుడిని పనిలో పెట్టుకొనేముందు ప్రతీ కాంట్రాక్టర్ తప్పనిసరిగా సంబంధిత అధికారి నుంచి లైసెన్స్ పొందాల్సి వుంది. వలస కార్మికులను గుర్తించి, వారి ప్రాంతాలను నోటిఫై చేసే బాధ్యతను కార్మికశాఖ తీసుకోవడంలేదు. ఏ వివరాలనూ గుర్తించడంలేదు. ఏ వర్కర్ ఎక్కడ నుంచి ఎప్పుడొచ్చాడో, ఏ పరిశ్రమలో ఎంతమంది వలస కార్మికులు ఏ పని చేస్తున్నారో సమాచారం సేకరించరు. వారికి కనీస సదుపాయాలు, వసతులు లభిస్తున్నాయో లేదోనన్న స్థానిక పరిశీలన అసలే లేదు. కనీస వేతనాల చట్టం 1948 నిబంధనల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వలస కార్మికులకు షెడ్యూల్ ఉద్యోగులతో సహా వేతనాలు సవరించాల్సి వుంది. వలస కార్మిక చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం అంతర్రాష్ట్ర వలస కార్మికులకు కనీస వేతనాల చట్టం 1948 సెక్షన్ 41 ప్రకారం నిర్ణయించిన వేతనాల కంటే తక్కువ చెల్లించకూడదు. పని, నివాసిత ప్రాంతాల్లో వలస కార్మికులపై ఎటువంటి దౌర్జన్యాలకు పాల్పడకుండా తగిన రక్షణ చట్టాలున్నాయి. అయితే, సరళీకరణ నేపథ్యంలో పరాయీకరణ పెరిగింది. యాజమానులు తమ దోపిడీని మరింత విస్తృతం చేసుకోవడానికి వలస కార్మికులతో రాత్రి, పగలు అత్యధిక గంటలు పని చేయిస్తున్నారు అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వలస కార్మికుల చట్టాల అమలుపై శ్రద్ధ పెట్టడం లేదు. యాజమాన్యానికి అనుకూలవైన విధానాలు, చట్టాలను తీసుకొచ్చాయి. దీంతో అవి దేశంలో 4.14 కోట్లకు పైగా వున్న వలస కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకొనే అమానవీయ పద్ధతులను అనుసరిస్తున్నాయి. ప్రధానంగా సెజ్‌లలో కార్మిక సంఘాలు పెట్టుకొనే అవకాశం లేకపోవడంతో కాంట్రాక్టర్లు, యజమానులకు వలస కార్మికులను దోపిడీ చేయడం, మోసగించడం మరింత సులభమైంది. అయితే, కేరళలో సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం వలస కార్మికులను అతిథి కార్మికులుగా గుర్తించి ప్రత్యేక చట్టాలు చేసింది. కనీస వేతనాలు అమలు చేస్తోంది. సంక్షేమ పథకాలు వర్తింపజేస్తోంది. ఈ తరహా రక్షణ మిగిలిన రాష్ట్రాల్లో చేయాల్సిన అవసరముంది. మన రాష్ట్రంలో వలస కార్మికులకు పని ప్రాంతంలో రక్షణకు ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. సొంత రాష్ట్ర ప్రజల వలె ఉచిత వైద్యం, ఉచిత రేషన్ సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వ పథకాలు అందజేయాలి. పిల్లలకు ఉచిత విద్య అందించాలి.

# కూలీలకు ఆర్థిక సహాయ పథకానికి విధి విధానాలను రూపొందించండి

**- మంత్రి సితక్కకు దళిత ప్రజా సంఘాల వినతి.**
**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్27(తెలంగాణ పత్రిక):**భూమి లేని ఉపాధి హామి, రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టి విధివిధానాలను రూపొందించి అమలు చేయాలని రాష్ట్ర పంచాయతి రాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రికి దళిత,వ్యవసాయ ప్రజా సంఘాల నాయకులు విన్నవించారు. శుక్రవారం హైదరాబాద్ ప్రజాభవన్ లో మంత్రి నివాసంలో సీతక్కను దళిత,ప్రజా సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించి చర్చించినట్లు దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించారని శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామిలో బాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ లో భూమి లేని,ఉపాధి హామి రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజెస్తామని హామి ఇచ్చారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన సభలలో కూలీల ఆర్థిక సహయానికి దరఖాస్తులనుస్వీకరించారన్నారు.రాష్ట్ర బడ్జెట్ లో 1200 కొట్లను సైతం కేటాయించారన్నారు.ఇటివల డిప్యూటీ సియం ,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కూలీల ఆర్థిక సహయ పథకాన్ని డిసెంబరు 28 నుండి అమలు చెస్తామని వేర్వేరు గా ప్రకటించినప్పటికి ఈ ఫథకం అమలుకు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదన్నారు.కాని పత్రికలలో వివిధ కథనాల ప్రకారం భూమి లేని వారికి, ఉపాధి హామిలో వంద రోజులు పూర్తి చేసిన కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నది ప్రచారం జరుగుతుందన్నారు.కాని గత పదేళ్ళుగా బిజెపి అధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గించడం,ఆన్ లైన్ హాజరు ఎన్.యం.ఎస్.ఎస్,అధార్ బెసెడ్ పెమెంట్ పేరుతో ఉపాధి పథకాన్ని ఎత్తివేయాడానికి చెస్తున్న కుట్రలో బాగంగా కూలీలకు సక్రమంగా పనులు కల్పించడం లేదన్నారు. చెసిన పనికి సకాలంలో వేతనాలు అందడం లేదు.కనీస వేతనం చెల్లించకపొవడంతో ఉపాధి హామి కూలీలు ఉపాధి హామి పని పట్ల విముఖత చూపించాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారన్నారు.వందరోజుల పని లక్షాలాది కుటుంబాలకు అందలేదని,కేంద్ర ప్రభుత్వ యంజి ఎన్ ఆర్ ఇజి ఎస్ వెబ్ సైట్ ప్రకారమే 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1,34,963 లక్షల కుటుంబాల కు,2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 30,380(26-12-2024 నాటికి)వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలు కల్పించారన్నారు. కనుక వందరోజుల ప్రతిపాదికన ఆర్థిక సహాయం అందజెస్తే లక్షలాది మంది కూలీలలు నష్టపొతారన్నారు.భూమిలేని మరియు ఒక ఎకరం లోపు భూమి వున్న కుటుంబాలకు ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు.ఉపాధి



హామి పథకం లో వందరోజులు పూర్తి చెసిన వారికి పరిమితం చేయకుండా రాష్ట్రంలో 53 లక్షల ఉపాధి హామి జాబ్ కార్డులో పేర్లు వున్న 1.10 కోట్ల కూలీలకు అమలు చేయాలన్నారు. విడతలో వారిగా కాకుండా ఒకెసారి 12 వేలు చెల్లించాలి.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏడాదికి ఒకసారి 12 వేలు కాకుండా ప్రతి నెల 3 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టణ, మహిళ గృహ తదితర అసంఘటిత కార్మికులకు ఈ పథకాన్ని వర్తింప చేయాలన్నారు.గ్రామిణ ఉపాధి హామి కూలీలకు రైతుభీమా లాగా కూలీ భీమా పథకాన్ని అమలు చేయాలని కొరారు. ఒంటరి మహిళలు, వికలాంగుల కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.సియం ప్రజావాణి లో సైతం పిర్యాదు చేశామని శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ సంఘాల నేతలు నాగయ్య, వెంకట్రాములు, విస్సా కిరణ్, స్కైబాబ్ బాబు, కొండల్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా..!?

**- అక్రమ రవాణాపై ప్రశ్నించిన విలేకరులకు బెదిరింపులు**
**- ఇసుక రవాణాకు ఏ అధికారి, ఏశాఖ అనుమతులు ఎందుకని దాటవేత**
**-విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే సంబంధిత అధికారులు ఏంచేస్తున్నట్లో**

**కుకునూరుపల్లి, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):** నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఇసుక అక్రమ రవాణా చేసేందుకు ఏ శాఖ అనుమతి కానీ, ఏ అధికారి అనుమతి కానీ తాము ఎందుకు తీసుకోవాలని అంటూ వారు రెచ్చిపోతున్నారు. అక్రమ రవాణా పై ప్రశ్నించిన విలేకరులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి అక్రమ ఇసుక రవాణాను అరికట్టే సంబంధిత శాఖల అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం పై ప్రజలు పలు రకాల ఆరోపణలు చేస్తున్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో అక్రమ ఇసుక రవాణా వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఇసుకను ఎక్కడినుంచి తీసుకొస్తున్నారని అడిగినా సరైన సమాధానం చెప్పడం లేదు. కొందరు వ్యక్తులు ప్రజ్ఞాపూర్ కేంద్రకంగా ఈ ఇసుక డంపులను నిల్వచేసి, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొందరు ఇసుక దందా బ్రోకర్లను మధ్యలో అడ్డం పెట్టుకొని రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా మినీ టిప్పర్లు, టాటా ఏస్ బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ఈ అక్రమ ఇసుక దందాను నిర్వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ అక్రమ దందాను అరికట్టాల్సిన అధికారులు ఇప్పటికైనా మేల్కొని, ఎలాంటి ఫీజులు చెల్లించకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఈ దందాపై నిగా పెంచాలని, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ అక్రమ ఇసుక రవాణా గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ఇసుకను రవాణా చేస్తున్నారని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం ప్రజ్ఞాపూర్ నుండి ఇసుకను రవాణా చేస్తున్న రాయవరం గ్రామానికి సంబందించిన ఒక వ్యాపారిని ఇసుక గురించి ఒక పత్రిక విలేకరి ఆరా తీయగా సదరు వ్యాపారి ఆ పత్రిక విలేఖరిపై చిందులు వేసి చిర్రుబుర్రులాడాడు. టిఎస్ 36 టిఏ 2619 నంబరు గలమినీ టిప్పర్ లో ఉదయం వేళలో అందరూ చూస్తుండగానే యదేచ్ఛగా ఇసుక రవాణా చేయడం గమనార్హం. రాజీవ్ రహదారిపై ఎప్పుడు తనిఖీలు చేసే పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారుల దృష్టిలో ఈ విషయం లేకపోవడంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేయడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ అక్రమ రవాణాను అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

**- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల అఖిల్ యాదవ్**

**కొండపాక, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):**ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరమని, అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల అఖిల్ యాదవ్ పేర్కొన్నారు. దుద్దెడ గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మీ భర్త ఓజయ్య కుటుంబానికి శుక్రవారం దుద్దెడ గ్రామపంచాయతీ కార్యాలయంలో వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13 వేల రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అఖిల్ యాదవ్ మాట్లాడుతూ పేదలకు ఆపన్న హస్తంగా సీఎం సహాయ నిధి పథకం ఎంతో తోడ్పడుతుందని, నిస్సహాయస్థితిలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా ఆసరాను అందిస్తుందన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా ముందుకు సాగుతుందని, నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు ఎటువంటి కష్టాలు ఉండవని, సకల జనులకు ఆనందాన్ని ఇచ్చేదే



ఇందరమ్మ రాజ్యం అని కొనియాడారు. ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం సహాయనిది ఉపయోగంగా మారి వారి కుటుంబాలకు ఎంతో ఆసరా కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ గ్రామ మాజీ సర్పంచ్ మహాదేవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్ మాదిగ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, ఆరేపల్లి శ్రీనివాస్ గౌడ్, బూర్గుల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బూర్గుల కనకారావు, ఆరేపల్లి భాస్కర్ గౌడ్, బాకీ రాజశేఖర్, కార్తీక్, ఇద్దుం శ్రీనివాస్, దయ్యాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో పడగ!

**-పల్లెల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ దందా షురూ**
**-డైలీ, వీక్లీ, మంత్లీ అంటూ అడ్డగోలుగా వసూళ్లు**
**-గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో జోరుగా దందా**
**-మితిమీరుతున్న సిబ్బంది ఆగడాలు**
**-అధిక వడ్డీలతో ప్రజల నడ్డి విరుస్తున్న వైనం**
**పట్టించుకోనిజిల్లా అధికార యంత్రాంగం**

**మఠంపల్లి, డిసెంబర్27(తెలంగాణ పత్రిక)**జిల్లాలో మైక్రో ఫైనాన్స్ మాఫియా ఆగడాలు రోజురోజుకూమితిమీరి పోతున్నాయి. నిరుపేదల అవసరాలను ఆసరాగా చేసుకొని అడ్డగోలు దోపిడీకి ఎగబడు తున్నారు. అడిగిన వెంటనే రుణాలు ఇస్తూ ఆపై డైలీ, వీక్లీ, మంత్లీ అంటూ బలవంతపు వసూళ్లకు దిగుతున్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజనగ్రామాలను టార్గెట్ చేస్తూ మైక్రో ఫైనాన్స్ మాఫియా దందాను సాగిస్తుంది. ఏదైనా ఒక నెల వాయిదా చెల్లించకపోతే వడ్డీల మీద వడ్డీలు వేస్తూ అధికంగా వసూలు చేస్తున్నారు. చేసిన కష్టమంతా ఫైనాన్స్, వాయిదాలు వడ్డీలకే సరిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పలువురు మహిళలు వాపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వివిధ రకాల మైక్రో ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు అప్పులు ఇస్తూ వడ్డీలపై వడ్డీలు వేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు.

# ఆర్థిక సంస్కర్తకు అశ్రునివాళులర్పించిన

**-టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ**

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 27**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ)సూర్యపేట జిల్లా కమిటీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న పంజాబ్ రాష్ట్రంలో జన్మించి 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టి 5 సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించి 33 ఏళ్ళ పాటు రాజ్యసభ సభ్యునిగా కొనసాగి1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లోఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక సంస్కరణ రూపశిల్పిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మహోన్నత వ్యక్తి 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పదేళ్ల సేవలందించిన నవ భారత నిర్మాతఆధార్ కార్డుల జారీ, ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర




ఆవిర్భావం చేసిన దార్శనికుడు చరిత్రలో మన్మోహన్ సింగ్ స్థానం గొప్పది మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని దేశం గర్వించదగిన మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త డా.మన్మోహన్ సింగ్ కి తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ (టీజేఏ)సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు అశ్రునివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టీజేఏసూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు నవాబ్ జానీ, కొల్లోజు నాగేంద్రా చారి బయ్యారపు రవీంద్ర నందిగామ నాగేందర్ కొత్తపల్లి మధుసూదన్ గొట్టే వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్‌డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)**చెట్ల కొమ్మలను కత్తిరించడం సబ్‌స్టేషన్ నిర్వహణ షెడ్యూల్ కారణంగా 1.11 కేవీ ఎగవుడ్ ఫీడర్ 28.12.2024న 10:00 %ూవీ% నుండి 13:00 %ావీ% వరకు 33/11 %ఖఎ% స్ట్రీట్ నంబర్ 8 ఎస్ ఎస్ నుండి క్రింది ప్రాంతాలకు స్టేడియం రోడ్, ఐ డి ఏ మున్సిపల్ కార్యాలయం మొదలైనవి 2. స్టేడియం ఫీడర్, డి.28.12.2024 సమయానికి విద్యుత్తు అంతరాయం. 10:00 గంటల నుండి 13:00 గంటల వరకు ఉప్పల్ స్టేడియం సెంట్రల్ ఇన్స్టిట్యూట్ మొదలైనవి 33/11కేవీ స్ట్రీట్‌నో 8 సబ్‌స్టేషన్ నుండి వెలువడే ఫీడర్.ఎం నిఖిల్ అసిస్టెంట్ ఇంజనీర్‌టీ ఎస్ఎస్ పీడీసీల్ ఉప్పల్ విభాగం.సీసీ నుండి ఎస్ ఈ /డి ఈ /ఏ డి ఈ తెలిపారు,

# అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-**జిల్లాలోని లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోధించడానికి ఆసక్తిగల, అర్హత గల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే రమా కళ్యాణి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోధించటానికి జేఎల్ బాటని పోస్టు కొరకు ఎంఎస్సీ బాటని లేదా బిఇడి, జువాలజి అర్హత కలిగిన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి గల మహిళ అభ్యర్థులు డిసెంబర్ 30న తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లు, రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో ఉదయం 10 గంటలకు కళాశాలలో డెమో కొరకు హాజరుకావాలని సూచించారు. ప్రతిభ కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు సొసైటీ నియమ నిబంధనల ప్రకారం పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.

# రైతుల ఖాతాలలో 76 కోట్ల 23 లక్షల రూపాయలు జమ

**-జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-** ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 76 కోట్ల 23 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 61 వేల 452 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 18 వేల 82 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 5 వేయి 144 మంది రైతుల ఖాతాలలో 76 కోట్ల 23 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.



# భూమి లేని ఉపాధి హామీ, రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇవ్వాలి

**- ఉపాధి హామీ కూలీ, వ్యవసాయ రైతు కూలీలకు ఇచ్చే 12 వేల పథకానికి మార్గదర్శకాలు విడుదల చేయాలి**

**- ఉపాధిహామీ, వ్యవసాయ కూలీల అభిప్రాయాలు సేకరించాలి**

**- రాష్ట్ర ప్రభుత్వానికి డిబిఎఫ్ బహిరంగ లేఖ**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక)** :భూమిలేని ఉపాధి హామీ, రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టే విధివిధానాలను రూపొందించి అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి రైతుకూలీల సమక్షంలో శుక్రవారం గజ్వేల్ నుండి బహిరంగ లేఖ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీలో బాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ లో భూమి లేని ఉపాధి హామి రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన, కూలీల ఆర్థిక సహాయానికి దరఖాస్తులను స్వీకరించారని, రాష్ట్ర బడ్జెట్లో 1200 కోట్లను సైతం కేటాయించారన్నారు. ఇటీవల డిప్యూటీ సియం, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కూలీల ఆర్థిక సహాయ పథకాన్ని డిసెంబరు 28 నుండి అమలు చెస్తామని వేర్వేరుగా ప్రకటించారని అన్నారు. ఈ ఫథకం అమలుకు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదని, పత్రికలలో వస్తున్న వివిధ కథనాల ప్రకారం భూమి లేని వారికి, ఉపాధి హామీలో వంద రోజులు పూర్తి చేసిన కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నదని ప్రచారం జరుగుతుందని, కాని గత పదేళ్ళుగా బీజేపీ అధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గించడం, ఆన్ లైన్ హాజరు, ఎన్ఎంఎంఎస్, అధార్ బేస్డ్ పేమెంట్ పేరుతో ఉపాధి పథకాన్ని ఎత్తివేయాడానికి చెస్తున్న కుట్రలో బాగంగా కూలీలకు సక్రమంగా పనులు కల్పించడం లేదన్నారు. చేసిన పనికి సకాలంలో వేతనాలు అందడం లేదని, కనీస వేతనం చెల్లించకపోవడంతో ఉపాధి హామి కూలీలు ఉపాధి హామి పని పట్ల విముఖత చూపించాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారన్నారు. వందరోజుల పని లక్షాలాది కుటుంబాలకు అందలేదని, కేంద్ర ప్రభుత్వ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ వెబ్ సైట్ ప్రకారమే 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1,34,963 లక్షల కుటుంబాల కు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 30,380 (26-12-2024 నాటికి) వేల కుటుంబాలకు మాత్రమే వంద రోజుల పని దినాలు కల్పించారని, కనుక వందరోజుల ప్రతిపాదికన ఆర్థిక సహాయం అందజేస్తే లక్షలాది మంది కూలీలలు నష్టపొతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దళిత బహుజన ఫ్రంట్ నిర్దిష్ట ప్రతిపాదనలను మీ ముందు వుంచుతున్నామన్నారు.లి డిబిఎఫ్ ప్రతిపాదనలు1). భూమిలేని, ఒక ఎకరం లోపు భూమి వున్న కుటుంబాలకు ఈ పథకానికి ఎంపిక చేయాలి. 2). ఉపాధి హామి పథకం లో వంద రోజులు పూర్తి చెసిన వారికి పరిమితం చేయకుండా రాష్ట్రంలో 53 లక్షల ఉపాధి హామి జాబ్ కార్డులో పెర్లు వున్న 1.10 కోట్ల కూలీలకు అమలు చెయాలి.3) విడతలో వారిగా కాకుండా ఒకెసారి 12 వేలు చెల్లించాలి. 4) పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏడాదికి ఒకసారి 12 వేలు కాకుండా ప్రతి నెల 3 వేల రూపాయలు చెల్లించాలని కొరుతున్నాం.5) పట్టణ,మహిళ గృహ తదితర అసంఘటిత కార్మికుల కు ఈ పథకాన్ని వర్తింప చేయాలి.6) గ్రామిణ ఉపాధి హమి కూలీలకు రైతుభీమా లాగా కూలీ భీమా పథకాన్ని అమలు చేయాలి. 7) ఒంటరి స్త్రీలకు,వికలాంగులకు ప్రధాన్యతనివ్వాలి. ఈ కార్యక్రమంలో డబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రైతు కూలీలు, వడ్డారం నర్సమ్మ, వడ్డారం సత్తవ్వ బాగయ్య, మల్లయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






## దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివి

**-కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు**



**కొండపాక, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక)**:సాధారణ కుటుంబంలో పుట్టి దేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు ఎప్పటికి మరువలేనివని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు అన్నారు. మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసవి లింగారావు మాట్లాడుతూ యూపీఏ హయాంలో 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానిగా వ్యవహరించి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని అన్నారు. 1991లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పీవీ నరసింహారావు మన్మోహన్ సింగ్ ను ఆర్థికశాఖ మంత్రిగా తన క్యాబినెట్ లోకి ఏరికోరి తీసుకున్నారని ఇద్దరూ కలసి దేశ ఆర్థిక రథాన్ని పరుగులు పెట్టించారని అన్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నాటి మంత్రి చిదంబరంతో కలిసి దేశాన్ని ప్రగతి పథంలో నడపడంలో సఫలీకృతులయ్యారని గుర్తు చేశారు. ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం, అమెరికాతో అణు ఒప్పందం, చంద్రయాన్, విద్య హక్కు చట్టం లాంటి ఎన్నో ఆయన పాలనలో రూపుదిద్దుకున్నాయని అన్నారు. ప్రధానమంత్రిగా ఆర్థిక మంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవలు మర్చిపోలేనివని అన్నారు. అలాంటి వ్యక్తిని కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించిందని అన్నారు. మాజీ ప్రధాని మనోహన్ సింగ్ మరణం పట్ల లింగారావు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, సంతాపం ప్రకటించారు.

## ఆర్థిక సంస్కరణల సారథి మన్మోహన్ సింగ్

**- సాదుల పవన్ కుమార్**

**నంగునూరు, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):** ఆర్థిక సంస్కరణల సారథి మాజీ ప్రధాని మంత్రి మన్మోహన్ సింగ్ అని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో ఆర్థిక సంస్కరణ సారథి, భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ కి శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక స్వేచ్ఛకు చాణిక్యుడు, రెండుసార్లు దేశ ప్రధాని, మచ్చలేని రాజనీతజ్ఞుడైన గొప్ప నాయకుడిని కోల్పోయమని పేర్కొన్నారు. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మరణం దేశానికి తీరనిలోటన్నారు. భారత దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేశారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. మన్మోహన్ తెచ్చిన కీలక చట్టాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005, స్పెషల్ ఎకనామిక్ జోన్స్ (సెజ్) చట్టం 2005, సమాచార హక్కు చట్టం 2005, జాతీయ దర్యాప్తు సంస్థ చట్టం 2008, విద్య హక్కు చట్టం-2009, భూ సేకరణ చట్టం-2013 వంటి కీలకమైన చట్టాలపై కీలకమైన నిర్ణయాలు తీసుకురన్నారు.



సంస్కరణల పితామహుడుగా దేశంపై చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యులలో ఒకరని చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, యూజీసీ ఛైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందనీ తెలిపారు. మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి ఇమ్రాన్, బడే అశోక్, సదానందం, నీల రాకేష్, శ్రీధర్, ప్రశాంత్, శివ, ప్రకాష్ సెట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్27(తెలంగాణ పత్రిక):**ప్రముఖ ఆర్థిక వేత్త,మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు.ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా దూరమైనా మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు.ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని.2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదిక పై భారతదేశాన్ని ఒక మహెూన్నత శక్తిగా నిలబెట్టారని.యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు.కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు.అయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచంమొత్తానికిహొ మేలుచేస్తున్నాయన్నారు.ఒక రాజనీతిజ్ఞుడు, పండితుడు,మౌన ముని, మేధావి, ఆర్థికవేత్త,దూరదృష్టి గల నాయకుడు,దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**- టీపీసీసీ అధికార ప్రతినిధి, బండారు శ్రీకాంత్ రావు**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):** ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని, మేధావిని, ఆర్థికవేత్తను కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భౌతికంగా దూరమైనా ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా ముందుచూపుతో గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు. 2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ఒక మహెూన్నత శక్తిగా నిలబెట్టారని, యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు. కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు. ఆయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికిహొమేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక రాజనీతిజ్ఞుడు, పండితుడు, మౌన ముని, మేధావి,ఆర్థికవేత్త, దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**- బండారు నరసింహారెడ్డి**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 27.** (మాజీ ప్రధానమంత్రి కీర్తిశేషులు శ్రీ మన్మోహన్ సింగ్ గారికి. నివాళు లర్పించిన అరూరు కాంగ్రెస్ నాయకులు,) ఈరోజు మన్మోహన్ సింగ్ గారి మరణం పట్ల విచారం వ్యక్తపరిచి వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది జిల్లా కిసాన్ సేల్ నాయకులు బండారు నరసింహారెడ్డి మచ్చగిరిగుట్ట ధర్మకర్త బండి రవికుమార్ డైరెక్టర్ ఆవుల స్వామి మండల ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాట్లాడుతూ దేశం గొప్ప మేధావిని రాజ్యనీతియుని కోల్పోయిందని ఇది దేశానికి చాలా బాధాకరం 10 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా ఇలాంటి మచ్చలేకుంట పరిపాలించిన మహా నేత అని అన్నారు ఇంకా పనికి ఆహార పథకం సమాచార హక్కు చట్టం మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలోనే చట్టాలు చేయబడ్డాయి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య వేముల కొండ మాజీ సర్పంచ్ ఎలగందుల కృష్ణమూర్తిసుంకి ఆనంద్ ఆవుల అంజయ్య ఎర్ర ఎంకయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్టల సుధాకర్ బత్తిని వెంకటేశం వెలిమినేటి సంతోష్ మీసాల మత్స్యగిరి పోలేపాక నరసింహ కొయ్యగురి మధు నల్ల రామచంద్రం బోగారం ఎల్లయ్య సుంక్షాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



## మాజీ ప్రధాని డాక్టర్ మనోహన్ సింగ్ కి ఘన నివాళులు

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్27(తెలంగాణ పత్రిక):**భారత దేశ మాజీ ప్రధాని, ఆర్థిక వేత డాక్టర్ మన్మోహన్ సింగ్ కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, దుబ్బాక మండల అధ్యక్షులు కొంగర రవి మాట్లాడుతూ భారత దేశానికి కాంగ్రెస్ పార్టీకి ఆయన మరణం తీరని లోటని, దేశ చరిత్రలో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా నిలపెట్టిన నాయకుడని ఇందిరా గాంధీ ప్రధాని హయంలో ఆర్బీఐ గవర్నర్ గా ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన నాయకులు అని,

2004 నుండి 2014 వరకు దేశానికి ప్రధాన మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ పనిచేశారని అన్నారు.వారి హయాంలో విద్య హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం అనేక బృహత్తర కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతగా ఎనలేని సేవలు అందించిన మహానాయకులు డాక్టర్ మన్మోహన్ సింగ్ సిద్ధాంతాలను కొనసాగిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ ఆకుల భరత్, కడుదురి నరేందర్ రెడ్డి, అనంతుల రాజు, కోనాపురం బాలు, మట్టకిషన్ రెడ్డి, ఉత్తం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు

**నంగునూరు, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):**భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో శుక్రవారం ఉదయం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు మంత్రి దేశ ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించారని పేర్కొన్నారు. పేదవారికి ఉపాధిని కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే ప్రారంభించారని చెప్పారు. విద్యా హక్కు చట్టం-2009, సమాచార హక్కు చట్టం-2005 వంటి చట్టాలతో దేశంలో విప్లవాత్మకమైన మార్పులకు మన్మోహన్ సింగ్ కారణమయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను కనీస ఉమ్మడి ప్రణాళిక(కామన్ మినిమం ప్రోగ్రాం) లో పేర్కొని, రాష్ట్ర ఏర్పాటు బిల్లును మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే పార్లమెంటు ఆమోదించిందని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకల రాజిరెడ్డి, బంగారి నరసింహులు, పంగ శేఖర్ రెడ్డి, మూల రాంరెడ్డి, ఉడుతల దుర్గయ్య, ఆదిమూలం మైసయ్య, కత్తుల బుచ్చిరెడ్డి, సంగీత తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంక్షేమ సంఘం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గా తుపాకుల రవి

**తెలంగాణ పత్రిక.వేములవాడ.డిసెంబర్ 27.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ముదిరాజ్ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ గా శుక్రవారం తుపాకుల రవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తుపాకుల రవి మాట్లాడుతూ,ముదిరాజ్‌ల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, కోనరావుపేట ముదిరాజ్ మండల అధ్యక్షులు కిసరి శ్రీనివాస్ , రుద్రంగి ముదిరాజ్ మండల అధ్యక్షులు దాసరి అశోక్ , ముదిరాజ్ వేములవాడ టౌన్ అధ్యక్షులు లాలా దేవయ్య,బోయినిపల్లి ముదిరాజ్ మండల అధ్యక్షులు పిట్టల రమేష్ , వేములవాడ రూరల్ ముదిరాజ్ అధ్యక్షులు పెండ్యాల శంకర్,వేములవాడ అర్బన్ ముదిరాజ్ అధ్యక్షులు తూనికి నర్సయ్య , ముఖ్య అతిథులు గా బొజ్జ కనకయ్య మరియు చొక్కల రాము, సారుగు నరేష్, పాల్గొనడం జరిగింది.అనంతరం నూతనంగా ఎన్నికైన వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు పెండ్యాల శంకర్ మరియు లాలా దేవయ్య వేములవాడ టౌన్ అధ్యక్షులను మర్యాద పూర్వకంగా సన్మానించడం జరిగింది.




## చేనేత ఐక్యవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులుగా ముశం వేంకటేశ్వర్లు

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 27**హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మశం వేంకటేశ్వర్లు చేనేత ఐక్యవేదిక సూర్యాపేట జిల్లా కమిటి గౌరవ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన చేనేత ఐక్యవేదిక జిల్లా కమిటీ సమావేశంలో నూతన చేనేత ఐక్యవేదిక కమిటి



నీ రాష్ట్ర కమిటీ సభ్యుల సమక్షంలో ఎన్నుకోగా ఆ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా ముశం వేంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు. ముశం వేంకటేశ్వర్లు చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు గ ఎంపిక కావడం పట్ల హుజూర్ నగర్ నియోజకర్గ పద్మశాలిసంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ, కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సరికొత్త రెవిన్యూజిస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఈనెల 28న పార్టీ కార్యకర్తలు జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట సాయన్న పిలుపునిచ్చారు. శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సంబంధిత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రెవిన్యూజిస్ట్ వ్యతిరేకంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అనేక సంవత్సరాలు అంతర్గతంగా పోరాడుతూ వస్తున్నారు. ఇదే క్రమంలో విప్లవకారులు నటిస్తూ లో లోపల రెవెన్యూజిస్ట్ భావాలను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఇలాంటి విప్లవకారులను ప్రజలు తిరస్కరిస్తారని వారి పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని వారి కుటిల రాజకీయాలను ప్రజలు ఎండగట్టాలని కోరారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు తో వేలాది ఎకరాలు పంచిన చరిత్ర ఉంది ఇదేవిధంగా కార్మికులు కర్షకులు ప్రజల పక్షాన పోరాడిన ఘనత విప్లవ పార్టీది సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాటాలను కొనసాగించాలని మునుముందుకు తీసుకెళ్లాలని ప్రజలు ప్రజాసామికవాదులు మేధావులు ఆలోచించి నయా రెవిన్యూజిస్ట భావాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో తోరూర్ డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు జాటోత్ బిక్షపతి మరియు తొర్రూర్ మండల నాయకులు లింగాల లింగాచారి వల్లపు సాయిలు వెంకన్న మల్లయ్య శ్రీను దసురు రాములు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**- సిఐటియూ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు మానవహారం**

**- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):** కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నకు గజ్వేల్ లో శుక్రవారం మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగం నిర్మత అయిన అంబేద్కర్ పై పార్లమెంట్లో కూర్చొని అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. భారతీయ జనతా పార్టీ కుట్రలో భాగంగా దేశంలో మన స్మృతిని అమలు చేయాలని ఉద్దేశంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని అన్నారు. ఆ వ్యాఖ్యలు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖండించకపోవడం తో వారి విధానం వెల్లడవుతుందని అన్నారు. భారత ప్రజలు ఇప్పటికైనా గమనించి బీజేపీ అసలు రూపం తెలుసుకోవాలని మన ధర్మ శాస్త్రం ద్వారా దేశాన్ని పాలించాలని రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను తొలగించాలని కుట్రలు చేస్తున్నారని దేశంలో ఇప్పటికే ప్రైవేటీకరణ ద్వారా అనేక హక్కులను ప్రజలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. వెంటనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, వేణుగోపాల్, రంగారెడ్డి, నర్సింలు, చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు, ప్రవీణ్, యాదగిరి, మనోజ్ కుమార్, రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశం మంచి నాయకుడిని కోల్పోయింది



**మందమర్రి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):**-దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో దేశం మంచి నాయకుడిని కోల్పోయిందని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ, శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ నిబద్ధతగల నాయకుడని, దేశ ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు, సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం లాంటివి దేశ ప్రధానిగా ఉన్నప్పుడు ఆయన తీసుకువచ్చినటువంటి పథకాలన్నీ తెలిపారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, నేడు దేశం ఆర్థికంగా ముందుకు వెళుతుందంటే దానికి కారణం మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ, నోముల ఉపేందర్ గౌడ్, పాత వీరస్వామి, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, భోగి పోశం, నేరువట్ల శ్రీనివాస్, ఎండి షరీఫ్, ఆంజనేయులు గౌడ్, పెద్దపల్లి శ్రీరాములు, రాజ్ కుమార్, కిరణ్ లు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్, టీవీ5 అధినేత బొల్లినేని రాజగోపాల నాయుడును

**- మర్యాదపూర్వకంగా కలిసిన లిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్**





**తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లోని లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్,డాక్టర్ గోవర్ధన్ రెడ్డి డాక్టర్ విశ్వనాథ్, శుక్రవారం ఉదయం టీటీడీ చైర్మన్, టీవీ5 అధినేత బొల్లినేని రాజగోపాల నాయుడును వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా, టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు బొల్లినేని రాజగోపాల నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి కోసం ఆయన అనుభవం ఎంతో ఉపయుక్తమవుతుందని డాక్టర్ రామ్ రాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. లిమ్స్ హాస్పిటల్ తరఫున, రామ్ రాజ్ మరియు బృందం బొల్లినేని రాజగోపాల నాయుడును అభినందించి, భవిష్యత్తులో భక్తి మరియు సేవా కార్యక్రమాల్లో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో భక్తి, సేవా కార్యక్రమాల, మరియు తిరుమల దేవస్థాన అభివృద్ధి పట్ల చర్చలు జరిగినట్టు సమాచారం. బొల్లినేని రాజగోపాల నాయుడు తనపై నమ్మకంతో టీటీడీ చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాజీ ప్రధానమంత్రి గౌరవనీయులు మన్మోహన్ సింగ్ నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ముస్తాబాద్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)**ముస్తాబాద్ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి గౌరవనీయులు మన్మోహన్ సింగ్ కి ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలకు బాధ్యుడు వారి మరణం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. 1991 లో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆర్థిక సంస్కరణలు చేసి గొప్ప పేరు సంపాదించారు అన్నారు. 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశంలో ఎన్నో సంస్కరణలు చేసి ప్రధానమంత్రి పదవికి వన్నెతెచ్చారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గోపాల్ పల్లి మాజీ సర్పంచ్ జగ్గు నరేష్, దేవేందర్ నాయక్, ఎంపీటీసీలు గుండెలి శ్రీనివాస్,దుబ్బాక స్వేచ్ఛ రాజు ,బద్ది బాను, యారటి కర్ణాకర్, రేసు మల్లేష్ , ఎన్ ఎస్ యు ఐ మిరుదొడ్డి భాను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యారం రాజు, మమిన్ల ఆంజనేయులు , జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

**మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఏ. వాహీద్**



**కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 27.**కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎంఏ వహీద్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి అని గుర్తు చేసుకున్నారు. అయన రెండు సార్లు ప్రధానమంత్రిగా ఎంపిక కావ్వడంతో పాటు భారతదేశ అభివృద్ధికి కృషిని అందించిన ఘనత డాక్టర్ మన్మోహన్ సింగ్ కె దక్కిందని మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం,ఏ వహీద్ అన్నారు, గురువారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో ఆయన మృతి చెందడం భారత దేశ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఆయన మృతికి సంతాపంగా శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశంలో ఎప్పుడూ లేనివిధంగా జీఎస్టీ పెంచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఉపాధి హామీ పథకంతో పాటు ఆధార్ కార్డు లాంటివి ఎన్నో పథకాలు తెచ్చిన గొప్ప మహానీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోతంగల్ చిరుత దత్తు మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కొత్తపెల్లి విద్యార్థులు ఎంపిక..







**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 27)**రాజన్న సిరిసిల్ల జిల్లా సీఎం కప్ కాంపిటీషన్స్ ఈ నెల 16వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైసింగ్ ఫిట్నెస్ అకాడమీలో నిర్వహించారు దీనిలో జెడ్ పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల హ్యాండ్ బాల్ టీం మెన్ అండ్ ఉమెన్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలు ఈనెల 22వ తారీఖున కరీంనగర్ లోని హై స్కూల్ లో నిర్వహించగా దీనిలో రాజన్న సిరిసిల్ల బాలుర జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం జరిగింది బాలికల జట్టు తృతీయ స్థానంలో నిలవడం జరిగింది దీనిలో భాగంగా జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి విద్యార్థులు పి రామ్ కిరణ్ టెన్త్ క్లాస్ పి స్వాతి మరియు వి శ్రీహర్షిని నైన్త్ క్లాస్ రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల పిడి భాను తెలియ చేశారు దీనిలో భాగంగా కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రామారావు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచాలని సూచించారు రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 27 30వ తారీకు వరకు వరంగల్ లోని జేఎన్ఎస్ స్టేడియంలో జరగనున్నాయి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేకంగా విద్యార్థులను మరియు పాఠశాల పీడి భాను ని అభినందించారు

# వివిధ జిల్లాల దివ్యాంగుల అధ్యక్షులు ఎన్నిక

**ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రావుల వెంకటరెడ్డి**



**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) :**దివ్యాంగుల సేవా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రావుల వెంకటరెడ్డి అధ్యక్షతన ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సలహాదారు అడ్వకేట్ నమ్మేట వేణు,బండి స్వరూప వల్ల పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎం.డీ మహబూబ్ అలీ హాజరై వారి ఆధ్వర్యంలో జిల్లాల వారీగా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది.మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మందాడి శ్రీనివాస్ రెడ్డి,జనగామ జిల్లా అధ్యక్షుడుగా సోమరాజులు గౌడ్,మహబూబాబాద్ జిల్లా మహిళ దివ్యాంగుల అధ్యక్షురాలుగా శివరాత్రి సుగుణమ్మ (పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షురాలు) మరియు దివ్యాంగుల సమావేశం ఏర్పాటు చేయగా పలు జిల్లాల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్,వికలాంగులకు బ్యాక్లాగ్,నకిలీ వికలాంగులను తీసేసి నిజమైన లబ్ధిదారులకు 6000 పింఛన్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల వివిధ జిల్లాల అధ్యక్షులు మండల అధ్యక్షులు మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

# కమలాపూర్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సందీప్ జన్మదిన వేడుకలు

**- ముఖ్య అతిధులుగా హాజరైన గౌరవ అధ్యక్షులు డా., మౌటం, కుమారస్వామీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్**



**కమలాపూర్ తెలంగాణ పత్రిక ( డిసెంబర్ 27 )** కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల సంయుక్త కార్యదర్శి జనశక్తి రిపోర్టర్ పుల్ల సందీప్ 27వ జన్మదిన వేడుకలు టీజేయు సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కమలాపూర్ టీజేయు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డా., మౌటం కూమారస్వామి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ జనశక్తి రిపోర్టర్ పుల్ల సందీప్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని విలేకరిగా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి టీజేయు సభ్యులు సందీప్ ని ఆశీర్వదించారు. జనశక్తి రిపోర్టర్ సందీప్ మాట్లాడుతూ నాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులందరికి మరియు జన శక్తి పాఠకులకు మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆటో కార్మిక సేవా సమితి కమిటీ ఎన్నిక



**మందమర్రి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):**-పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ఆటో కార్మిక సేవా సమితి సమావేశంలో కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని సేవా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ తెలిపారు. సేవా సమితి వైస్ చైర్మన్ లుగా సూరం శ్రీనివాస్, బుకలా సంతోష్, గంగిపల్లి అంజి, ఏదులపురం రాజు, కొప్పుల సంజీవ్, రెడ్డి సతీష్, ఎస్కే గౌస్, గోవిందుల శేఖర్, కోశాధికారులుగా చొప్పరి లక్ష్మణ్, బొల్లు రవి, డైరెక్టర్లుగా సముద్రాల శ్రీనివాస్, నజర్ దుర్గం రవి, ధనశెట్టి సతీష్, ఇంన్నస్, కొత్తపల్లి రాజు, బత్తిని రాజేష్, సిరిపురం రవి, ఆకుల శ్రీనివాస్, చిల్ల రమేష్, దుర్గం రవి, సలహాదారులుగా పంబాల శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఐ రమేష్, పారనంది జనార్ధన్, ఎలగందుల శ్రీనివాస్, తిప్పరవేణి బిక్షపతి, అనుప మల్లేష్, శివప్రసాద్, కొంగ మల్లేష్, బండి తిరుపతి, గాదం మహేందర్, బల్ల రవి, దుర్గం రాయమల్లు లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ

**- నూతన బూత్ అధ్యక్షుల ఎన్నిక**



**నర్సంపేట డిసెంబర్ 27( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నర్సంపేట టౌన్ రిటర్నింగ్ ఆఫీసర్ సహ ఎన్నికల ఇంచార్జ్ కొంకిసా విగ్నేష్ గౌడ్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ గౌడ్, ఓబిసి మోచ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకొని బూత్ కమిటీలను నిర్మించడం జరిగింది. జరిగిన బూత్ కమిటీ ఎన్నికల్లో 175 బూత్ అధ్యక్షులు బూర్గు సాయిరాజ్ గౌడ్ 176 బూత్ అధ్యక్షులు చిలుక కుమారస్వామి 159 బూత్ అధ్యక్షులుగా పోలు సత్యం గారిని భారతీయ జనతా పార్టీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నికల్లో వారిని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నల్లాలను అక్రమించి కట్టిన కట్టడాలను వెంటనే తొలగించాలి





## -పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట డిసెంబర్ 27( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలోని18 డివిజన్లో నల్లాలను అక్రమించి అక్రమ కట్టడాలను కట్టిన వాటిని మున్సిపల్ అధికారులు వెంటనే తొలగించాలని డిమాండ్ చేసిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్.నర్సంపేట పట్టణంలోని 18 డివిజన్లో అక్రమంగా కట్టడాలను మున్సిపల్ అధికారులు వెంటనే తొలగించి పలు అభివృద్ధి పనులకు అడ్డంకాలు లేకుండా సహకారం చేయాలని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ... నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తోనే నర్సంపేట పట్టణా అభివృద్ధి సాధ్యమని పలు అభివృద్ధి పనులను నడుస్తున్న క్రమంలో అక్రమంగా కట్టిన ఇండ్లతో ఇబ్బంది జరుగుతుందని వాటిని త్వరగా తొలగించి అభివృద్ధి పనులకు సహకారం అందించాలని మన పట్టణంలోని సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజీలు పనులు నడుస్తున్న సందర్భంలో అక్రమ కట్టడం వల్ల ఇబ్బందులు జరుగుతున్నాయి ప్రజలు గమనించి వార్డులో పలఅభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో 18 వ డివిజన్ కౌన్సిలర్ బత్తిని రాజేందర్ ,మున్సిపల్ ఏఈ మున్సిపల్ సిబ్బంది వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భారతదేశ ఆర్థిక సంస్కరణ దిక్సూచి డాక్టర్ మన్మోహన్ సింగ్

## -మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

## -మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్27 తెలంగాణ పత్రిక భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ,వెల్దుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాట్లాడుతూ.. భారత దేశ ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్, ఆయన మృతి దేశానికి తీరని లోటు అన్నారు. ఆర్థిక మాంద్యం నుండి భారత దేశాన్ని కాపాడేందుకు ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడి లో పెట్టడం తో పాటు, ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పారదర్శక పాలన సాగించారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి, గ్రామీణ నిరుపేదలకు పని కల్పించి, వారి ఉపాధికి భరోసా కల్పించారన్నారు. అవినీతి పాలన అంతం చేసేందుకు, పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టాన్ని అమలు చేసి, సామాన్యుల చేతికి సమాచార హక్కును చేరువ చేసి, అధికారుల్లో జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి చేశారన్నారు. మన్మోహన్ సింగ్ పాలన కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. నిరుపేదల ఆకలి తీర్చి, ఆహార భద్రత కల్పించేందుకు ఆహార భద్రత చట్టం అమలు చేశారన్నారు. మన్మోహన్ సింగ్ మృతి తో దేశం గొప్ప ఆర్థిక వెత్తను కోల్పోయిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ శేఖర్ గౌడ్ , వెల్దుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హౌస్ల మల్లేష్ చారి, దుర్గ గౌడ్ , కుంటుకు యాదగిరి, జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు ముత్తబాయ్, అంజా గౌడ్, శ్రీశైలం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి సంతాప సందేశం తెలిపిన

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల షబ్బీర్ అలీ శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ మన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి మృతి చెందడం పట్ల శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించింది.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా వాణిజ్య మంత్రిగా ఆర్థిక సలహాదారుగా మన దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన నాయకులు మన్మోహన్ సింగ్ రెండుసార్లు మన దేశానికి ప్రధానమంత్రిగా చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం





## -108 కలశాలతో అయ్యప్పకు ప్రత్యేక అభిషేక పూజలు

## - అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన వేంకటేశ్వర- మణికంఠ ఆలయం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 27 చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర–మణికంఠ ఆలయ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భాష్యం శ్రీనివాస్ గురుస్వామి, ఆలయ ప్రదాన అర్చకుడు పోలోజు చరణాచార్యుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి అయ్యప్ప మహాపడి పూజ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయంలో గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. భాష్యం శ్రీనివాస్ స్వామి అయ్యప్ప మాలధారణ ప్రత్యేకత, అయ్యప్ప జీవిత చరిత్రను వివరించి ఈ సందర్భంగా ఆయన పాడిన అభిషేకం పాటలతో పాటు అయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.108 కళశాలతో అయ్యప్ప స్వాములందరూ ఆ హరిహార పుత్రుడికి జలాభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పదునె ట్టాంబడిపై 18 కలశాలకు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి, మహాపడి ముట్టించడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసిన అన్నదాన ట్రస్టు సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి – సాంబయ్య కౌన్సిలర్లు చేపూరి హేమ – సత్యనారాయణ, నలుమాచు జ్యోతి–రామకృష్ణ, ఆలయ గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, సభ్యులు ఎన్నం మునిందర్, దండె సత్యానందం, బొడిగె వెంకన్న, ఎలిగేటి రాములు, మునిగాల సుధాకర్, పోరండ్ల బాస్కర్ గురుస్వాములు కత్తి రమేష్, సింహాచలం హరికృష్ణ, దండె రవీందర్, బండారి వీరమల్లు, ఐట్ల మల్లేశం, పొన్నం రాజేశ్, మరిమడ్ల రాజు, బత్తిని ప్రశాంత్ భజన మండలి సభ్యులు దండె లింగన్న, దూస రాము, కటుకం మహేష్, చీకట్ల లచ్చయ్య, బ్రహ్మణపెల్లి నాగరాజు, పుసాల భూమేష్, సతీష్, పిల్లి సాయి, పిట్టల సురేష్, సత్యం, మల్లేశం, తాటిపెల్లి అభి, వడ్లకొండ శ్రీనివాస్, ఇప్పనపెల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు..

## -మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు.



హుజురాబాద్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ,రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రుల శాఖ సలహాదారుగా ,ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా,ప్రణాళిక సంఘం చైర్మన్ గా ఆర్బిఐ గవర్నర్ వివిధ హెూదాలలో పనిచేసిన మన్మోహన్ సింగ్ చనిపోవడందేశానికి తీరని లోటు అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 1991 ,2004లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని తన నైపుణ్యం ,పనితీరుతో గట్టెక్కించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశారన్నారు విద్యాహక్కు చట్టం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టం ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయా అన్నారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాన మంత్రి మరణం దురదృష్టకరం




చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 27 ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ మాజీ ప్రధాని పద్మ విభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా చొప్పదండి పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి మరణం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాకుండా యావత్ భారతదేశానికి తీరని లోటని, ఇటువంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా దురదృష్టకరమన్నారు. కార్యక్రమం లో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, మార్కెట్ డైరెక్టర్స్ జక్కుల అనిల్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్ నాయకులు గుర్రం రమేష్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, జాడి రాజు, మేడి శంబయ్య, పెద్ది శ్రీనివాస్, నల్లాల అఖిల్, యామ తిరుపతి, గుంటి స్వరూప, గర్శకుర్తి సునీత, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కళ్యానపు శ్రీనివాస్,రజాక్, గంగాధర్, పల్లపు కుమార్,గంగారాం, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్, గొల్లె సంపత్, బొడిగె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందర కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న నరసింహారావు హయాంలో అర్థికమంత్రిగా పనిచేసి న కాలంలో దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు అర్థిక వ్యవస్థకు బాటలు వేశారని, ఒక ఉన్నతమైన వ్యక్తి ఆర్థికవేత్తగా సంస్కరణ పట్ల అంకితభావంతో ఎప్పటికీ గుర్తుండిపోయే సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధిలో ముందు ఉంచారని,దేశానికి రెండుసార్లు ప్రధానమంత్రిగా సేవలందించి గొప్ప ఆర్థికవేత్తగా పనిచేశారని అన్నారు. దేశం ఒక దిగ్గజ నాయకుని కోల్పోయిందని దేశానికి దేశ ప్రజలకు తీరనిలోటు అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోని),వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొన్నాల పరుశురాం, ఆరెపల్లి బాలు, తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్మాని రాంలింగారెడ్డి,గుగ్గిళ్ళ శ్రీకాంత్, మోర లక్ష్మీరాజ్యం, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగల రాజు, బేరినేని రాము, జూపల్లి రాజేశ్వరరావు, పొన్నం లక్ష్మణ్, తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, చిన్నమనేని ప్రశాంత్, బాలసాని శ్రీనివాస్, ధర్మ రెడ్డి, చందు, వాసు ,మల్లేశం యాదవ్ ,రెడ్డి పరశురాములు, ఆసాని సత్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు.

## -గంభీరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో.



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మృతితో దేశం తోపాటు కాంగ్రెస్ పార్టీ దిగ్భ్రాంతికి గురైంది దేశ రాజకీయాల్లో ఒక మహోన్నతమైన సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసి 1992లో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్న విన్నంగా ఉన్న సమయంలో ఆర్బిఐ గవర్నర్గా ఉన్న మన్మోహన్ సింగ్ ను రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి ఆర్థిక శాఖ మంత్రిగా ఆ శాఖ ఆర్థిక సంస్కరణలో ఈరోజు అభివృద్ధి లో పునాదులు వేశాయి 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ దేశానికి ప్రధాని చేయాలని నాడు యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ పిలుపు మేరకు ప్రధానమంత్రి చేశారు 2004 నుండి 2014 వరకు బడుగు బలహీన వర్గాల కోసం మన్మోహన్ సింగ్ కృషి చేశారు తక్కువ మాట్లాడం ఎక్కువ పనులు చేసే గొప్ప వ్యక్తిగా మన్మోహన్ సింగ్ నాడు ఆధార్ కార్డు తో పాటు ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి త ద్వారా సామాన్య ప్రజల కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ ఇందిరా గాంధీ నెహ్రూ గాంధీ తర్వాత సుదీర్ఘ ప్రధానిగా చేసిన గొప్ప వ్యక్తి ఈరోజు మన్మోహన్ కోల్పోవడం దేశంతో పాటు కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు రానున్న రోజులలో మన్మోహన్ సింగ్ ఆశలకు అనుగుణంగా ముందుకు సాగాలని దేశం ఈరోజు ఆర్థిక వ్యవస్థలో ముందుకు ఉండడానికి కృషి చేసిన మహోన్నత నేత వారి సేవలను స్మరించుకుంటూ మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ యువజన అధ్యక్షులు గంగి స్వామి అధ్యక్షులు దేశెట్టి రాజశేఖర్ సీనియర్ నాయకులు ఓరుగంటి నరసింహులు రాజనర్సింహారెడ్డి సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్ గుడికాడ మహేష్ అజ్మీర భాస్కర్ నాంపల్లి గరిగంటి రాజనర్సు ఏడబోయిన ప్రభాకర్ తోపాటు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాన్ని అడ్డుకున్న చైల్డ్ వెల్ఫేర్ అధికారులు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27: కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో శుక్రవారం బాల్య వివాహం జరుగుతుందని 1098 కు సమాచారం రావడంతో వారు స్థానిక చైల్డ్ వెల్ఫేర్ అధికారులను అప్రమత్తం చేయగా అధికారులు వివాహ స్థలానికి చేరుకుని వారిని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించినట్లు స్థానికులు పేర్కొన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజివాడి గ్రామానికి చెందిన కాసుల స్వరూప అశోక్య ల కుమార్తె మానస ( ప్రవలిక ) ను బిబిపేట మండలం యాడారం గ్రామానికి చెందిన ఎదునూరి బాల్ లక్ష్మి నారాయణ ల కుమారుడు ప్రవీణ్ తో వివాహం జరిగే స్థలానికి అధికారులు వచ్చి వయసు నిర్ధారణ చేయగా బాలిక మైనర్ అని తేలడంతో వివాహాన్ని నిలిపివేసినట్లు గ్రామస్తుల తెలిపారు. అనంతరం ఇరు కుటుంబాల సభ్యులను పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడ కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం, కామారెడ్డి పట్టణంలోని సఖి కేంద్రానికి తరలించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీవో, ఐసిడిఎస్ అధికారులు, పోలీసులు తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాళు లు అర్పించిన కాంగ్రెస్ నాయకులు..

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27:దేశ ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నిన్నటి రోజు తుది శ్వాస విడిచిన సందర్భంగా ఈరోజు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశానికి ఏనలేని సేవలు చేశారని, ముఖ్యంగా దేశాన్ని ఆర్థిక రంగంలో ముందుకు నడిపి ఆర్థిక వ్యవస్థను బలోపితం చేసి ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన వ్యక్తి అని, మన్మోహన్ సింగ్ సేవలు ఎన్నటికీ మరువలేనివని ఆయన అన్నారు. పేద కుటుంబంలో పుట్టి దేశానికి ప్రధానిగా సేవలు అందించిన ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆర్థిక శాస్త్రంలో ఉపాధ్యాయునిగా విద్యను బోధించి దేశ ఆర్థిక మంత్రి దాకా ఎదిగి దేశ ఆర్థిక వ్యవస్థను సరైన మార్గంలో నిలిపిన మహోన్నత వ్యక్తి అని, మన్మోహన్ సేవలు దేశ ప్రజలకు ఆయన అందించిన హక్కులు ఎన్నటికీ మరువలేవని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని



ఆ భగవంతుని కోరుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణురాజ్, సేవాదళ్ సంతోష్, ఓబీసీ రాజ నరేందర్ గౌడ్, ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, మాజీ మేయర్ ఆకుల సుజాత,లవంగ ప్రమోద్, సంఘం సాయిలు, ఆకుల మహేందర్, దాత్రిక భాస్కర్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సాయికిరణ్, నరేంద్ర సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలో పోలీసుల తనిఖీలు.





## - డిసెంబర్ 31 న రోడ్లపై న్యూసెన్స్ చేసే వారికి కఠిన చర్యలు తప్పవు.

## -హుజురాబాద్ ఏసీపి శ్రీనివాస్ జి, జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి..

హుజురాబాద్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా రైల్వే స్టేషన్,బస్ స్టేషన్, పాన్ షాపులు మరియు రోడ్ ల మీద పోలీస్లుతనికీలునిర్వహించారు,గంజాయి, డ్రగ్స్,ఎలాంటి మత్తు పదార్థాలు వినియోగించినా ,సరఫర చేసిన ,ప్రజలకు ఎవరైనా ఇబ్బంది కలిగెట్లు ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఎవరిమీద ఐనా అనుమానం కలిగినా వెంటనే పోలీసుల దృష్టి కి తిస్కెల్లాలని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్జిసూచించారు. ఎలాంటి గొడవలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలను వారి వారి ఇంట్లో అందరు సంతోషంగా జరుపుకోవలని ప్రజలకు సూచించినారు. అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ తనికీలు ఇలాగే కొనసగుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏసీపీ శ్రీనివాస్ జి, జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి, వీణవంక ఎస్ ఐ తోట తిరుపతి , ప్రొబేషనరీ ఎస్ ఐ భార్గవ్,ఇల్లంతకుంట ఎస్ ఐ రాజ్ కుమార్, మిగతా పోలీస్ సిబ్బంది 30 మంది వరకు ప్రోగ్రాం లో పాల్గొ నడం జరిగింది.

# మన్మోహన్ సింగ్ మరణం దిగ్భ్రాంతి మీ వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక) ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డితీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు .మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుడు ఆయన అని అన్నారు,



# ఘనంగా పడిపూజ కార్యక్రమం

మల్లాపూర్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక) ఈరోజు మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప మూలవిరాట్ విగ్రహానికి అభిషేకాలు అర్చనలు అనంతరం పదినెట్టాంబడి పూజలు గురుస్వామి వినోద్ గురుస్వామి కరకమలంలచే పడిపోయిన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చౌడారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జోనల్ చైర్మన్ శివ శ్రీనివాస్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీనివాస్, కోశాధ మేడి శివ, పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి వార్షికోత్సవ పూజలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)నాచారం సావర్కర్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

జహీరాబాద్ ,డిసెంబర్ 28(తెలంగాణ పత్రిక): రాయికోడ్ మండల కేంద్రం లోని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంజయ్య . టెంపుల్ చైర్మన్ సతీష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ నాయకులు హనుమ గౌడ్ . వెంకటేష్ స్వామి దాస్ అంజన దితరులు పాల్గొన్నారు.



# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

మల్లాపూర్: డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం వెంకటరావుపేట గ్రామంలో ఈరోజు జరిగిన సంతాప సభలోభారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ,రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రుల శాఖ సలహాదారుగా ,ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా,ప్రణాళిక సంఘం చైర్మన్ గా ఆర్బిఐ గవర్నర్ వివిధ హోదాలలో పనిచేసిన మన్మోహన్ సింగ్ చనిపోవడందేశానికి తీరని లోటు అన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1991 ,2004లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని తన నైపుణ్యం ,పనితీరుతో గట్టెక్కించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశారన్నారు విద్యాహక్కు చట్టం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టం ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు మన్మోహన్ సింగ్



కాలంలోనే అమల్లోకి వచ్చాయా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మరియు అఖిలపక్షం నాయకులు ఘనంగా నివాళులర్పించారు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలను అందరికీ అందేలా చూడాలి

మల్లాపూర్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించాలని మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు శుక్రవారం మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో పద్మశాలి భవన నిర్మాణం కోసం మజూరైన ఎంపీ లాండ్స్ నిధులు 4 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి మాట్లాడారు రాబోయే పంచాయితీ స్థానిక ఎలక్షన్లను గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు అలాగే బీజేపీ నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలన్నారు అలాగే పద్మశాలి సంఘం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ గారికి కృతజ్ఞతలు తెలిపరు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ జగిత్యాల జిల్లా బిజెపి నాయకులు యాదగిరి బాబు గారు కోరుట్ల నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ జగిత్యాల జిల్లా బీజేవైఎం ఉప అధ్యక్షులు బైనా ప్రశాంత్ జగిత్యాల జిల్లా మహిళా కార్యదర్శి ఎర్ర లక్ష్మి చిట్టాపూర్



శక్తి కేంద్ర ఇన్చార్జ్ దండగుల అంజిరాజు మరియు బూత్ అధ్యక్షులు ఇట్టడి శేఖర్, నవీన్, జీవన్ మరియు పద్మశాలి సంఘం సభ్యులు చిట్టాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు అరిసెల్ల శ్రీనివాస్, క్యాషర్ జెల్ల జనార్ధన్ మరియు సంఘసభ్యులు అంది సత్యనారాయణ, లగిశెట్టి ప్రభాకర్, అరిసెల్ల మనోహర్, దువ్వ నరేష్, కొండ గణేష్, దువ్వ నవీన్, జోగ ఆనంద్, గుమ్మడి మల్లేష్, గుమ్మడి నాగరాజు, కస్తూరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

పాలకుర్తి,డిసెంబర్ 28(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రం లోని రాజీవ్ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంత రావు,కృష్ణమూర్తి,పెనుగొండ రమేష్,



ఐలేష్, గాదెపాక భాస్కర్,గాదెపాక శ్రీధర్, ప్రశాంత్ దితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి నివాళు లు అర్పించిన నగేష్ నాయక్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 27,(తెలంగాణ పత్రిక)భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు డి. నగేష్ నాయక్ మాదాపూర్ చందనాయక్ తండా కార్యలయం లో వారి మృతి కి సంతాపం తెలుపుతూ ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి. భారత దేశ ఆర్థిక వ్యవస్థ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉన్నపుడు ఆయన డివంగతమాజీ ప్రధాని పి.వీ నరసింహ రావు మంత్రి వర్గంలో ఆర్థిక మంత్రి గా ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ ఆర్థిక పురోగమనం నకు అద్భుతం గా పనిచేశాయని అని అన్నారు. అలాగే రెండు విడతలు కాంగ్రెస్ పార్టీ భారత దేశ ప్రధాని గా విజయవంతంగా ప్రభుత్వం ను చాకచక్యం తో నడిపిన ఘనాపాటి అని వారు భారత దేశం కు అందించిన విశిష్ట సేవలను గుర్తు చేశారు, ఈ కార్యక్రమం లో పెద్దిశెట్టి ప్రసాద్, సురేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..

# కామారెడ్డి గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ గా పి.విజయ పాల్ రెడ్డి నియామకం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27: కామారెడ్డి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ గా పి.విజయ్ పాల్ రెడ్డి నీ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను కలిసి పూల బొకే ను అందించారు. ఇంతకు క్రితం హైదరాబాద్ రాజీవ్ స్వగృహలో పనిచేసారు.



# మన్మోహన్ సింగ్ మృతి కి సంతాపం తెలిపిన యువ నాయకులు ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27( తెలంగాణ పత్రిక)భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ శుక్రవారం ఉదయం ఉప్పల్ నియోజకవర్గంలో రామంతాపూర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళు లు అర్పించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# శ్రీ సోమేశ్వర ఆలయం టెండర్లు వాయిదా

04 జనవరి 2025 రోజున డ్రా మరియు సీల్డ్ టెండర్లు

పాలకుర్తి,డిసెంబర్ 28(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఈరోజు 27న శుక్రవారం జరగవలసిన డ్రా మరియు సీల్ టెండర్లను వాయిదా వేసినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో ప్రభుత్వం సెలవు దినం ప్రకటించడంతో తిరిగి తేదీ:04-01-2025 శనివారం రోజున టెండర్లను నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

## నిచ్చితార్థం కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట డిసెంబర్ 27( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణానికి చెందిన గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పంజాల రజిత -రాజు గౌడ్ ల ఏకైక కూతురు అభిశ్రీ -మంద శ్రీ కాంత్ గౌడ్ తో నిచ్చితార్త కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై కాబోయే నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు ఐలి వెంకన్న గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఇంచార్జి సొల్తీ సారయ్య గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, పంజాల రాము గౌడ్, ఎరుకొండ కర్ణాకర్ గౌడ్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# రైతులు ధాన్యం కంటే దళారి వ్యవస్థకే మక్కువ

-దళారి ధాన్యం వైపు అడుగులు వేస్తున్న సొసైటీ సీఈఓ
-ధాన్యం (మెర్చర్ ) తేమ శాతం రాకుండానే పంట విక్రయాలు !
-రోజులు తరబడి విక్రాయాల కోసం రైతన్న ఎదురుచూపులు
-ఎక్కడ లోపం జరుగుతుందంటూ గ్రామస్తులు సిబ్బందిని నిలదీత
-ప్రెసిడెంట్ సైతం దళారిలకే మక్కువ అంటూ గ్రామస్తులు నిలదీత ?
-సంఘటన ప్రదేశంలోకి రెవెన్యూ శాఖ రంగ ప్రవేశం
-నా తప్పేమీ లేదంటూ చేతులెత్తేసిన ఏ ఈ ఓ
-దళారీలకు వచ్చిన మెర్చర్ ప్రభుత్వానికి ఎందుకు రాదంటూ నిలదీత
-నారాయణపురం పై జిల్లా డి సి ఓ ఎందుకు విచారణ జరుపట్లేదు
-నారాయణపురం సొసైటీలో వింత ఘటనలు..

అశ్వారావుపేట డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయాలు జరిపే సందర్భంలో అన్ని నిబంధనలకు లోబడి రైతులు పంట విక్రయలు అధికారికంగా ఆదేశాలు ఉన్నప్పటికీ అటువంటి ఆదేశాలను సైతం కొందరు అధికారులు తిరగరాస్తున్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంలో కేంద్రానికి పంటను రైతులు తీసుకువచ్చిన సందర్భంలో సంబంధిత అధికారులు ధాన్యాన్ని( మెర్చర్ ) తేమశాతం 17% ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు అనేక సందర్భాల్లో అధికార యంత్రాంగం తెలియజేయడం జరిగింది. కానీ అటువంటి నిబంధనలను పాటించమని రైతులకు అధికారులు తెలియజేస్తూ ఆ అధికారులే గుర్తు చప్పుడు కాకుండా రహస్యంగా తేమశాతం రాకుండానే వాహనాల ద్వారా మిల్లర్లకు తరలించడం మిల్లర్లు నిరాకరించడం సర్వసాధనను అవటంతో ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతులు నిలుపుదల చేయటం కళ్ళల్లో రైతన్న విక్రయాలు కోసం ఎదురుచూపులు చూడటం వాతావరణం సైతం రైతులు పై పగ పట్టినట్లు మబ్బులు అలుముకోవటం వంటి సందర్భాలు కొందరు అధికారులకు కలిసి వచ్చిన వరంగా మారటం వారు ఇదే అదునుగా చూసుకొని దళారి సొమ్ము పై మక్కువతో తేమశాతం నిబంధన ప్రకారం లేనప్పటికీ ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడం వంటి ఘటనల వల్ల రైతన్నలు తిరుగుబాటు చేసే ఘటన మండల పరిధిలోని నారాయణపురం సొసైటీ లో చోటుచేసుకుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారాయణపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ ఆధ్వర్యంలోని నారాయణపురం ఆసుపాక బొచ్చు వారి గూడెం వంటి ప్రదేశాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది సొసైటీ ప్రధానంగా నారాయణపురం గ్రామ పరిధిలోని వేలకొద్ది ఎకరాల వ్యవసాయం కలిగి ఉండటం అటువంటి వాటిలో కొందరు తెల్లవుడ్లు ఎర్ర వడ్లు వంటి రకాలను సైతం ధాన్యానికి సంబంధించిన వ్యవసాయాన్ని కొనసాగించారు. కానీ ప్రభుత్వం ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పలు పత్రికా రూపంలో ప్రకటనలు జారీ చేసినప్పటికీ రైతు ధాన్యం విక్రయాలు జరిపే సందర్భంలో సొసైటీ సిబ్బందికి తక్కువ కమిషనర్ రావడంతో కొందరు కార్యాలయం సీఈవో అధికారులు దళారి సొమ్ముకు ప్రాధాన్యత ఇవ్వటంతో నారాయణపురం గ్రామం నందు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లో శుక్రవారం గందరగోళం నెలకొంది. గ్రామంలోని కొందరు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకొని సంబంధిత అగ్రికల్చర్ ఏఈఓ మరియు సొసైటీ సీఈఓ ను నిలదీసి దళారి ధాన్యాన్ని త్యామశాతం సైతం రాకుండా ఎత్తటం వెనుక గల కారణాలు ఏంటి అంటూ అధికారులు నిలదీయడంతో ఏమి చేయలేని పరిస్థితిలో నిస్సహాయంగా నిలబడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు నిజానికి వందల కొద్ది రైతులు తమ పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో చేర్చుకొని విక్రయాలకు ప్రయత్నించే సందర్భం లో రోజులు గడుస్తున్న వారి ధాన్యాన్ని మాత్రం కొనుగోలు చేయకుండా నారాయణపురం సమీపంలో ఉన్న కొందరు దళారి వ్యవస్థలకు సీఈవో మక్కు చూపటం వాటికి అగ్రికల్చర్ ఏ ఈ ఓ టోకెన్ ఇవ్వడం అట్టు ధాన్యం వాహనాల ద్వారా మిల్లర్లకు తరలించడం మిల్లర్ల వద్ద రోజుల తరబడి దిగుమతులు కాకుండా ఉండటం వంటి ఘటనలు వల్ల అసలైన రైతుల ధాన్యాన్ని ఎందుకు విక్రయాలు జరిపించడం లేదని సంబంధిత అధికారులైనా రెవెన్యూ శాఖకు సమాచారం తెలపగా సంబంధిత గిరిధర్ టు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని గమనించడం జరిగిందని తెలుస్తుంది. గత కొద్దికాలం క్రితం తెలుగు పత్రిక నారాయణపురం సొసైటీ పై అనేక గందరగోళాల ఘటనలను వార్త కథనాలను ప్రచురించినప్పటికీ అధికారుల తీరు మాత్రం మారలేదని తెలుస్తుంది ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రైతుల పంట కొనుగోలులో సొసైటీ సిబ్బంది ఎందుకు వెనకాడుతున్నారో దళారి వ్యవస్థ పంట ఎందుకు కొనుగోలు చేస్తున్నారు వీటిపై 51 (ఎంక్వయిరీ) విచారణ కొనసాగిస్తే మరింత లోతైన విషయాలు బయటపడే అవకాశం ఉంటుందని నారాయణపురం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన–తక్కళ్ళపెల్లి రవీందర్ రావు



డీసీసీ అధికార ప్రతినిధి వరంగల్ జిల్లానర్సంపేట డిసెంబర్ 27( తెలంగాణ పత్రిక ప్రతినిధి)15వ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ భారత దేశానికి 17వ ప్రధాన మంత్రి. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడైన మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా 2004 మే 22 లో బాధ్యతలు స్వీకరించారు. అనేక అర్హతలు కల సింహ 1991లో ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఆర్థిక సంస్కరణ ల వలన ప్రస్తుత భారత చరిత్రలో ముఖ్యుడిగా భావింపబడుతున్నాడు., ఇంతటి విద్యా, సేవలలో అనుభవం కలిగిన ప్రధానమంత్రి ప్రపంచంలోనే లేడంటో అతిశయోక్తిగాదు.పదేళ్ల పాటు దేశాన్ని సుభిక్షంగా పాలించిన ఏకైక ప్రధాని. వారికి జోహార్లు మీ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు డీసీసీ అధికార ప్రతినిధి వరంగల్ జిల్లా.

## సఫాయి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు

డిసెంబర్ 27 ( తెలంగాణా పత్రిక ) చేగుంట : చేగుంట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సి ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వించారు, అనంతరం మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి మరియు కార్మికుల వెతనాలు చెలించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి మండలం సి ఐ టీ యు అధ్యక్షులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# వాగ్దానం చేసిన ధనిక దేశాలు ఆ వాగ్దానాల నుండి వెనకడుగు వేశాయి

'కాప్' 29 సదస్సు కనీసం కూనిరాగంగా కూడా ముగియ లేదు. 'కాప్' 28 సదస్సు అనంతరం శిలాజ ఇంధనాల శకానికి స్వస్తి పలుకుదామని ప్రకటించారు. వాతావరణ మార్పులు, పేదరికం–జమిలి ప్రమాదాలను ఎదుర్కొంటున్న వర్ధమాన దేశాలకు భూరి సాయం అందిస్తామని వాగ్దానం చేసిన ధనిక దేశాలు ఆ వాగ్దానాల నుండి వెనకడుగు వేశాయి. శిలాజ ఇంధనాల వాడకాన్ని–ముఖ్యంగా చమురు, సహజ వాయువులను క్రమబద్ధంగా ఉపసంహరించుకోవడం గురించి నిర్దిష్టమైన హామీ ఏదీ ప్రకటించకపోగా వర్ధమాన దేశాలకు వాణిజ్య, వాణిజ్యేతర రూపాల్లో 1.3 లక్షల కోట్ల డాలర్ల సాయం అవసరం ఉండగా కేవలం 300 కోట్ల డాలర్ల సాయం అదీ 2033 నాటికి అందిస్తామని ప్రకటించాయి. వర్ధమాన దేశాలకు అవసరమైన 1.3 లక్షల కోట్ల డాలర్ల సాయం అందిస్తామని ఒక 'ప్రవిత్రమైన ఆకాంక్ష'ను వెలిబుచ్చడంతో సరిపెట్టాయి. వాతావరణ మార్పులు, పేదరికం ప్రమాదాలను ఎదుర్కొంటున్న పేద దేశాలకైనా ఒకింత ఆర్థిక సాయం ప్రకటించలేదు.ధనిక దేశాలు ప్రకటించిన 300 కోట్ల డాలర్ల సాయంలో అప్పులు, వాణిజ్య రుణాలు ఉన్నాయి. అంటే 'హరిత ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు ఇచ్చే పేరిట వర్ధమాన దేశాల మౌలిక సౌకర్యాల వ్యవస్థను ధనిక దేశాలు కబళించేందుకు చూస్తున్నాయి. ఇది నయా వలస దోపిడీ సాగించడానికి వేసిన ఎత్తుగడ తప్ప వేరొకటి కాదు. ధనిక దేశాలు ఇవ్వజూపుతున్న 'సాయం'లో కర్బన మార్కెట్ల వాణిజ్యం కూడా ఒకటి. ఇది సార్వభౌమ దేశాల ప్రజలను మోసగించడం మినహా మరొకటి కాదు. కర్బన మార్కెట్ల వాణిజ్యం ద్వారా ఆ యా దేశాల ఉద్గారాలను తగ్గించడం సాధ్యం కానే కాదు. వాతావరణ మార్పులను అరికట్టే పేరిట ధనిక దేశాలు, వాటి బహుళజాతి సంస్థలు కపట నాటకం ఆడుతున్నాయి.ఇంధన రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళలో ప్రధానమైన విద్యుత్ రంగ పరిణామాల వరకే నేను ఈ వ్యాసంలో పరిమితం అవుతాను. రవాణా రంగంలో మార్కెట్ శక్తులు అత్యంత నాటకీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, అమ్మకాల వైపు మొగ్గాయి. వ్యవసాయం, పరిశ్రమల రంగాలలో విద్యుత్ అవసరాలు ఎంత కీలకమో అందరికీ తెలిసినదే. ఇప్పుడు నేనా విషయాల లోతుల్లోకి వెళ్లడం లేదు. 18వ శతాబ్దం మధ్య కాలం నుండి పరిశ్రమలకు, గృహావసరాలకు విద్యుత్ వినియోగం మొదలు కావడంతో వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరగసాగాయి. అలాగే రవాణా రంగంలో కార్లు, బస్సులు, లారీలకు పెట్రోలు, డీజిల్ వినియోగం పెరగడం, రైళ్లు నడిపేందుకు ఆవిరి/బొగ్గు వినియోగం పెరగడంతో భూగోళ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి.1980వ దశకానికి వచ్చేసరికి వాతావరణ మార్పులకు సంబంధించిన శాస్త్రీయమైన అధ్యయనం, గణాంకాలు అందుబాటులోకి వచ్చాయి. చమురు, సహజ వాయువుల వెలికితీత వ్యాపారంలో ఉన్న బడా కార్పొరేషన్లకు%ొ%అవి వాతావరణంలోకి ఏ మేరకు గ్రీన్‌హౌస్ వాయువులకు (కర్బన ఉద్గారాలకు) కారణభూతం అవుతున్నాయో తెలిసికూడా వాటిని అరికట్టే మార్గాల మీద దృష్టి పెట్టలేదు. పైపెచ్చు వాతావరణ మార్పులు అనేవి నిరాధార అంచనాలను ప్రచారం చేసే, కొట్టి పారేసే సంస్థలకు, వ్యక్తులకు నిధులు సమకూర్చి మరీ ప్రచారానికి ఊతం ఇచ్చాయి. మానవ నాగరికతకు వినాశనం దాపురించినా సరే ఈ సంస్థలకు తాము గడించే లాభాలే ముఖ్యం అయిపోయాయి.శిలాజ ఇంధనాల ప్లాంట్లకన్నా పునరుత్పాదక ఇంధన తయారీ పాంట్ల పెట్టుబడి, నిర్వహణ వ్యయాలు తక్కువ కావడంతో ఒక్కసారిగా పరిస్థితులు తిరగబడ్డాయి. వాస్తవానికి పునరుత్పాదక ఇంధనానికి సూర్యుని వేడిమి, సహజంగా వీచే గాలి ప్రధాన వనరులు కావడంతో ఈ ప్లాంట్ల నిర్వహణకు అయ్యే వ్యయం సున్నా. శిలాజ ఇంధనాల ఉత్పత్తి కేంద్రాల పెట్టుబడి వ్యయాలను కార్పొరేషన్లు ఏనాడో తిరిగి రాబట్టుకున్నాయి. ఈ ప్లాంట్ల నుండి సరఫరా అయ్యే విద్యుత్ కోసం మనం చెల్లిస్తున్న చార్జీలు కేవలం ప్లాంట్ల ఇంధన ఖర్చులే. గాలి వీచని రోజున, సూర్యుడు వెలుగు ఇవ్వని రోజున మనకు ఈ ప్లాంట్లు ఉత్పత్తి చేసే విద్యుత్ అవసరం పడుతుంది. పవన, సౌర విద్యుత్‌లు అందుబాటులో లేని సమయాల్లో పవర్‌గ్రిడ్‌ల నుండి మనకు విద్యుత్ సరఫరా అయ్యేలా చూడడానికి అవసరమైన విద్యుత్ నిల్వ కేంద్రాలను మనం ఇప్పటికీ రూపొందించుకోలేదు. అయినా ఈ సమస్యను కూడా సాంకేతికంగా అధిగమించాం. 'పంప్డ్ స్టోరేజి' బ్యాటరీ పని తీరుకు సమానమైనది. 'పురూలియా' పవర్ గ్రిడ్‌లో మనకు ఈ సౌకర్యం ఉన్నది కాబట్టి సమస్యకు పరిష్కారం దొరికినట్లే. ఇందుకోసం 'గ్రిడ్'ల స్థాయిలో భారీ ఎలక్ట్రికల్ బ్యాటరీల అవసరం కూడా ఉండదు.శిలాజ ఇంధన వినియోగం నుండి పునరుత్పాదక ఇంధన వినియోగం వైపు మళ్లడానికి మనకు కావల్సినదల్లా సౌర విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన ఫలకాలు, పవన విద్యుత్ ఉత్పాదనకు అవసరమైన భారీ పంకాలు పరిశ్రమ స్థాయిలో ఉత్పత్తి చేసి నెలకొల్పుకోవడమే. తద్వారా మనం శిలాజ ఇంధనాల ప్లాంట్ల నుండి క్రమేపీ వైదొలగవచ్చు. గ్రిడ్‌ల మీద ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి మనం విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తే ఇంధన సంబంధిత కర్బన ఉద్గారాలను 40 శాతం తగ్గించవచ్చు. గత పదేళ్ళుగా సౌర, పవన విద్యుత్ ఉద్పాదనలను గ్రిడ్‌లతో అనుసంధానించడం పెరిగింది. దానితో బొగ్గు, సహజ వాయువు, చమురు ఉపయోగించి ఉత్పత్తి చేసే ఒక కిలో వాట్ వ్యయం కన్నా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి వ్యయం చాలా స్వల్పంగా లెక్క తేలింది. 2023లో గ్రిడ్‌ల సామర్థ్యం పెంపు మూలంగా మనకు శిలాజ ఇంధనాల వినియోగం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ అవసరం లేకుండా పోయింది. ప్రపంచ వ్యాప్తంగా సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలు పెరిగాయి. ముఖ్యంగా చైనా చాలా వేగం అందుకుంది. ప్రత్యామ్నాయ పునరుత్పాదక విధానం ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్ మూలంగా కర్బన ఉద్గారాలు తగ్గుముఖం పడతాయి. ప్రపంచ జనాభాలో 3/4వ వంతు జనాభా నివసిస్తున్న దేశాలకు ఇది ప్రయోజనకరం.ఈ దిశగా చైనా చేపట్టిన కృషిని శ్లాఘిస్తూ 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన వ్యాసం చదివితే ఈ పత్రిక చైనా అభిమాన సంఘంలో చేరిపోయిందా అన్న అనుమానం రాకమానదు. ”2023లో చైనా సహా ప్రపంచవ్యాప్తంగా 425 గిగావాట్‌ల సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు స్థాపించారు.

## కనీస 'మద్దతు' అవసరం

మాటల్లో ఊరేగించి, చేతల్లో ఉరి బిగించే మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం.ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతున్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. దరిమిలా దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాయమొక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లను జోడించింది.వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధర (సి2 ం 50 శాతం)ను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి కొట్టటానికి లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది.ఇలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బడ్జెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే– కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయరంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి.

# మన్మోహన్ ఒక ఛాంపియన్: అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్

- మన్మోహన్ మృతి పట్ల సంతాపం తెలిపిన అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్
- రెండు దశాబ్దాల్లో అమెరికా, భారత్ కలిసి సాధించిన వాటికి పునాది వేసింది మన్మోహనేనని వెల్లడి
- ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా భారత్ ఆయనను గుర్తుంచుకుంటుందన్న బ్లింకెన్

సంబంధాలు బలోపేతం కావడంలో మన్మోహన్ పాత్రను అమెరికా గుర్తుంచుకుంటుందన్న బ్లింకెన్ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ సంతాపం తెలిపారు. అమెరికా–భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఛాంపియన్‌లలో మన్మోహన్ సింగ్ కూడా ఒకరు అని గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేశారు.భారత్–అమెరికా మధ్య కొత్త తరం సంబంధాలకు పునాది వేయడంలో మన్మోహన్ సింగ్ పాత్ర ఎంతో ఉందన్నారు. మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో అమెరికా తరఫున భారత ప్రజలకు సంతాపం తెలియజేస్తున్నామన్నారు. గత రెండు దశాబ్దాలలో మన రెండు దేశాలు కలిసి సాధించిన వాటికి పునాది వేసిన ఘనత మన్మోహన్ సింగ్‌దే అన్నారు. అమెరికా–భారత్ మధ్య పౌర అణు ఒప్పందం ముందుకు వెళ్లడంలో ఆయన కృషి ఉందన్నారు.ఆర్థిక సంస్కరణలు



తీసుకువచ్చిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్‌ను భారతదేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. అమెరికా, భారత్ మధ్య సంబంధాలు మరింత దృఢంగా కావడంలో మన్మోహన్ సింగ్ పాత్ర ఉందని, ఆయనను అమెరికా ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు.

# పేరుకే ధాన్యం కొనుగోలు కేంద్రం ?

- ధాన్యం విక్రయాలు జరిపేది పొలాల్లోనే !
- రేషన్ దుకాణాల్లో కొనుగోలు కేంద్రం !
- సిబ్బందితో పని లేకుండానే పనులు జరిపిస్తున్న మేనేజర్
- అగ్రికల్చర్ ఏ ఈ ఓ సైతం సహకారాలు అందిస్తున్న వైనం
- ప్రభుత్వ నిబంధనలను బేకాతర చేస్తున్న సొసైటీ సెక్రటరీ
- కేంద్రాల నుండి ధాన్యం సేకరణ వివరాలు లో జోక్యం
- మీడియా వివరణ కోరగా తెలపలేదని బదిలిచ్చిన మేనేజర్
- రైతుల సొమ్ముతో చెలగాటలాడుతున్న సిబ్బంది




అశ్వారావుపేట డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని కొందరు అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తమ ఇష్టానుసారంగా నడుపుతూ సమాచారాన్ని పై స్థాయి అధికారులకు సైతం చేరావేయకుండా గోప్యంగా ఉంచుతూ పై స్థాయి అధికారులు అడిగిన పిమ్మటే సమాచారం తెలిపే విధంగా నడుచుకుంటున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం వారికి క్వింటాకు 32 రూపాయల వరకు కమిషన్లు ఇవ్వటమే ప్రదానాంశం నిజానికి ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి అటువంటి ప్రదేశాలకే వాహనాలను రప్పించి అక్కడ మాత్రమే ధాన్యాన్ని విక్రయాలు జరిపించాలి కానీ కొందరు అధికారులు వాహనాలను ధాన్యం కల్లాల వద్దకు తీసుకువెళ్లి విక్రయాలు జరిపిస్తున్నారు దీనికి అగ్రికల్చర్ ఏవో తో పాటు ఏఈఓ సైతం రైతులకు సంబంధించిన ట్రక్ సీట్లు కూడా కల్లాల వద్ద తీసి ఇవ్వటం కోసం ఎరువు నిబంధనల ప్రకారం రైతులు కల్లాల వద్దకు ధాన్యాన్ని తీసుకు రాగలిగితే అధికారులు రైతులకు అనేక రకాలుగా మేలు చేసేందుకు సహకరిస్తుంటారు కానీ ఏజెన్సీ లోని మారుమూల ప్రాంతాలైన ములకలపల్లి మండలంలోని మూక మామిడి గ్రామ సమీపంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ను గిరిజన ప్రాథమిక సహకార సంఘం రేషన్ షాప్ నందు నిర్వహించడం జరిగింది. ఇటువంటి ధాన్యం కొనుగోలు సెంటర్ లో ఒకపక్క గిరిజనలకు రేషన్ షాపు నిర్వహిస్తూ మరోపక్క రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీ సభ్యులు సేకరించే ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మీడియా అట్టి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించే సమయాన బిత్తర బోయ అంశాలు వెలుగులోకి వచ్చాయి. దాన్ని కొనుగోలు సెంటర్లో 10- 12- 2024 నుండి13-12-24 వరకు ఎన్ని ధాన్యం వాహనాలను పలు మిల్లర్లకు సరఫరా చేశారని ధాన్యం కొనుగోలు సెంటర్ పనిచేస్తున్న సెక్రెటరీ వివరణ కోసం సంప్రదించగా మేము గత 15 రోజుల నుండి కేవలం నాలుగు లారీల ధాన్యాన్ని మాత్రమే సేకరించడం జరిగిందని తదుపరి అణువుని కారణాలవల్ల మేము టార్గెట్ ను పూర్తి చేయలేకపోయామని తెలపటం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక ధాన్యం కొనుగోలు సెంటర్ సంబంధించిన పాల్వంచ గిరిజన ప్రాథమిక సహకార సంఘం పాల్వంచ ప్రధాన కార్యాలయం మేనేజర్ లక్ష్మోజీని వివరణ కోసం చరవాణి ద్వారా సంప్రదించగా నాకు పూర్తిగా సమాచారం తెలియదని కేవలం మూడు లారీల సరుకులు మాత్రమే విక్రాయలు జరపడం జరిగిందని దీనికి సంబంధించిన సమాచారం కిందిస్థాయి అధికారులు సైతం తెలపటం లేదని జరిగింది ఇట్టి సమాచారాన్ని సేకరించే పనిలో మీడియా మరికొంత ముందుకు కొనసాగేందుకు ప్రయత్నం చేయగా సుమారు నాలుగు గంటల సమయం పూర్తయిన నాటికి మరల మేనేజర్ లక్ష్మోజి కార్యాలయం నుండి ఒక వ్యక్తి తెరవాణి ద్వారా సమాచారానికి మీడియాను సంప్రదించి నాలుగు వాహనాల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని ఇట్టి సమాచారం 15 రోజులు బట్టి ఆయా కేంద్రంలోని అధికారులు మాకు తెలపడం లేదని చెప్పటంతో ఒక్కసారిగా మీడియా రైతుల ధాన్యంతో మీరు చెలగాటమాడుతున్నారా! ఇంత ఆలు సత్యం వహించటం గల కారణమేంటి ? ధాన్యాన్ని విక్రయించిన ట్రక్ సీట్ల వివరాలు తెలపాలని మీడియా ప్రశ్నించగా మా వద్ద సమాచారం లేదని కిందస్థాయి అధికారులను సంప్రదించిన పిమ్మట తదుపరి మీకు అందిస్తామని తెలపడం కోసం మెరుపు ఏది ఏమైనా ప్రభుత్వ ఆదేశాలను గిరిజన సొసైటీ అధికారులు సైతం బేఖాతరులు చేస్తూ రైతులు ధాన్యాన్ని లెక్కింపులో ఆలస్యం చేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మొకమామిడి రైతులు పిఓ ని కోరుతున్నారు. ఇట్టి విషయంపై డివిజన్ మేనేజర్ భద్రాచలం సమ్మయ్యను చరవాణి ద్వారా వివరణ కోరగా ఇట్టి విషయం నా దృష్టికి రాలేదని ధాన్యం కొనుగోలు పై ఆలసత్వం వహించిన మేనేజర్ పై తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది.

## నెలలు గడుస్తున్నా.. రాని జీతాలు...



**- పూట గడవని 1962 సిబ్బంది కష్టాలు.**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:అడుగు బయట పెడితే పైసతో ముడిపడిన జీవితాలు ,చేసిన కష్టానికి పూట గడవాలన్న చేసిన కష్టం నిధులు రాక రోడ్డు పడే పరిస్థితుల్లో 1962 సంచార పశు వాహన సిబ్బంది.కొన్ని నెలలుగా జీతాలు రాక ,ఎవరికి చెప్పుకోలేక ఇంట్లో పూట గడవని పరిస్థితి,అప్పులు తెచ్చిన చోట డబ్బులు కట్టలేని స్థితిలో ఉంది కూడా రాష్ట్ర ప్రభుత్వం మూగ జీవాలకు అత్యవసర సేవలు అందించాలని దృఢ సంకల్పం తో ఏర్పాటు చేసిన పథకం 1962 ,నేరుగా మనుషులకు ఆపద,అత్యవసర పరిస్థితి వస్తే అంబులెన్స్ లు,డాక్టర్లు దగ్గర్లోని వైద్యశాలకు వెళ్తుంటారు,కానీ నోరు లేని మూగ జీవాలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా రైతుల నేస్తాలు,పశువులు,ఆవులు, కోళ్లు,పక్షులు,పెంపుడు జంతువులు మొదలగు జీవాలకు అత్యవస సేవలు నిర్వహించడంలో గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయిలో ఎంతోమంది రైతుల మన్ననలు పొంది ప్రభుత్వానికి మంచిపేరు తేవడంలో అహర్నిశలు కష్టపడుతున్న మా 1962 సిబ్బందికి కొన్ని నెలల నుండి పెండింగులో ఉన్న మాకు రావాల్సిన జీతాలు ఇప్పించి ఆదుకోవాలని ములుగు జిల్లా 1962 సిబ్బంది డాక్టర్ అనూష, పరవేట్ ధనుంజయ్,హెల్పర్ శ్యామ్,క్యాప్టెన్ నవీన్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## నూతన ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షునిగా పోల విట్టల్ రావు గుప్తా నియామకం...



కోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 27. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘానికి నూతన అధ్యక్షుడిగా పోల విట్టల్ రావు గుప్తా, ప్రధాన కార్యదర్శి చిదుర ప్రదీప్, కోశాధికారి నీల భాస్కర్ ,గౌరవ అధ్యక్షులు బచ్చు అంజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన కార్యవర్గానికి హైదరాబాదులో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా జిల్లా నూతన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు సభ్యులకు ఘనంగా సన్మానించి అభినందించారు.అనంతరం నియామక పత్రాలు అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన నిజామాబాదు జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు . నూతన కార్యవర్గం ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాసభ ఉపాధ్యక్షుడు ఆగిరి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు పోల సుధాకర్, జిల్లా ప్రస్తుత అధ్యక్షులు మోటూరి మురళి, బచ్చు పురుషోత్తం మాశెట్టి ఆదిత్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై సంతాపం తెలియజేసిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన సంఘం అధ్యక్షులు వారికి ప్రసాద్

ఏటూరునాగారం డిసెంబర్27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: మండలంలోని కొండాయి గ్రామంలో మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర ది గ్భ%శీ%ది వెక్తం చేస్తున్న కొండాయి దొడ్ల కొత్తూరు (కొత్తగూడెం) సర్కిల్ ‘ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటి చైర్మన్ పరికి ప్రసాద్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి, ఆర్థిక వ్యవస్థకు తీరని లోటని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన సంఘం సంగం చైర్మన్ పేర్కొన్నారు.1991లో ఆర్థిక శాఖ మంత్రి గా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు ,2004 ప్రధాన మంత్రిగా ఉండి దేశ ప్రజలకు బాధ్యతవహిస్తూ పెద ప్రజలకోసం ఉపాది హామి చట్టాన్ని, సమాచార కమిషన్ నీ, విద్యా హక్కు చట్టాలను తీసుకొచ్చారు, అట్లాగే 2005-2006 అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చి బడుగు, బలహీన, సామాజిక వర్గాల, దళిత, ఆదివాసీ, గిరిజనులకు పోడు వ్యవసాయ%శీ% పై హక్కులు కలిపించే దిశగా ఎన్నో హక్కులను చట్టాలు చేసినటువంటి ఒక గొప్ప వ్యక్తిని మన దేశం కోల్పోయిందని అన్నారు. మాజీ ప్రధాని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియచేస్తున్నాము, ఈ కార్య క్రమం లో దొడ్ల కొత్తూరు (కొత్త గూడెం) గ్రామ అధ్యక్షులు: తిప్పనపెల్లి రవీందర్ , సలహా దారులు, పరకిబిక్షపతి గ్రామ అధ్యక్షులు కోగిల సాంబయ్య గ్రామ ఉపాధ్యక్షులు పరికి నరసింగరావు కొగిల రాజు,వావిలాల శ్రీను ఎండి ఖాజా మైనార్టీ నాయకులు ఎండి యూసుబ్ అంబాల రాజేష్ మాధరి కోటేష్.

## అంగరంగ వైభవంగా కన్నుల పండుగ క్రిస్మస్ సంబరాలు





తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 రాయికోడ్ మండల కేంద్రం లో ఘనంగా క్రిస్టమస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు అలాగే ఎమ్మార్పీఎస్ రాయకోడ్ మండల అధ్యక్షులు జంగి గ్రామానికి చెందిన శ్రీకాంత్ జన్మదిన వేడుకలు రాయికోడ్ క్రైస్తవ సోదరులు పెద్దలు చర్చిలో ప్రార్థన నిర్వహించి బర్త్ డే కేకు కట్ చేయడం జరిగింది అలాగే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ రాయకోడు గ్రామ క్రైస్తవ సోదరులకు మరియు పెద్దలకు మండలంలోని అన్ని గ్రామాల క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు క్రైస్తవ సోదరుల కోసం ఎల్లవేళలా ఏ ఒక్క సమస్య ఉన్న నాకు తోచిన సహాయం చేస్తానని శ్రీకాంత్ తెలిపారు ఈ యొక్క కార్యక్రమం లో రాయికోడ్ క్రైస్తవ పెద్దలు యువకులు సోదరా సోదరీమణులు మరియు పాస్టర్ పాల్గొని శ్రీకాంత్ గారిని ఆ ఏసుప్రభు ఎల్లవేళలా చల్లగా ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో చూడాలని దీవించారు

## సంస్కరణాల పితామహుడికి జోహార్లు అర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి

**- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దార్శనికత.. భావితరాలకు స్ఫూర్తిదాయకం.**

**- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**- కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆర్థిక సంస్కరణల సారధికి ఘన నివాళి**



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మంఖమ్మం: విజ్ఞానం, వినయం కలిగిన అత్యంత విశిష్ట నేత భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని.. దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను సమూలంగా మార్చివేసిన గొప్ప దార్శనికుడు అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ%రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి.. ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంస్కరణాల పితామహుడికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రిగా, ఆపై పదేళ్లపాటు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి.. దేశాన్ని ద్రవ్యోల్బణ గండం నుంచి గట్టెక్కించారని, దేశ పురోభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. కీలక చట్టాలకు ఆధ్యులు 2004లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక.. మన్మోహన్ సింగ్ పదేళ్లపాటు ఆర్థిక వ్యవస్థకు దిశా నిర్దేశం చేశారని, సంక్షేమానికీ పెద్దపీట వేశారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా.. కోట్లాదిమంది పేద ప్రజలకు పని చూపించి.. వారి ఆకలి బాధలు తీర్చారని అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం.. 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని గుర్తు చేశారు. విద్యాహక్కు చట్టం, భూసేకరణ చట్టాలతో ప్రజలకు మేలు జరిగేలా చూశారని అన్నారు. మన్మోహన్ సింగ్ ముందుచూపు ఉన్న నేత అని, మచ్చలేని విశిష్ట నేతను కోల్పోవడం ఎంతో బాధాకరమని ఎంపీ ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొప్పుల చంద్రశేఖర్, సంతోష్ కుమార్, మంకెన వాసు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, దీపక్ చౌదరి, దుంపల రవి తదితరులు పాల్గొన్నారు.

## డా.మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నివాళి..





(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 27: అస్తమయం చెందిన మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ కు మండల కేంద్రం నెల్లికుదురు లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వేర్వేరుగా శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించింది. స్వర్గీయ మాజీ ప్రధాని ఆర్థిక సమస్యల నుంచి దేశాన్ని గట్టె క్కించి ప్రగతి పథంలో నడిపిన తీరును,దేశానికి చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు.కార్యక్రమాలలో నాయకులు ఎదెల్ల యాదవ రెడ్డి,గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్,హెచ్ వెంకటేశ్వర్లు, గుగులోతు బాలాజీ నాయక్,భాస్కర్ నాయక్, రాజేష్,రత్నపురపు యాకయ్య,క్రాంతి రెడ్డి, దాసరి ప్రకాష్,పయ్యావుల బిక్షం,పులి శ్రీను,ఆకుల కొమురెల్లి,మాదరి ప్రశాంత్,చట్ల యాకయ్య,కిషన్ సమరం తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీలను జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి అందజేసిన ఎలక్షన్ సహా ఇంచార్జ్

**- వేములకొండ సోమశేఖర్ గౌడ్,**



మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27(తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి కిషన్ రెడ్డి పిలుపుమేరకు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గం, హబ్సిగూడ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీ పత్రాలను, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి కి హబ్సిగూడ డివిజన్ ఎలక్షన్ సహ ఇంచార్జ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ బూత్ కమిటీల నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఎలక్షన్ సహా ఇన్చార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్, పోతగాని గోపాల్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ ,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు బొమ్మ గౌని రఘుపతి గౌడ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నిజామాబాద్ నగరానికి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ జిల్కార్ విజయానంద్ కు జాతీయ అవార్డు కైవసం చేసుకున్నాడు...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27:26-27 హైదరాబాద్ నొవోటల్ హెచ్ ఐ సి సి లో జరిగిన జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్ జాతీయ సదస్సులో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్ లో 29 జోన్లు పాల్గొన్నాయి..నగరానికి చెందిన జిల్కార్ విజయానంద్ కు జోన్ 12 నుండి 2024 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు“ జాతీయ ఉత్తమ %జీజ×% అలుమ్ని క్లబ్ సభ్యుడిగా విన్నర్ అవార్డు “ దక్కింది.జాతీయ చైర్మన్ అంబలగన్, అందచేశారు.2024 రీజియన్, జోన్ స్థాయిలోనూ విజయానంద్ కు విన్నర్ అవార్డులు దక్కాయి, జాతీయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది అని విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. అవార్డు రావడానికి తను చేసిన కార్యక్రమాలకు సహకారం అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమం లో జాతీయ అధికారులు వినయ్ మెహత, మనోజ్ టక్కర్, జోన్ 12 చైర్మన్ జి వి ఎన్ రాజు, జోన్ అధికారులు నవీన్ చవల్ల, డి వి ఎస్ పి గుప్త, విశాఖ, శీతల్, శ్రీచందన ,పూర్వ అధ్యక్షులు హరిదర్శన్ సలికే,సమీర్గా, వేముల చంద్రశేఖర్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# భారత జాతి గర్వించే ఆర్థిక వృక్షం మన్మోహన్ సింగ్..



నిజామాబాద్( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27:మన్మోహన్ సింగ్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి నివాళులు అర్పించారు దేశ ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు డాక్టర్: మన్మోహన్ సింగ్ గారు నిన్నటి రోజు తుది శ్వాస విడిచిన సందర్భంగా ఈరోజు బాల్కొండ నియోజకవర్గం మానాల గ్రామంలో మండల అధ్యక్షులు జలపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి గారు పాల్గొని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ఆర్థిక రంగంలో ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలిపిన మన్మోహన్ సింగ్ మరణం తీరనిలోటని, అదేవిధంగా పార్టీ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ రథసారథిగా పార్టీ కోసం, అదేవిధంగా ప్రధానిగా దేశ ప్రజలకు హక్కులు కల్పించడంలో మన్మోహన్ సింగ్ గారి ఆలోచన చిత్తశుద్ధి ఎన్నటికీ మరువలేనివని, ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చి దేశ ప్రజలు ప్రతి ఒక్క విషయాన్ని తెలుసుకునే స్వేచ్ఛను హక్కును కల్పించిన మహోన్నత వ్యక్తి అని, గ్రామీణ ప్రాంతాల్లో కూలి దొరకని రోజుల్లో 100 రోజులు ఉపాధి హామీ పనిని తీసుకువచ్చి కూలిని అందించిన వ్యక్తి అని, అదేవిధంగా అమెరికాతో అను ఒప్పందం గాని మరిముఖ్యంగా చిన్న భిన్నంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ఒక సరైన మార్గంలో పెట్టి ప్రతి ఒక్క భారతీయుడు తలెత్తుకునే విధంగా చేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన 10 సంవత్సరాల ప్రధాని కాలంలో రూపాయి విలువను ఏ మాత్రం తగ్గకుండా చూశారని దేశ చరిత్రలో మన్మోహన్ సింగ్ కంటే ముందు మన్మోహన్ సింగ్ తర్వాత అని చెప్పుకునే విధంగా చేశారని, మౌనంగా ఉంటూనే దేశ ప్రజల అభివృద్ధి కొరకు దేశ అభివృద్ధి కొరకు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని మానాల మోహన్ రెడ్డి కొనియాడారు. గిరిజనుల పక్షాన నిలిచి వారికి పోడు భూముల పట్టాలు అందించిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు ఎన్నటికి మరువలేనివని దేశం ఒక మంచి ఆర్థికవేత్తను, సలహాదారున్ని, మంచి మనిషిని కోల్పోయిందని మన్మోహన్ సింగ్ ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటూ మానాల మోహన్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మానాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్,మోహన్,రవీందర్,హరిదాసు,రాజు నాయక్, గురుదాస్,గజంలల్,బంకట్లల్,భూమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి వివాహిత అదృశ్యం...

**- పిల్లలు అత్త నిద్రిస్తున్న సమయంలో పరారి**



తెలంగాణ పత్రిక ప్రతినిధి.28 మహబూబ్నగర్ జిల్లా. నవాబుపేట మండలం. అర్ధరాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో పిల్లలు అత్త గాడ నిద్రలో ఉండగా వివాహిత అనుమానాస్పదంగా వెళ్లిపోయిన ఘటన నవాబుపేట మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. రుద్రారం గ్రామానికి చెందిన ఈసురి సత్యనారాయణ ముదిరాజ్ వయస్సు 45 సంవత్సరాలు, భార్య ఈసురి అనిత అలియాస్ దీపిక. వయసు 22 సంవత్సరాలు, వృత్తి గృహిణి మొన్న తేదీ 26 బుధవారం రోజు రాత్రి దాదాపు 11 గంటల సమయంలో ఇద్దరు పిల్లలు అత్త వెంకటమ్మ నిద్రిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వెళ్లిపోయిందని పిల్లలు లేచి చూడగా తల్లి లేదని ఏడుస్తుండగా అత్త వెంకటమ్మ లేచి చూడగా కాసేపు వేచి చూసి శబరి దర్శనానికి వెళ్లిన భర్త సత్యనారాయణకు ఫోన్ చేసి విషయం చెప్పింది. విషయం తెలుసుకున్న భర్త సత్యనారాయణ నిన్న ఉదయం 8 గంటల సమయంలో వచ్చి చుట్టుపక్కల బంధువులకు సమాచారం ఇచ్చి గాలించగా ఆచూకీ తెలియకపోవడంతో నవాబుపేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అంత్యక్రియలకు గ్రామ నాయకుడి ఆర్థిక సహాయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి 27 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట తీగలపల్లి గ్రామానికి చెందిన సాకలి. బాలకృష్ణమ్మ. అనారోగ్య కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న నెతికోపుల అషన్న వారి కుటుంబం పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి దహన సంస్కారాల నిమిత్తం 4000 రూపాయలను అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరం

**- మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 27, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జనార్దన్ న్యాంతాబాద్మాట్లాడుతూ మాజీ ప్రధాని, డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం అత్యంత బాధాకరం. ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడు, భారత దేశ ఆర్థికశిల్పి మన మన్మోహన్ సింగ్ జీ. ఆయన మరణం దేశానికి తీరని లోటు. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి సింగ్ జీ అందించిన సేవలు అమూల్యం. మన్మోహన్ గారి సారథ్యంలో మన దేశం అత్యధిక వృద్ధి రేటు సాధించి, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో సింగ్ జీ సంస్కరణలు కీలకం. ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ గారిది.డాక్టర్ సింగ్ హక్కుల ఆధారిత విప్లవం భారత రాజకీయాల్లో సరికొత్త శకాన్ని సృష్టించింది. సమాచార హక్కు చట్టం మన దేశ పౌరుల హక్కులను కాపాడితే, ఉపాధి హామీ పథకం నిరుపేదల జీవితాలకు మార్గదర్శి అయ్యింది. ఆ మహనీయుడి సంస్కరణలు, సాధించిన విజయాలు మన దేశ ప్రతి పౌరుడికి ఆదర్శం

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27: దేశ ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నిన్నటి రోజు తుది శ్వాస విడిచిన సందర్భంగా ఈరోజు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశానికి ఏనలేని సేవలు చేశారని, ముఖ్యంగా దేశాన్ని ఆర్థిక రంగంలో ముందుకు నడిపి ఆర్థిక వ్యవస్థను బలోపితం చేసి ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన వ్యక్తి అని, మన్మోహన్ సింగ్ సేవలు ఎన్నటికీ మరువలేనివని ఆయన అన్నారు. పేద కుటుంబంలో పుట్టి దేశానికి ప్రధానిగా సేవలు అందించిన ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆర్థిక శాస్త్రంలో ఉపాధ్యాయునిగా విద్యను బోధించి దేశ ఆర్థిక మంత్రి దాకా ఎదిగి దేశ ఆర్థిక వ్యవస్థను సరైన మార్గంలో నిలిపిన మహోన్నత వ్యక్తి అని, మన్మోహన్ సేవలు దేశ ప్రజలకు ఆయన అందించిన హక్కులు ఎన్నటికీ మరువలేవని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణురాజ్, సేవాదళ్ సంతోష్, ఓబీసీ రాజ నరేందర్ గౌడ్, ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, మాజీ మేయర్ ఆకుల సుజాత,లవంగ ప్రమోద్, సంఘం సాయిలు, ఆకుల మహేందర్, దాత్రిక భాస్కర్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సాయికిరణ్, నరేంద్ర సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక' ఎన్నికలు అప్పుడే నిర్వహించాలి: ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధిడిసెంబర్ 27 కాంగ్రెస్ ప్రభుత్వంబీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్లో శుక్రవారం ఆమె బీసీ సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్లో పేర్కొన్నారని గుర్తు చేశారు. రిజర్వేషన్లు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరాపార్క్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ సభను నిర్వహిస్తామని పేర్కొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు

**- టైగర్ పురం సంతోష్ కుమార్**



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 27:హైద్రాబాద్ ఉప్పల్,డిసెంబర్ 27:పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున హైద్రాబాద్ మహనగరంలోని ఉప్పల్ సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్టు ప్రధాన కార్యాలయంలో భారత దేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్,పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ గౌరవ సలహాదారు,నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్,అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్,జాతీయ గౌరవ అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్,జూకంటి లక్ష్మి,లక్కీరెడ్డి నరసింహారెడ్డి,రెంటాల కరుణ కుమార్, చందలూరు రాంకుమార్,సత్తిరాజు మల్లికార్జున రావు,ముత్యాల బాలకృష్ణ,మహ్మద్ గఫూర్,బ్రహ్మచారి,చిరుమర్తి సైదులు,షేక్ జాని,రాజుగౌడ్,ఆవుల రాంబాబు,మామిడి అంజయ్య గౌడ్,భాషమల్ల సంతోష్ కుమార్ రామగిరి కార్తీక్,గిరే సుదం,అజమ్,హైమద్,కర్ర హరీష్,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పత్తికి అందిస్తున్న కనీస మద్దతు ధరతో రైతులు లబ్ధి పొందాలి

**- జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.డి.షాబొద్దిన్**

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వం కనీస మద్దతు ధరతో పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఒక ప్రకటనలో ఎం.డి.షాబొద్దిన్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో జిన్నింగ్ మిల్లులలో ఏర్పాటు చేసిన సి.సి.ఐ. కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, ఈ సంవత్సరం ఈ నెల 27వ తేదీ వరకు 1 లక్ష 6 వేల 420 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. వాతావరణ మార్పులు, ఇతర కారణాల వలన పత్తి స్థితి మారిందని, నవంబర్ 2వ వారంలో ఎం.ఈ.సి.హెచ్. పద్ధతిలో కొనుగోలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చెన్నూర్, లక్షెట్టిపేట కేంద్రాలలో పత్తి కొనుగోలు అధికారి డి. కె. నాయక్, కిరణ్ దేశ్ ముఖ్ ఆధ్వర్యంలో జనవరి 1, 2025 నుండి ఎం.ఈ.సి.హెచ్. పద్ధతిలో పత్తి కొనుగోలు జరుగుతుందని, బెల్లంపల్లి పరిధిలో ఇప్పటికే కొనుగోలు కొనసాగుతుందని తెలిపారు. 8 శాతం తేమ ఉంటే క్వింటాల్ కు 7 వేల 421 రూపాయలు, 9 శాతం ఉంటే 7 వేల 346 రూపాయలు, 10 శాతం ఉంటే 7 వేల 272 రూపాయలు, 11 శాతం ఉంటే 7 వేల 198 రూపాయలు, 12 శాతం ఉంటే 7 వేల 124 రూపాయలు మద్దతు ధర అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ పత్తి పంటను ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు






తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధితెలంగాణ పత్రిక డిసెంబర్ 27 తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రోజున మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ శ్రద్ధాంజలి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద బోయిన అజయ్,తుంగతుర్తి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు కిషన్ రావు, తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మిట్ట గడుపుల అనూక్, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు కూరుకుప్పల నరేష్, యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి నవీన్, తుంగతుర్తి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకురి రమేష్, యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు బొంకూర్ రంజిత్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండగడుపుల నవీన్, సింగిల్ విండో డైరెక్టర్ యాకన్న, బత్తుల జలంధర్, బొంకూరి వెంకన్న, అనిల్.తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక) పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మ శబరీ గార్డెన్ నందు నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేయర్ అమర్ సింగ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఒక్కరికి ఆ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షలు నిండుగా ఉండాలని,ఆ అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నానని ఈ సందర్భంగా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రసాన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,ఇతర నాయకులు అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 13వ వార్షికోత్సవం

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 13వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో పరిమళించిన మానవత్వపు త్రోవలో (స్పందించే సేవా హృదయాలు)పేరిట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు మద్దుకూరి సాయిబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కావున ప్రతి ఒక్కరు కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరి సహకారం ప్రోత్సాహం ఆదరణతోనే 13 ఏండ్లు పూర్తి చేసుకోని 14 సంవత్సరంలోకి అడుగుపెట్టింది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు





## -దేశ ఆర్థిక సంస్కరణ రూపశిల్పిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తి

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ)సూర్యాపేట జిల్లా కమిటీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న పంజాబ్ రాష్ట్రంలో జన్మించి 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టి 5 సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించి 33 ఏళ్ళ పాటు రాజ్యసభ సభ్యునిగా కొనసాగి1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లోఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక సంస్కరణ రూపశిల్పిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మహెూన్నత వ్యక్తి 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పదేళ్ల సేవలందించిన నవ భారత నిర్మాతఆధార్ కార్డుల జారీ, ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం చేసిన దార్శనికుడు చరిత్రలో మన్మోహన్ సింగ్ స్థానం గొప్పది మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని దేశం గర్వించదగిన మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త డా.మన్మోహన్ సింగ్ కి తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ (టీజేఏ)సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు అశ్రునివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టీజేఏసూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు నవాబ్ జానీ, కొల్లోజు నాగేంద్రా చారి బయ్యారపు రవీంద్ర నందిగామ నాగేందర్ కొత్తపల్లి మధుసూదన్ గొట్టే వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ మాజీ ప్రధాని డా. మన్మోహన్సింగ్సేవలుఅనిర్వచనీయం

## -మున్సిపల్ కార్యాలయము లో నివాళులు
## -చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



గిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక): స్వర్గీయ మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ సేవలు అనిర్వచనీయం చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు. మున్సిపల్ కార్యాలయము లో స్వర్గీయ మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఒక ప్రొఫేసర్, ఒక ఆర్థిక వేత్త, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్, దేశ ఆర్థిక శాఖా మంత్రి మరియు అత్యదిక కాలము దేశ ప్రధానిగా సేవలు అందించారని, ఆర్థిక మాంద్య సమయములలో అన్ని దేశాలు ఇబ్బందులు పడిన సందర్భాలలో దేశ ప్రతిష్ట నిలబెట్టారని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వార్డు కౌన్సిలర్లు మరియు నాయకులూ మరియు కార్యాలయ సిబ్బందితో నివాళులు అర్పించి, మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్స్ దుర్గయ్య, దాసరి లావణ్య-ప్రవీణ్, కూతురు పద్మ, క్యా దాసు నవీన్, అల్లే సాగర్, శ్రీలత- రామ్మోహన్, చుక్క నవీన్, లత-జగన్, శరాబన్, మేక పద్మావతి-పవన్, ముసుకు నారాయణరెడ్డి, పంబల రాము, బాలే శంకర్, కుతురు రాజేశ్, నక్క జీవన్, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పాల్గోన్నారు.

# ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్

## -మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు.
## -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక): ఇందిరా భవన్లో మన్మోహన్ సింగ్ కు ఘనంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి..నివాళులు అర్పించినారు. భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. భారత దేశ ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్, ఆయన మృతి దేశానికి తీరని లోటు అన్నారు. ఆర్థిక మాంద్యం నుండి భారత దేశాన్ని కాపాడేందుకు ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడి లో పెట్టడం తో పాటు, ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పారదర్శక పాలన సాగించారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి, గ్రామీణ నిరుపేదలకు పని కల్పించి, వారి ఉపాధికి భరోసా కల్పించారన్నారు. అవినీతి పాలన అంతం చేసేందుకు, పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టాన్ని అమలు చేసి, సామాన్యుల చేతికి సమాచార హక్కును చేరువ చేసి, అధికారుల్లో జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి చేశారన్నారు. మన్మోహన్ సింగ్ పాలన కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. నిరుపేదల ఆకలి తీర్చి, ఆహార భద్రత కల్పించేందుకు ఆహార భద్రత చట్టం అమలు చేశారన్నారు. మన్మోహన్ సింగ్ మృతి తో దేశం గొప్ప ఆర్థిక వెత్తను కోల్పోయిందన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 27)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు మాజీ ప్రధాని ఆర్థిక వేత్త శ్రీ మన్మోహన్ సింగ్, అనారోగ్యం తో మృతి చెందాగా ఈ రోజు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనిల్ కుమార్, ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలో నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,సింగిలి విండో చైర్మన్ వెంకట రామ రావు,సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్,మార్కెట్ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు పులి లక్ష్మిపతి గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనుకయ్య,మాజీ ఎంపీటీసీ లు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, సంబ లచయ్య, పిట్టల రమేష్, కాంగ్రెస్ మరియు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుపుల మహేష్, పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి,కొలుపుల ప్రవీణ్,వెంకట్ రెడ్డి, దయ్యాల రాజశేఖర్, గడ్డి కమలాకర్,అమ్మిగల్ల గోపాల్ , ముదం శ్రీనివాస్ , రఫీ,బేతి సుధాకర్, మహేందర్,బాబు, శ్రీకాంత్ చారి, లక్ష్మరెడ్డి, మ్యాన కరుణాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి



వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 27ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమార్ వర్మ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిమల్ల దేవ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశానికి ఎన్నో సేవలు అందించారు వారి రాజకీయ జీవితం 1971లో వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఆర్థిక సలహాదారుడుగా ఆయన రాజకీయ ప్రయాణం ప్రారంభమైంది. 1991 నుండి 1996 వరకు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలు గణనీయంగా అభివృద్ధి చేశాయి 2004లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయం సాధించగా. సోనియా గాంధీ వారికి ప్రధానిగా నామినేట్ చేశారు. ఆయన ప్రభుత్వ హయాంలో 7.7 శాతం సగటు ఆర్థిక వృద్ధి సాధించి పేదరికం తగ్గింపులు కీలక పాత్ర పోషించారు. 2004 నుండి 2014 వరకు భారత ప్రధానిగా వ్యవహరించారు. భారత ఆర్థిక వ్యవస్థలో ఆయన తెచ్చిన విప్లవాత్మక మార్పులు. ఆయనను ప్రత్యేక స్థానంలో నిలిపాయి వారి ఆత్మకు శాంతి కలగాలని. మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాసం రమేష్ గుండారపు సత్యం కోకిల మల్లికార్జున్ తాటి వెంకటేశ్వర్లు చెన్నం నరేష్ యాసం మహేష్ రొయ్యల రాజు తోకల అంజి గౌతమ్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరానికి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ జిల్కార్ విజయానంద్ కు జాతీయ అవార్డు కైవసం చేసుకున్నాడు.







నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27:26-27 హైదరాబాద్ నొవోటల్ హెచ్ ఐ సి సి లో జరిగిన జూనియర్‌ఛాంబర్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్‌జాతీయసదస్సులోజరిగినఅవార్డ్స్ ఫంక్షన్ లో 29 జోన్లు పాల్గొన్నాయి..నగరానికి చెందిన జిల్కార్ విజయానంద్ కు జోన్ 12 నుండి 2024 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు " జాతీయ ఉత్తమ %జీజ×% అలుమ్ని క్లబ్ సభ్యుడిగా విన్నర్ అవార్డు " దక్కింది.జాతీయ చైర్మన్ అంబలగన్, అందచేశారు.2024 రీజియన్, జోన్ స్థాయిలోనూ విజయానంద్ కు విన్నర్ అవార్డులు దక్కాయి, జాతీయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది అని విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. అవార్డు రావడానికి తను చేసిన కార్యక్రమాలకు సహకారం అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమం లో జాతీయ అధికారులు వినయ్ మెహత, మనోజ్ టక్కర్, జోన్ 12 చైర్మన్ జి వి ఎన్ రాజు, జోన్ అధికారులు నవీన్ చవల్ల, డి వి ఎస్ పి గుప్త, విశాఖ, శీతల్, శ్రీచందన ,పూర్వ అధ్యక్షులు హరిదర్షన్ సలికే,సమీర్షా, వేముల చంద్రశేఖర్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకులు



డిసెంబర్ 27 ( తెలంగాణ పత్రిక) చేగుంట : చేగుంట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ శుక్రవారం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలోకాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, ముజామిల్,దుబ్బాక యూవజనా ఉపాధ్యక్షులు బోలా ప్రశాంత్, మండలం యూత్ ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి లో జిపి సిబ్బంది టోకెన్ సమ్మె..

## -పలు సంఘాల మద్దతు-డిమాండ్స్ పరిష్కరించాలి.




(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 27: జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ..తెలంగాణ జిపి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఇనుగుర్తి పెద్ద బస్టాండ్ వద్ద జిపి సిబ్బంది శుక్రవారం టోకెన్ సమ్మె చేపట్టారు.ఇనుగుర్తి పట్టణ సిబ్బందితో పాటు వివిధ గ్రామాల కార్మికుల రెండు రోజుల ఆందోళన కు సిఐటియు,ఎఐటియు,టియుసిఐ, ఐఎఫ్ టియు సంఘాల నాయకులు జల్ల జయరాజ్ ఎస్కే అమీర్ సోమరపు ఎల్లయ్య తదితరులు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిపి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు. సిబ్బంది నాయకులు బోళ్ల మాట్లాడుతూ ఇనుగుర్తి తో పాటు ఆయా గ్రామాల ప్రజలుమకుసహకరించాలనికోరారు.సమ్మెలోబోళ్ళరాములు,గోపందాస్,ఎల్లయ్య,బూరయ్యాకలక్ష్మి,బిక్షం,ఎల్లమ్మ,గుజ్జునూరియాకమ్మ,యాకయ్య,ఉపేంద్ర,ప్రసాద్, ఎల్లయ్య,తమ్మడపల్లి సుగుణ,ఎర్రం పార్వతమ్మ, ఇసంపెల్లి సోమక్క,మంగళపల్లి ఇద్దమ్మ,బూర ఎల్లమ్మ,లింగాడపు దర్గయ్య,పి బిక్షం, వసంతరావు, రాము తండా జరుపుల చంద్రు, అయ్యగారి పల్లి తమ్మడపల్లి నాగయ్య గుజ్జునూరి ఎల్లమ్మ చీన్య తండా గుగులోతు రాము ఉన్నారు.

# మన్మోహన్ అస్తమయం దేశానికి తీరని లోటు.

## -కాంగ్రెస్ నేతలు-పిఎసిఎస్,ఎఎంసి డైరెక్టర్లు.




(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 27: ఆర్థిక సంస్కరణల రూపశిల్పి,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం దేశానికి తీరని లోటని కాంగ్రెస్ జిల్లా నేతలు బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య యాదవ్,పిఎసిఎస్,ఎఎంసి డైరెక్టర్లు కొట్టం మహేందర్ రెడ్డి,కొట్టం రాము అన్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి శుక్రవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివి మంత్రివర్గంలో మంత్రిగా,పదేళ్లు ప్రధానిగా దేశ ఆర్థిక స్థితిని చక్కదిద్ది ప్రగతి పథంలోనడిపించారనికొనియాడారు.కార్యక్రమంలో నాయకులు గంజి రాజేందర్ రెడ్డి,గుజ్జునూరి బాబురావు,వల్లంల మురళి,గండు అజయ్,మహంకాళి రాము,మీటు నాయక్, కుంచాల రమేష్,వల్లపు రాములు,రామగిరి యాదగిరి,నాగెల్లి సుధీర్,గంజి తిరుపతిరెడ్డి, నద్దు నూరి ప్రశాంత్,ఉత్తెపు శ్రీను,పప్పుల అంజి తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కు ప్రజలు సహకరించాలి

## -గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.-ఎస్సై కే. శ్వేత

భీమారం డిసెంబర్27(తెలంగాణ పత్రిక):భీమారం మండల కేంద్రం లో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎస్సై కె. శ్వేత ఆధ్వర్యంలో సీసీ కెమెరాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల కీలకం అని గ్రామంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. తద్వారా నేరాల నియంత్రణలో,శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అలాంటి సీసీ కెమెరాలను ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

# దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది..

## -టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

**నంగునూరు, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం ప్రసిద్ధి చెందిన ఆర్థికవేత్తను కోల్పోయిందని టి పి సి సి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూపీఏ హయాంలో మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరక ప్రధానిగా, 33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా దేశ ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు, సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం, అమెరికాతో అణు ఒప్పందం, చంద్రయాన్, మంగళ్ యాన్, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఆధార్ కార్డుల జారీ వంటివి మన్మోహన్ హయాంలో అమలు అయ్యాయని చెప్పారు. అతి సాధారణ కుటుంబంలో పుట్టి కిరోసిన్ దీపాల వెలుగులో చదువుకున్న మన్మోహన్ సింగ్ దేశ అత్యున్నత స్థానానికి ఎదిగారని తెలిపారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక మన్మోహన్ సింగ్ ను ఆర్థిక మంత్రిగా తన కేబినెట్ లోకి తీసుకున్నారని అన్నారు. దేశం అప్పులన్నీ తీర్చి, ఆర్థిక రథాన్ని పరుగులు పెట్టించారని తెలిపారు. దీంతో మన్మోహన్ సింగ్ పేరు దేశ వ్యాప్తంగా మారు మోగిపోయిందని అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక చిదంబరంతో కలిసి ఆర్థిక రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతులు అయ్యారని అన్నారు. ప్రజల జీవన పరిస్థితులు మార్చేందుకు మన్మోహన్ విస్తృత చర్యలు చేపట్టారని తెలిపారు. ఆయన జ్ఞానం, అణకువ ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ ఆదర్శనీయమేనన్నారు. "అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చి అందరూ గౌరవించే ఆర్థిక వేత్తగా ఎదిగి ఆర్థిక మంత్రిగా, ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల అమలులో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజనీతిజ్ఞుడు, వినయం, జ్ఞానం మూర్తీభవించిన సంస్కర్త, నవభారత నిర్మాత, విలువలకు, సమగ్రతకు పట్టం కట్టే నిర్ణయాల్లో మానవీయ విలువలకు ప్రాధాన్యం ఇచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని చెప్పారు.



చరిత్రలో గొప్ప స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన చేసిన ఆర్థిక సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం 1987లో పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించిందని చెప్పారు. అనారోగ్య కారణాలతో క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. ఇలాంటి గొప్ప నాయకున్ని దేశం కోల్పోవడం బాధాకరం..దేశానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### మాజీ సర్పంచ్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు



**మంగపేట,డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)** మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికే దిగ్భ్రాంతి కలిగిం చిందని భారతదేశాన్ని ఉన్నత స్థాయికి చేర్చిన మహొన్నత వ్యక్తి ప్రధానిగా దేశానికి వెలకట్టలేని సేవాలందిచారు. విజ్ఞానం వినయం నిబద్దతకు ప్రతీక మన్మోహన్ సింగ్ ఒక లెజెండ్ దేశం గొప్ప నేతను కోల్పోయిందని రెండు సార్లు దేశ ప్రధానిగా అతి ఉన్నతమైన పదవి ని అలంకరించి గొప్ప ఆర్థిక నైపుణ్యం కలిగిన ప్రధానిగా సేవాలాందిచారు ఆయన మృతి దేశానికి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### - స్పష్టం చేసిన గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు
### - పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద ఘనంగా నివాళులు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):** దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో వున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడుగా తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపు భూమిరెడ్డి, గాడిపల్లి భాస్కర్ తదితరులు పేర్కొన్నారు. పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డని కొనియాడారు. మన్మోహన్ సింగ్ మరణం సందర్భంగా శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్క్ వద్ద నివాళులు అర్పించిన అనంతరం కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ సేవలను కొనియాడారు. భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఉద్యమాన్ని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భమని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు వారు అందించిన మద్దతును, చేసిన విశేష కృషిని, తెలంగాణ సమాజం ఎల్లవేళలా గుర్తుంచుకుంటుందని అన్నారు. మిత భాషిగా, అత్యంత సౌమ్యుడుగా, జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా, నేటి రాజకీయ నాయకులకు ఓ రోల్ మోడల్ గా ఉన్న భారత ప్రధానిగా, దేశ ఆర్థిక మంత్రిగా, ఆర్బీఐ గవర్నర్ గా ఆర్థిక వేత్తగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు ఎంతో గొప్పవి



అన్నారు. ప్రధాని అనేక ఓడు దొడుగుల పరిస్థితులను ఎదుర్కొంటూ వాటిని అదిగమించి సమర్థవంతంగా పనిచేశారు. ఆయన కృషిని సమకాలీన చరిత్ర గుర్తుపెట్టు కుంటుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ప్రజలకు పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారని, ఆర్టిఐ, యుఎస్ తో న్యూక్లియర్ డీల్, విద్యా హక్కు చట్టం, జాతీయ ఆహార భద్రత చట్టం, నేషనల్ హెల్త్ మిషన్, ఆర్థిక జిడిపి, పటిష్ట విదేశాంగ విధానాలతో ఆయన బలహీన ప్రధాని కాదని నిరూపించుకున్నాని, మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటని శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ చంద్రబోస్, నక్క రాములుగౌడ్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నక్క రేగొండ, లక్ష్మారెడ్డి, అజ్గర్, కర్ణాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణానికి 25 వేల రూపాయల విరాళం

### -గొప్ప మనసు చాటుకున్న ప్రముఖ ఎన్ఆర్ఐ బొడ్డు పురుషోత్తం రెడ్డి

**యాచారం డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-** అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణానికి 25 వేల రూపాయల విరాళం అందజేసి ప్రముఖ ఎన్ఆర్ఐ బొడ్డు పురుషోత్తం రెడ్డి తన గొప్ప మనసును చాటుకున్నారు. యాచారం మండలం మాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే బాబు జగ్జీవన్ రామ్,అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి ప్రముఖ ఎన్ఆర్ఐ బొడ్డు పురుషోత్తం రెడ్డి హైదారాబాదులోని తన నివాసంలో శుక్రవారం అంబేద్కర్ కమిటీ సభ్యులకి 25 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బొడ్డు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అంబేద్కర్ ఆ స్థాయికి ఎదగడం కోసం ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారో వాటిని భావితరాలకు తెలియచేసే బాధ్యత తీసుకోని ఆయన బాటలో నడవడానికి కృషి చేయాలన్నారు. విగ్రహ ఏర్పాటులో తనను కూడా భాగస్వామ్యుడిని



చేసినందుకు సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం విగ్రహం ఏర్పాటు చేయడం కోసం కష్టపడుతున్న కమిటీ సభ్యులను అభినదించారు. విగ్రహ నిర్మాణానికి సహకారం కావాలని కోరగానే వెంటనే స్పందించి ఆర్థిక సహకారాలు అందించిన బొడ్డు పురుషోత్తం రెడ్డి కి అంబేద్కర్ నిర్మాణ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మంద లింగం,ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య,అంబేద్కర్ కమిటీ సభ్యులు చిన్నోళ్ల యాదయ్య,చిన్నోళ్ల జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు





**మందమర్రి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-** దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో మన్మోహన్ సింగ్ మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ, దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని తెలిపారు. ఆయన మరణానికి సంతాపంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించిందని, పట్టణంలోని వాణిజ్య, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయన్నారు. మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక వాణిజ్య, ఆర్థిక శాఖల మంత్రిగా, ఆర్థిక సలహాదారుడిగా పని చేశారన్నారు. దేశం ఆర్థిక సంక్షేమంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడని, రెండు సార్లు దేశానికి ప్రధానమంత్రిగా చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కుతుందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సొత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, నెరువట్ల శ్రీనివాస్,మంకు రమేష్, కడారి జీవన్ కుమార్, ఎండి ఆఫీస్, ఎండి సుకూర్, రాచర్ల రవికుమార్, ఆంజనేయులు, సాగర్, శ్రీనివాస్, కడలి శ్రీనివాస్,జమల్పూరి నర్సోజి, మాయా తిరుపతి, సొత్కు ఉదయ్, రాయబారపు కిరణ్, వడ్లకొండ రంజిత్ గౌడ్,ఎర్ర రాజు, నామిని ముత్తయ్య, దుర్గం ప్రభాకర్, రమేష్, ఏటూరి సత్యనారాయణ, నార్లాపూర్ వెంకటేష్, డాక్టర్ లింగన్న, కొమురయ్య, కనకయ్య, ఎండి జావిద్ ఖాన్, ఎండి షరీఫ్, శ్రీనివాస్, సామ్యూల్, నల్లుల శంకర్, చంద్రకాంత్, మూడారపు శేఖర్, రాజేశం, లింగయ్య లు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**కొండపాక, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):** భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పైన అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమీషాను వెంటనే మంత్రివర్గం నుంచి భర్తఫ్ చేయాలని అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొండపాక మండలం వెలికట్ట చౌరస్తా వద్ద అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్లో అవమానిస్తూ మాట్లాడిన అమిత్ షాను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు అమీత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. బీజేపీ , ఆర్ఎస్ఎస్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకించే వాళ్లని ఆ మహనీయుడిని బీజేపీ ఏనాడు గౌరవించలేదని అన్నారు. దళితుల గిరిజనుల సమస్యలు ఏ రోజు కూడా వారికి పట్టలేదని విమర్శించారు.

మహిళల మీద దేశంలో విపరీతంగా హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, దళితులు గిరిజనులపై దాడులు జరుగుతున్నాయని



ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలకు అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని మరో పక్క అమీత్ షా మాటలను ప్రధానమంత్రి మోడీ సమర్థించడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బర్మ కొమురయ్య, పల్లె శ్రీనివాస్ జలగామ ప్రభాకర్ రైతు సంఘం మండల కార్యదర్శి మూడోజు కనకాచారి నాయకులు వేముల ఎల్లయ్య,పెరక మల్లేశం, ఎల్తూరి కిష్టయ్య, పరశు రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె

**నంగునూరు, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం టోకెన్ సమ్మె చేపట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సి ఐ టి యు అనుబంధ జేఏసీ ఆధ్వర్యంలో రెండు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు సరిపడా వేతనాలు ఇవ్వడంలేదని, తమకు ఉద్యోగ భద్రత కూడా లేదని, మల్టీపర్పస్ పేరిట కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కేటగిరీ వారిగా వేతనాలు పెంచాలని, పెండింగ్ జీతాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మొదటి రోజు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట



సమ్మెను చేపట్టడం జరిగిందని, రెండో రోజు శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం తమ సమస్యల్ని పరిష్కరించకపోతే జనవరి 4వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల ఉపాధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి కనకయ్య, బాలయ్య, లక్ష్మి, కనకవ్వ, కళవ్వ, పర్శరాములు, కనకయ్య, యాదవ్వ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

### - గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య

**కొండపాక, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):** గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ టోకెన్ సమ్మె పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కొండపాక మండల కమిటీ ఆధ్వర్యంలో వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మా కొమురయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కార్మికులందరిని పర్మనెంట్ చేసి వారి వారి అకౌంట్లో ప్రభుత్వ గ్రాంట్ తో అకౌంట్లో వేతనాలు వేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పనిచేస్తున్న కార్మికులందరికీ ఒకే రకమైన పద్ధతిన



పని కొనసాగించాలని అన్నారు. తారతమ్యాలు లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యల పరిష్కరించాలని 28న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, నాయకులు పెరిక మల్లేశం, యాదగిరి, పరుశరాములు, కిష్టయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 21వ రోజుకు చేరిన ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమ్మె..





**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా వారి డిమాండ్లు పరిష్కరించాలని ముఖ్యంగా రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 21 రోజులకు చేరాయి. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రతినిధి రాణి మేడం మాట్లాడుతూ మేమేమి గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని మాకు రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చిన అప్పటి పిసిసి అధ్యక్షులు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖం చాటేసారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 21 రోజుల నుండి చేపట్టిన సమ్మెకు అధికారులలో ప్రజా ప్రతినిధులలో చలనం లేదని విమర్శించారు. గత 19 సంవత్సరాలుగా 19600 వేతన%శీ%తో ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల%శీ% పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, 61 సంవత్సరం నిండిన ఉద్యోగులకు 30 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఏ అధ్యక్షులు కే రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ డి విజయ్ ప్రధాన కార్యదర్శి భూపేందర్ డివిజనల్ ప్రెసిడెంట్ ఎండి యూసుఫ్ అలీ వందలాదిగా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు ఉద్యోగిలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహా స్వామి టెంపుల్ అభివృద్ధికై విరాళం

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27:** చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్ అభివృద్ధికైసంతోష్ నారాయణ చింతల్, శ్రావణి పూనే వాస్తవ్యులు, దేవాలయం యొక్క అభివృద్ధి కార్యక్రమానికి 11111/- రూపాయలను విరాళంగా అందజేయడం జరిగింది వారికి వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీస్సులు. ఉంటాయని తెలిపారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



మందమర్రి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-పట్టణంలోని హరిహర దేవస్థానంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రముఖ అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించూ మహా పడిపూజ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన అన్నదాన పూజా కార్యక్రమంలో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి-స్రవంతి దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి రవి మాట్లాడుతూ, భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో సుఖంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. అంజనీ పుత్ర ఆధ్వర్యంలో ఎన్నో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్నదానం అనంతరం అన్నదాన ప్రభువును కీర్తిస్తూ అయ్యప్ప స్వాములు పేటైతుల్లి ఆడుతూ, అన్నదాన ప్రభువైన పిల్లి రవి, స్రవంతి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## దేశం గొప్ప నాయకున్ని కోల్పోయింది



మల్లాపూర్ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక)మండలంలోని వేంపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గస్తులైన మన భారత మాజీ ప్రధాని డాఎం మన్మోహన్ సింగ్ గారి, చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది..మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటు గొప్ప ఆర్థికవేత్తను కోల్పోవడం చాల బాధాకరమని యువజన కాంగ్రెస్ కోరుట్ల ఉపాధ్యక్షులు పోతు శేఖర్ గారు అన్నారుఈ కార్యక్రమంలో: ముఖ్యఅతిథిగా కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిట్టపల్లి జలపతి రెడ్డి, అరకల గంగారెడ్డి, ఇస్లావత్ శంకర్, కనుక లక్ష్మణ్, అకీస్, రాజేష్, రఘునందన్, నారాయణ తదితరులు పాల్గొన్నారులి

## మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి శ్రద్ధాంజలి ఘటించిన నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట డిసెంబర్ 27( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నల్లబెల్లి మండలం కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం ప్రకటించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు పురుషోత్తం సురేష్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్ మండలం ఉపాధ్యషులు కొమురి రెడ్డి మండలం కాంగ్రెస్ కార్యదర్శి మామిండ్ల కొమురయ్య నాయకులు పూల్ సింగ్ మా మిండ్ల రాజి రెడ్డి రుద్రగూడెం గ్రామ అధ్యక్షులు అజ్మీరా తిరుపతి కన్నా రావు పేట్ అధ్యక్షులు సంపత్ రెడ్డి నారక్కపేట గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి మాజీ ఉప సర్పంచ్ వడ్లురి రమేష్ బీసీ సెల్ మండలం వైస్ ప్రెసిడెంట్ వైనాలపవన్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

తుర్కయంజాల్ మున్సిపాలిటీ డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అంబేద్కర్ చౌరస్తాలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని మంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ కి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్,కౌన్సిలర్స్ కోసిక ఐలయ్య,కుంట గోపాల్ రెడ్డి,మర్రి మహేందర్ రెడ్డి,నారని శేఖర్ గౌడ్,సామ భీమ్ రెడ్డి,కొంతం వెంకట్ రెడ్డి,మేకల పాండు,లోహిత్ రెడ్డి,మేక రాము,శ్రీకాంత్, రమేష్,ఎరుకలి రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):-భారతదేశం ప్రధానిగా,ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక సంస్కరణలు చేపట్టిన నేతగా,ప్రపంచంలో మన్ననలు పొందిన నేతగా,దేశ ప్రజల మనసులో ప్రత్యేక స్థానాన్ని పొందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ఆధ్వర్యంలో,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ కప్పరి స్రవంతి చందు సమక్షంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలతో,నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గడ్డన్నారం మార్కెట్ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి,ఈసీ శేఖర్ గౌడ్ (మామ),మాజీ జెడ్పీటీసీ భూపల్ల మైపాల్,మార్కెట్ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్య,సింగిల్ విండో చైర్మన్ పాండురంగారెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు ఆకుల ఆనంద్,వైస్ చైర్మన్లు బర్ల మంగ జగదీశ్వర్,మార్కెట్ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్,కౌన్సిలర్లు నీళ్ల



భాను గౌడ్,నరాల విద్యాసాగర్,సీనియర్ నాయకులు మంకాల దాస్,చింతం బాలరాజ్,కర్రే శశిధరప్ప,మార్కెట్ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి- మంత్రి సీతక్క, డిసిసి అధ్యక్షులు శ్రీ కుచాడీ శ్రీహరి రావు

తెలంగాణ పత్రిక-నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్ 27:- శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్క మరియు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కుచాడీ శ్రీ హరి రావు మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ గారికి సంతాపం తెలియజేయ డం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మరియు డిసిసి అధ్యక్షులు శ్రీకుచాడీ శ్రీ హరి రావు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారి సేవలు మరువలేనివని కొనియాడారు.డా. మన్మోహన్ సింగ్ కుటుం బాన్ని కలవరపరిచిన ఈ విషాద సమయంలో మనస్ఫూర్తిగా సానుభూతి తెలుపుతున్నాము. వారి కుటుంబానికి ఈ కష్టం నుండి బయటపడే శక్తి, ధైర్యం ఆ దేవుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో



సోషల్ మీడియా కన్వీనర్ సామ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆత్రంసక్కు, నల్లుర్తి శ్రీనివాస్ పలువురు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మశాంతికి ఉస్మానియా మస్జిదులో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లింలు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 27సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ఉస్మానియా మస్జిద్ లో శుక్రవారం మధ్యాహ్నం ఉస్మానియా మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు,డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ ఆత్మ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక సంస్కరణల కర్తగా, కేంద్రఆర్థిక శాఖ మంత్రిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా, ఆర్బిఐ గవర్నర్ గా, అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశ 13వ యూపీఏ ప్రధానిగా 10 సంవత్సరాలు అవిశ్రాంతంగా పరిపాలించిన పద్మ విభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ కాలంలో ఆధార్, ఉపాధి హామీ, ఆర్.టి.ఐ చట్టం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన గొప్ప పరిపాలన దక్షుడు అన్నారు. మన్మోహన్ సింగ్ లేని లోటు భారతదేశానికి తీరని లోటు అన్నారు.డా.మన్మోహన్ సింగ్ సింగ్ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ షేక్ సైదా, షేక్ జానీపాషా మాక్సూద్ మౌలానా మదార్ సాబ్, గాలిబ్ సాబ్, ఇబ్రహీం,సోహెల్, ఇమ్రాన్, నసీరుద్దీన్, జావీద్ ,మజీద్, రజా అలీ(బాబా),సిరాజ్, షారుఖ్ ,మీరా, జలీల్ ,జానీమియా, మంజూర్, అహ్మద్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ ఆత్మ శాంతి కోసం క్రొవ్వొత్తుల ర్యాలీ

కొండపాక, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక): కొండపాక మండలం లోని వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం సాయంత్రం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందున ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తు ర్యాలీ నిర్వహించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని, మేధావిని, ఆర్థికవేత్తను కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ భౌతికంగా దూరమైనా ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా ముందుచూపుతో గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు. 2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని, యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు. కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు. ఆయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికిహొమేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక రాజనీతిజ్ఞుడు, పండితుడు, మౌన ముని, మేధావి, ఆర్థికవేత్త, దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ,



వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోయ్యడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, కొండపాక మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున మాదిగ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, మండల యువజన మాజీ మాజీ అధ్యక్షులు బట్ట పరశు రాములు, దుద్దెడ మాజీ సర్పంచ్ మహదేవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంచాల శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్ , కొండపాక మండల యువజన ఉపాధ్యక్షులు మెరుగు ప్రభాస్, దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షులు పంజ అఖిల్యాదవ్, అంకిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అంజయ్య, రవీంద్ర నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమురయ్య, సిద్దులు, కనకయ్య, బందరం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం, మల్లికార్జున్, మిద్దె సురేష్, గంగుల మల్లేశం, సురేంధర్ పంభాల, హొటల్ రాజు, రాజు, కొలుపుల గంగాధర్, కొండపాక గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, సిరిసినగండ్ల కరుణాకర్, అడ్వకేట్ రాజు, దేశాయ్ రెడ్డి, వడ్లకొండ రాజు, మాజీ ఉపసర్పంచ్ నరసింగరావు, చుక్క యాదయ్య, దర్గా శేఖర్, సలీం, మాజీ వార్డ్ మెంబర్ ప్రవీణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సురేందర్, రాజు, ఆరేపల్లి శ్రీను, మల్లేశం, మిద్దె సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి మండలంలో పులి సంచారం

### - భయాందోళన గ్రామస్తులు - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై గోవర్ధన్

నర్సంపేట డిసెంబర్ 27( తెలంగాణ పత్రిక ప్రతినిధి):వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం రుద్రగుడెం పరిసర గ్రామాల్లోని పంట పొలాల్లో పులి సంచరిస్తున్నట్లు రైతులు తెలిపారు. శుక్రవారం ఉదయం పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు పులి అడుగులను గుర్తించారు. భయాందోళనకు గురైన రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

ఘటన స్థలానికి చేరుకున్న నర్సంపేట రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ పంట పొలాల్లో ఉన్న అడుగులను పరిశీలించి అవి పులి అడుగులే అని నిర్ధారించారు. పులి సంచారం నిజమే అని ఫారెస్ట్ అధికారులు నిర్ధారించడంతో స్థానిక ఎస్సై గోవర్ధన్ రుద్రగూడెం గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ పనులు త్వరగా ముగించుకొని చీకటి పడకముందే ఇళ్లకు చేరుకోవాలని గ్రామాల్లో దండోరా వేయించారు.



## బీజేపీ బూత్ కమిటి అధ్యక్షుల ఎన్నిక



కొడిమ్యాల డిసెంబర్. 27.తెలంగాణ పత్రిక..రామడుగు మండలంలోని రుద్రారం (గ్రామంలో బూత్ కమిటీ అధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినాయి. బూత్ నెంబర్ 98 అద్యక్షులుగా కోటగిరి ప్రశాంతాచారి బూత్ కమిటి సబ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిబీపీ మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మరియు శక్తి కేంద్రం ఇన్చార్జి కట్ట రవిందర్ బిఓపి మాజీ మండల అధ్యక్షులు - జిట్టవేణి అంజిబాబు మండల నాయకులు మునిగంటి- శ్రీనివాసాచారి. కోటగిరి ప్రశాంత చారి. కోటగిరి రవీంద్ర చారి. కట్ట పురుషొత్తమాచారి. కోటగిరి నాగరాజు చారి చొప్పదండి కౌశిక్ చిలుముల రాజకుమార్, బండారి శివకుమార్. సీనియర్ నాయకుడు మరియు బి.జె పి జిల్లా మాజి కార్యవర్గ సభ్యులు కోటగిరి అంజనేయులు కోటగిరి సత్యనారాయణ మండల శేఖర్ ఓరుగంట మహేష్. బిజెపి నాయకులు పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తల పని చేయాలని బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్,శక్తి కేంద్రం ఇన్చార్జి కట్ట రవిందర్ కార్యకర్తలను కోరారు.

## వేములవాడలో బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ప్రారంభం



వేములవాడ, డిసెంబర్ 27తెలంగాణ దినపత్రికవేములవాడ పట్టణం శుక్రవారం ఉత్తర తెలంగాణ, బీసీ సాధికారిత సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్యక్రమాలు నిర్వహించడానికి వేములవాడ అనుకూలంగా ఉంటుందన్నారు.

## గోవులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: కలెక్టర్



వేములవాడ, డిసెంబర్ 27తెలంగాణ దినపత్రిక:రాజన్న గోవులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. వేములవాడ మండలం తిప్పాపూర్లోని గోశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. గోశాలలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సివిల్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గోవుల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.

## వేములవాడబొమ్మల షాప్ లో చోరీ.. సీసీ టీవీ దృశ్యాలివే




వేములవాడ, డిసెంబర్ 27తెలంగాణ దినపత్రిక :వేములవాడ పట్టణం లోని బద్ది పోచమ్మ వీధి బీజేపీ ఆఫీస్కి ఎదురుగా ఉన్న బొమ్మల షాప్, మిఠాయి దుకాణంలో గురువారం రాత్రి దొంగతనం జరిగినట్లు తెలుస్తోంది. ఎవరో వచ్చి చోరీ చేసినట్లు సీసీ ఫుటేజ్లో రికార్డయింది. దీంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చోరీలో రూ.5వేల నగదుతో పాటు ఆరువేల విలువగల బొమ్మలు అపహరించారని షాప్ యజమాని మల్లేశం చెప్పారు.

## ఎల్ఈడీ ప్రదర్శనతో హెచ్ఐవి పై అవగాహన



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పరిధిపేట్, మాందాపూర్ లలో ఎల్ఈడి చిత్ర ప్రదర్శనతో హెచ్ఐవీ, సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవీ, సుఖ వ్యాధుల నివారణ జాగ్రత్తలను వివరించారు. ఆయా వ్యాధులపై సేవలు అందించే కేంద్రాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ బాలకిషన్, స్థానికులు, యువకులు పాల్గొన్నారు.

# కోల్ బెల్ట్‌లో కళాకారులకు కొదవ లేదు

## ప్రముఖ దర్శకుడు శంకర్





మందమర్రి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):–కోల్ బెల్ట్ ప్రాంతం కవులకు, రచయితలకు, కళాకారులకు పెట్టింది పేరు అని, ఈ ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని సౌత్ ఇండియా డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ సినీ దర్శకుడు ఎన్ శంకర్ తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజ్, స్థానిక కళాకారులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పట్టణంలోని ఎన్హెచ్ఏఐ టోల్ ప్లాజా సమీపంలో గల గఫూర్ బాబా దర్గాను సందర్శించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఎస్వీ టెంపుల్ ఏరియాలో గల గఫూర్ బాబా పీరీలను దర్శించుకొని, దట్టీలు కట్టి, మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా దర్శకుడు ఎన్ శంకర్, ఆయన కుమారుడు దినేష్ లను కలిపి, గఫూర్ బాబా ప్రత్యేక ప్రార్థనలు జరిపి, వారిని ఆశీర్వదించారు. అనంతరం పట్టణంలోని వెంకటేశ్వర దేవస్థానంలో స్థానిక కళాకారులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతం సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక అని తెలిపారు. కోల్ బెల్ట్ ప్రాంతం సబ్బండ వర్గాలకు నిలయమని, ఈ నేల ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. జై బోలో తెలంగాణ సినిమా పాట చిత్రీకరణ సమయంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు తెలిపే పీర్ల పండుగకు సంబంధించిన సన్నివేశ చిత్రీకరణలో పట్టణానికి చెందిన గఫూర్ బాబా పీరీలను వాడుకోవడం జరి గిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అన్ని మతాల దేవుళ్ళ ఆశీస్సులు కోరడం జరిగిందని, అప్పుడు మొక్కిన మొక్కులను చెల్లించేందుకే ఇక్కడికి వచ్చానని స్పష్టం చేశారు. త్వరలోనే తెలంగాణ (దక్కన్ ప్రాంత) ఔన్నత్యాన్ని, నాటి నిజాం నవాబుల కాలం నుండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన చరిత్రను అందరికీ తెలిసేలా వెబ్ సిరీస్ రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాంస్కృతిక విప్లవం తీసుకువచ్చిన పట్టణానికి చెందిన కళాకారుడు అంతడుపుల నాగరాజుకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా నాగరాజుకు సముచిత స్థానం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు సాధనవేని ప్రభాకర్, లయోలా కుమార్, సాదుల సాంబయ్య, ముల్కల్ల శంకర్, ఎగ్గేటి రాజేశ్వర్ రావు, బియ్యాల ఉపేందర్, ఉప్పులేటి రాజమౌళి, హనుమాండ్ల మధుకర్, రాకం సంతోష్, కొండపర్తి సది, ఎర్రవేని రమేష్ యాదవ్, క్రేజీ విజయ్,ఏ రాజు, పోలు సంపత్, నీలాల శ్రీనివాస్, ఉడుత సాగర్, ఆర్కే సంపత్, అడ్డగురి లక్ష్మణ్, వేల్పుల రమేష్, అడ్లూరి గిరి , స్థానికులు గట్ల సారంగపాణి, రాయబారపు జనార్ధన్ లు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట కృష్ణవేణి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక): –జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలో అగ్నిమాపక శాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కృష్ణవేణి ఉన్నత పాఠశాలపై చర్యలు తీసుకొని, పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ జన సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లక్షెట్టిపేట మండలంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల అగ్నిమాపక నిబంధలకు విరుద్ధంగా అగ్నిమాపక నిబంధనలు పాటించకుండా, ఫైర్ సేఫ్టీ లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం ఆ పాఠశాల చుట్టూ అగ్నిమాపక యంత్రాలు తిరగడానికి సరైన స్థలం, అగ్నిమాపక యంత్రాలు లేవని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత



వహిస్తారని మండిపడ్డారు. వెంటనే అగ్నిమాపక అధికారులు స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కృష్ణవేణి ఉన్నత పాఠశాలపై చర్యలు తీసుకొని, పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ పుట్టినరోజు వేడుకలు



కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 27:కరీంనగర్ 29వ డివిజన్ లో పాత బజార్ శివాలయంలో నగర టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మరియు నగర పలక సంస్థ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణి హరిశంకర్ గర్ల పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట శివాలయం లో దంపతులు ఇద్దరు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదపండితులు వారికి ఆశీర్వచనం చేసి వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తర్వాత డివిజన్ ప్రెసిడెంట్ జెల్లోజి శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కేకును చల్ల స్వరూపా రాణి హరి శంకర్ గార్లు కేకు కట్ చేసి అందరికీ సీట్స్ మరియు కేక్ పంపిణీ చేశారు. భారీగా హాజరు అయినా బిఆరస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 29డివిజన్ ప్రెసిడెంట్ జెల్లోజి శ్రీనివాస్ కర్ర సూర్య శేఖర్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ నయీం భాయ్ బిఆరస్ పార్టీ యువ నాయకుడు మేచినేని పవన్ రావు, జావేద్, సందీప్, ముక్క శశిధర్, సాయికిరణ్ ఠాకూర్, పొన్నాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మంత్రి మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ నేతలు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 27) కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నాటి ప్రధాని పీవీ నరసింహ రావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో, జిడిపి వృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషించారు. దాదాపు దశాబ్ద కాలం పాటు దేశ ప్రధానిగా సుదీర్ఘ సేవలు అందించి తనదైన ముద్రవేసిన గొప్ప వ్యక్తి, ఆలోచనపరుడు, నిర్వాహకుడు ,దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ, దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో, దేశాన్ని ఆర్థిక శక్తిగా మార్చడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్.నిజాయితీపరుడైన మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా



ప్రార్థిస్తున్నాము.ఈ కార్యక్రమంలో టీపీసీసీ బీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ తౌటం రవీందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా,, మౌటం కుమారాస్వామి తదితరులు పాల్గొన్నారు

# 1, 350 కిలోల గంజాయిని పట్టుకున్న ఉప్పల్ పోలీసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నెంబర్ 27 (తెలంగాణ పత్రిక):డీపీ ఈ ఓ మల్కాజిగిరి సూచనల మేరకు మరియు ఏ ఈ ఎస్ మల్కాజ్గిరి పర్యవేక్షణలో శుక్రవారం సాయంకాలం ఎస్ హెచ్ ఓ ఉప్పల్ సిబ్బందితో కలిసి ఉప్పల్ మల్లాపూర్ లో అక్రమంగా ఎండు గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఒక వ్యక్తి ని పెద్ద చెరువు, నాచారం లో పట్టుకున్నారు %ూ%1: చవన్ సతీష్ %ూ/శీ%. చావన్ రతన్, %=/శీ%. మల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ వద్ద నుంచి (1.350) కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. తదుపరి నిందితుడిని విచారణ చేయగా అతను ఆంధ్ర నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు.దానిని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నాడు.

కేసులో పాల్గొన్న అధికారులు

1. బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్
2. పి. నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్
3. ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తే జిపిలకు తాళం వేస్తాం

**- ఎండింగ్ బిల్లులను విడుదల చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన మాజీసర్పంచులు...- అప్పులు చేసి గ్రామాల్లో తిరగలేకపోతున్నామని ఆవేదన...- సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలి...- పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్...- ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి...**

చిగురుమామిడి,డిసెంబర్27 (తెలంగాణ పత్రిక):గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా మరిన్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే తాము నిర్మించిన గ్రామ పంచాయతీలకు తాళాలు వేస్తామని తాజామాజీసర్పంచులు శుక్రవారం స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మాజీసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జక్కుల రవీందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీసర్పంచ్ ల ఫోరం ఆదేశాల మేరకు తమ సమస్యలను రాసి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ముందు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి,వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు.గ్రామాలలో పలు అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇవ్వక,అప్పుల ఇచ్చిన వారికి వడ్డీలు కట్టలేక తీవ్ర వేధింపులకు గురవుతున్నామని,సర్పంచుల కుటుంబాలు చిన్న బిన్నమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం.సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని,పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని మాజీసర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న నినాదంతో తమ



గ్రామాలను అప్పులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తే అధికారం రాకముందు మరో మాట గద్దెనెక్కాక మరొక మాట మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచులను అవమాన పరుస్తుందని వారు ధ్వజమెత్తారు. తమకు పెండింగ్ బిల్లులు చెల్లించకుండా రాబోయే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని చూస్తే అడుగడుగునా అడ్డుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మాజీమండల అధ్యక్షుడు జక్కుల రవీందర్,సన్నీల్ల వెంకటేష్,గోలి బాపు రెడ్డి,నాగేల్లి వకుళా లక్ష్మారెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్, ముప్పిడి నరసింహారెడ్డి,చెప్యాల మమత శ్రీనివాస్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# .. స్థానిక స్వర్ణకారుని అప్రైజర్ గా నియమించాలి..

## .. కేడిసిసి బ్యాంకు కు స్వర్ణకార సంఘ సభ్యుల వినతిపత్రం..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 27 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ కు శుక్రవారం రోజున స్వర్ణకార సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులను తీసుకోవడంపై మాకు అన్యాయం జరిగిందని బ్యాంకులో గోల్డ్ అప్రైజర్ గా పనిచేస్తున్న వ్యక్తికి మండల సంఘానికి సంబంధం లేదని మండలానికి చెందిన స్వర్ణకారుని అప్రైజర్ గా ఏర్పాటు చేయాలని మాకు న్యాయం జరిగే వరకూ విశ్రమించేది లేదని చైర్మన్ రవీందర్ రావు వెంటనే ఈ సమస్యపై వెంటనే స్పందించి మాకు న్యాయం జరిగేలా చూడాలని స్వర్ణకార సంఘ సభ్యులు కోరారు ఈ ఫిర్యాదు కార్యక్రమంలో అల్లేపల్లి రాజారాం తూమ్మనపల్లి రాజేష్ చోక్కయ్య నాగరాజు శ్రీధర్ భాస్కర్ తోపాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిరోజు అమ్మవారి సన్నిధిలో గాయత్రి యజ్ఞం



వేములవాడ, డిసెంబర్ 27తెలంగాణ దినపత్రిక వేములవాడ పట్టణంలోని శ్రీవేద మాత గాయత్రి దేవాలయంలో ఉదయం 7:30కు ప్రతిరోజు నిత్యహగ్నోత్రం, గాయత్రి యజ్ఞం, మృత్యుంజయ యజ్ఞం నిర్వహిస్తున్నామని అర్చకులు భాస్కర్ తెలిపారు. ఎవరైనా భక్తులు పుట్టినరోజు, పెళ్లిరోజు ఎవరైనా ఆరోగ్యం మంచి లేకుంటే వారు తమకు తెలియజేస్తే వారి పేరుమీద పూజలు చేస్తామని చెప్పారు

# స్థానిక' ఎన్నికలు అప్పుడే నిర్వహించాలి: ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధిడిసెంబర్ 27కాంగ్రెస్ ప్రభుత్వంబీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్లో శుక్రవారం ఆమె బీసీ సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్లో పేర్కొన్నారని గుర్తు చేశారు. రిజర్వేషన్లు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరాపార్క్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ సభను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# మన్మోహన్ సింగ్ లేని లోటు తీర్చలేనిది

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక): –దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ లేని లోటును దేశ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ఎవరు తీర్చలేరని డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు ఆదేశాలు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ, వివిధ హెూదాల్లో మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన కో–ఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, కాంగ్రెస్ పార్టీ



కౌన్సిలర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ లేని లోటు తీర్చలేనిది

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (తెలంగాణ పత్రిక):**–దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ లేని లోటును దేశ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ఎవరు తీర్చలేరని డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు ఆదేశాలు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ, వివిధ హెూదాల్లో మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన కో–ఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక మండల

# అధ్యక్షుడుగా మంతెన రవీందర్

**కొండపాక, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):**తెలంగాణ చేనేత ఐక్యవేదిక కొండపాక మండల శాఖ అధ్యక్షునిగా కొండపాకకు చెందిన మంతెన రవీందర్ ను నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరా మోహన్ శుక్రవారం ఉత్తర్వులు అందజేసినట్లు రవీందరు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవిని అప్పగించిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు.



# డాక్టర్ మన్మోహన్ సింగ్ కు డీటీఎఫ్ సిద్దిపేట జిల్లా పక్షాన శ్రద్ధాంజలి

కొండపాక, డిసెంబర్ 27, (తెలంగాణ పత్రిక):సహనానికి, గంభీరతకు ప్రతీకగా నిలిచిన మన్మోహన్ సింగ్ భారత దేశానికి సేవలందించిన ఒక విలక్షణ నేతని, ఆర్థిక మేధావిగా దేశాన్ని సంక్షోభం నుంచి బయటపడేలా చేసి, అభివృద్ధి పథంలో నడిపించడంలో ఆయన పాత్ర అపారమైనదని డిటిఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్రబాబును పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కొండపాక మండలంలోని దుద్దెడలో విలేకరులతో మాట్లాడుతూ 1991 ఆర్థిక సంస్కరణల ద్వారా దేశానికి కొత్త దిశ చూపించిన ఆయన, ప్రధానమంత్రిగా ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టడంలో కీలకంగా వ్యవహరించారని కొనియాడారు. దయ, నిజాయితీ, విజ్ఞతకు నిలువెత్తు సాక్ష్యంగా ఆయన జీవితం నిలిచిందన్నారు. ఆయనను గూర్చి నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్య



సేన్ చెప్పినట్లుగా, "మన్మోహన్ సింగ్ ఆర్థిక దూరదృష్టి భారత దేశ ఆర్థిక సంస్కరణలకు బలమైన పునాది వేసింది." "మన్మోహన్ సింగ్ రాజకీయంలో ఉన్నత ప్రమాణాలకు నిలువెత్తు నిదర్శనం, ఆయన సాధారణత గొప్పతనానికి ప్రతీక." అని పేర్కొన్నారు. ఇలాంటి మహానేతకు మనం అందరం శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఆయన సేవలు ఎప్పటికీ భారత ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల చంద్రభాను దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27:మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరమని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన అన్నారు. మన్మోహన్‌సింగ్ దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు."మన్మోహన్‌సింగ్ మరణం చాలా బాధాకరం. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది. దేశానికి మన్మోహన్‌సింగ్ అవిశ్రాంతంగా సేవలందించారని గుర్తు చేశారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారనీ, ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకొచ్చారనీ, అనేక పదవులను మన్మోహన్ సమర్థంగా నిర్వహించారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా మన్మోహన్ కొత్త పుంతలు తొక్కించారని కొనియాడారు. మన్మోహన్‌సింగ్ అందించిన సేవలు చిరస్మరణీయమైనవని గుర్తు చేశారు.

# జనవరి 1 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏపీజీవీబీ

**ఈ నెల 31 వరకు సేవలకు తాత్కాలిక అంతరాయం**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27(తెలంగాణ పత్రిక): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకును జనవరి 1 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేస్తున్నందున నేటి(శనివారం) నుంచి ఈ నెల 31 వరకు బ్యాంకింగ్ సేవలు నిలిపివేయనున్నట్లు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట శాఖ ఏపీజీవీబీ బ్యాంకుచీఫ్ మేనేజర్ అజయ్ ఆనంద్ తెలిపారు. శుక్రవారం బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు సహకరించాలని కోరారు.యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్‌సేవలు సైతం అందుబాటులో ఉండవని తెలిపారు. ఖాతా నెంబరు మారదని ఇంకా బ్యాంకుకు సంబంధించిన సందేహాలు ఉంటే బ్రాంచ్‌లో సంప్రదించాలన్నారు.



# నేర నియంత్రణలో మన్యం పోలీసు!

ములుగు : ప్రజలకు ఏ ఆపదవచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులే. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడేందుకు తమ జీవితాలను సైతం పణంగా పెట్టి సేవలందించేది వారే. మన్యం ప్రజల రక్షణ కు భరోసానిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలొదిలిన వారెందరో ఉన్నారు. మన్యం ప్రాంతాలలో మావోయిస్టులతో పోరాడి ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టడం, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి జిల్లా పోలీసులు చూపుతున్న చొరవ ప్రశంసనీయమైనది. అడవులతో పాటు, ఉత్తరాది రాష్ట్రాల సరిహద్దులో ఉన్న జిల్లాలో నేరాలు జరగకుండా చూడాలనేది పోలీసుల లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా మావోయిస్టుల ప్రభావం తగ్గించాలని చూస్తున్నారు. జిల్లాలోకి ప్రవేశించగానే ప్రతి వ్యక్తి సీసీ కెమెరా నిఘాలో ఉండాలన్న భావనతో జిల్లా ఎస్పీ శబరీష్ వినూత్నంగా ఆలోచించారు. నేరాల జిల్లా వ్యాప్తంగా వినూత్నంగా, విభిన్నంగా సోలార్ ప్యానల్‌తో నడిచే 370 సీసీ కెమెరాలను ములుగు పోలీసు స్టేషన్‌లోని సీసీ కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానించారు. ప్రస్తుతం యువతను పెడతోవ పట్టిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడంలో పోలీసుల కృషి ప్రశంసనీయంగాఉంది. ఆయా మండలాల్లో యువతకు, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్న గంజాయిని అరికట్టేందుకు పగలు, రాత్రనక తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 3.58



లక్షల విలువైన గంజాయిని పట్టుకుని, విక్రయదారులు, రవాణా చేసేవారిపై కేసులు నమోదు చేశారు. దట్టమైన అడవుల్లో మావోయిస్టులు వారికి రక్షణగా ఉండేలా అనేక ప్రాంతాల్లో మందుపాతరలు అమర్చారని పోలీసులు గుర్తించారు. అడవుల్లో నివసించే ప్రజల ప్రాణాలకు వీటి వల్ల ముప్పు ఉందని భావించి జిల్లా ఎస్పీ శబరీష్ అడవుల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించారు.

ఈఏడాది 12 మందుపాతరలను నిర్వీర్యం చేశారు. రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుం బాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. రహదారిపై భద్రతను పర్యవేక్షించే పోలీసులు గతంలో నిబంధలను అతిక్రమిస్తే వారికి జరిమానాలు విధిం చేవారు. కాని మార్పు రాకపోవడాన్ని గుర్తించి మార్పు తేవాలని చూస్తున్నారు. శిరస్త్రాణం ధరించాలని, కారు సీటు బెల్టు ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు.

# కుటుంబ నిర్ధారణ.. 75 శాతమే!

భూపాలపల్లి :రుణమాఫీ కాని అన్నదాతలకు ఎదురుచూపులు తప్పడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల రుణాలు మాఫీ చేయగా.. చాలా మందికి వర్తించలేదని ఆందోళన వ్యక్తమైంది. అత్యల్పంగా ములుగు జిల్లాలో 18,696 మంది రైతులకు రూ.165.53 కోట్లు మాఫీ అయ్యాయి. రైతు పంట రుణమాఫీ కార్యక్రమానికి సంబంధించి పథకానికి అర్హులై ఉండి రేషన్ కార్డు లేకపోవడంతో రుణమాఫీ చాలా మంది రైతులకు వర్తించలేదు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ అర్హులైన కుటుంబాల నిర్ధారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించింది. మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంటింటికీ తిరుగుతూ కార్యక్రమం చేపట్టారు. శనివారంతో ఈ కార్యక్రమం పూర్తికాగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 75 శాతమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. అత్యధికంగా భూపాలపల్లి జిల్లాలో 81 శాతం జరగ్గా, అత్యల్పంగా మహబూబాబాద్ జిల్లాలో 60 శాతమే పూర్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా



మొత్తం 48,297 కుటుంబాలకు గాను 36,279 కుటుంబాల నిర్ధారణ పూర్తయింది.. ఇంకా 25 శాతం మిగిలిపోవడం గమనార్హం.. వారందరికీ రుణమాఫీ కానట్లేనని అధికారులు అంటున్నారు.

# సుబాబుల్ లోడు.. వస్తోందంటే దడ..!

మధిర :వివిధ ప్రాంతాల్లోని పేపర్ మిల్లులకు సుబాబుల్ లోడు లారీలు మధిర మీదుగా నిత్యం వెళ్తుంటాయి. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ, చందర్లపాడు, వీరులపాడు మండలాలతో పాటు మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని పలు గ్రామాల నుంచి వచ్చే పలు లారీలు అధిక లోడుతో.. అతివేగంగా వెళ్తున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొన్ని ఘటనల్లో ఆగి ఉన్న సుబాబుల్ లోడు వాహనాలను ఢీకొని ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇరువైపులా పొడచుకు వచ్చేలా ఉండే కర్రలు తగిలి పాదచారులు గాయాలపాలయ్యే ఘటనలు అనేకం ఉన్నాయి. లోడు వాహనాలు మోటారు వాహన చట్టం నిబంధనలు పాటించటం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా రవాణా, పోలీసు శాఖ అధికారులు స్పందించి సుబాబుల్ లోడు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# యువత చూపు.. మద్యపాన నిషేధం వైపు..!

ఆత్మకూర్(ఎస్): గట్టికల్‌లో మద్య నిషేధానికి కదిలిన యువకులు అర్ధరాత్రి వరకు గొడవలు, ఘర్షణలు, నలభై ఏళ్లకే కాలేయం, మూత్రపిండాలు దెబ్బతిని ఇంటిపెద్ద మృతి, చిన్న వయసులోనే వితంతువుగా మారిన మహిళలు, వారిపై పిల్లల భారం, తాగొచ్చి భర్త చేసే అల్లరికి తాళలేక పుట్టింటికి వెళ్లిన భార్య.. ఆలుమగల పంచాయితీలో నలిగిన చిన్నారులు.. ఇవీ పల్లెల్లో విచ్చలవిడి మద్యం విక్రయాలతో కనిపిస్తున్న హృదయ విదారక దృశ్యాలు. పగలూ, రాత్రి మద్యం విక్రయించే గొలుసు దుకాణాలు పచ్చని సంసారాల్లో చిచ్చురేపుతున్నాయి. కుటుంబాలను రోడ్డున పడేస్తున్నాయి. ఈ ఘటనలను కళ్లారచూసిన యువత మద్యపాన నిషేధం వైపు అడుగులు వేస్తోంది. సూర్యాపేట జిల్లాలోని ఆత్మకూర్(ఎస్) మండలంలో పలు గ్రామాల్లో యువ చైతన్యం మద్యం మహమ్మారిపై ఉక్కుపాదం మోపుతోంది. మండలంలోని ఇస్తాళాపురం గ్రామంలో 2015 సెప్టెంబరు 21 నుంచి మద్యపాన నిషేధం అమలులోకి వచ్చింది. తొమ్మిదేళ్లు పూర్తి చేసుకొని పదో సంవత్సరంలోకి అడుగిడింది. ఈ గ్రామంలోని మహసేన, యువ, వింగ్స్ తదితర యువజన సంఘాల యువకులు ఏళ్లతరబడి పట్టుదలతో కట్టడి చేయడంతోపాటు జరిమానాలు విధిస్తున్నారు. ఇస్తళాపురం గ్రామం స్ఫూర్తితో ఇటీవల అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని గట్టికల్, పాతర్లపహాడ్ గ్రామాల్లో మద్యపానాన్ని నిషేధించాలంటూ తీర్మానాలు చేశారు. ఆ తీర్మానం గట్టికల్‌లో ఈ నెల 14 నుంచి, పాతర్లపహాడ్‌లో 16 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ ఉద్యమంలో యువజన సంఘాలు అఖిలపక్ష పార్టీలు, అధికారులకు,



పోలీసులకు పూర్తి సహకారం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజా చైతన్యం కోసం ద్విచక్ర వాహన ర్యాలీలు తీశారు. ప్రతి గొలుసు దుకాణానికి వెళ్లి అవగాహన కల్పించి మూసి వేయించారు. గట్టికల్‌లో జైభారత్, సర్దార్, అరుంధతి, కంఠమహేశ్వర, లెనిన్, సర్వోత్తమ్, చైతన్య జ్యోతి, గోల్డెన్‌స్టార్, బంగారుగడ్డ యువజన సంఘాల సభ్యులు ఉద్యమంలో పాలుపంచుకున్నారు. పాతర్లపహాడ్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ యంగ్‌స్టార్ యువజన సంఘం, గోల్డెన్‌స్టార్, కౌండిన్య, నవోదయ యువజన సంఘం యువకులు అఖిలపక్ష నాయకులతో కలిసి గ్రామస్థులను చైతన్యపరిచారు. మండలంలో ముక్కుడుదేవులపల్లి, తుమ్మలపెన్‌పహాడ్‌లోనూ యువజన సంఘాల ప్రతినిధులు గొలుసు దుకాణాలను మూసి వేయించేందుకు గ్రామపెద్దలతో చర్చలు జరుపుతున్నారు.

# పల్లెల్లో దళారులు, దడువాయిల దందా మోసపోతున్న పత్తి రైతులు



ఆత్మకూర్(ఎస్):ఆత్మకూర్(ఎస్)లో తప్పుడు తూకాల వ్యవహారంపై దళారులను నిలదీస్తున్న రైతులు ఇటీవల చివ్వెంల మండలానికి చెందిన ఓ వ్యక్తి, మరో దళారి కలిసి మూసీ ప్రాంతంలోని ఇటుకపహాడ్‌లో పత్తిని కొనుగోలు చేస్తుండగా తూకంలో తేడాలు రావడంతో రైతులు గొడవకు దిగారు. ఆత్మకూర్(ఎస్) మండలానికి చెందిన ఓ పత్తి వ్యాపారి చివ్వెంల మండలం గుంజలూరులో ముగ్గురు రైతుల వద్ద పత్తి కొనుగోలు చేశారు. ఒకసారి 74 కిలోలు తూకం వచ్చిన పత్తి బస్తాను అనుమానంతో రెండోసారి తూకం వేస్తే 81కిలోలకు పెరిగింది. ఏడు కిలోలు తేడా రావడంతో రైతులు ఆగ్రహించారు. కాంటాలను నిలిపేశారు. ఒక్క రోజులో వంద క్వింటాళ్ల పత్తి కాంటా వేస్తే అందులో తప్పుడు తూకం ద్వారా 10 నుంచి 15 క్వింటాళ్ల వరకు కొన్నవారికి మిగలాలి.' ఇదీ పల్లెల్లో పత్తి కొనుగోలుకు దళారులు అనుసరిస్తున్న విధానం. ఈ మోసంలో తూకం వేసిన దడువాయి రోజూ రూ.5 వేల నుంచి 10 వేల వరకు దక్కితే, లక్షల రూపాయలు దళారుల జేబుల్లోకి వెళ్తున్నాయి. రోజూ ఇదే దందా.. ఇదే మోసం. పర్యవేక్షణ చేపట్టి అడ్డుకునే వారు లేరు. గ్రామాల్లో పత్తి కొంటామంటూ వచ్చే వ్యాపారులు ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతులు నిలువునా ముంచుతున్నారు. ఏళ్లకొద్దీ ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో తప్పుడు కాంటాలతో పత్తి వ్యాపారం మోసం చేస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరుకాయలుగా విస్తరించుకుంటున్నారు. ముఖ్యంగా తూకంలో మోసం చేసి క్వింటాకు పది కిలోల వరకు రైతుకు తక్కువగా చూపిస్తున్నారు. దళారుల మోసాల కారణంగా రైతులు అప్పులపాలవుతున్నారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈ రెండేళ్లుగా పత్తి వ్యాపారంలో దళారులు నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. తమకు నమ్మకమైన దడవాయిలను పెట్టుకొని గ్రామగ్రామాన బేరం చేస్తూ కొండి కాంటాలను ఉపయోగిస్తూ కర్షకులను నట్టేట ముంచుతున్నారు. కొండి కాంటాల వల్ల క్వింటాకు ఐదు నుంచి పది కిలోల వరకు రైతుకు తక్కువ తూకం చూపిస్తారు. ఆత్మకూర్(ఎస్) మండలకేంద్రంలో ఆదివారం రెండు వర్గాలుగా మారిన పత్తి దళారులు గ్రామ పంచాయతీలో గొడవ పడ్డారు. గమనించిన స్థానిక రైతులు వారికి ఎదురు తిరిగి కాంటాలలో చేస్తున్న మోసాలపై నిలదీశారు. ఏటా పత్తి దళారుల చేతుల్లో పడి వేలాది మంది రైతులు రూ.లక్షల్లో నష్టపోతున్నారు.

# టోకెన్ ఉంటేనే కొనుగోళ్లు..!

నల్గొండ:యాదాద్రి భువనగిరి జిల్లాల వ్యాప్తంగా 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ప్రారం భమయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వాటిల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం తనిఖీలు చేపడుతోంది. పర్యవేక్షణకు మండల స్థాయిలోనూ కమిటీలు ఏర్పాటు చేశారు. అవకతవకల నివారణకు గతంలో మాదిరిగానే ఈసారి కూడా టోకెన్ల విధానం అమలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 907 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 10.42 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేసి సన్న, దొడ్డు రకం వడ్లను వేర్వేరుగా కొనడానికి కేంద్రాలు ఏర్పాటు చేశారు. టోకెన్ విధానం లేనప్పుడు కేంద్రం నిర్వాహకులు అవకతవకలకు పాల్పడేవారు. నగదు ముట్టజెప్పిన రైతుల ధాన్యాన్ని కాంటాలు వేశారు. మిల్లర్లు ఆ ధాన్యానికి కోత విధించేవారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. ఇతర గ్రామాల ధాన్యాన్ని, దళారుల సరకునూ ఆయా నిర్వాహకులు కొనుగోలు చేసేవారు. దీంతో కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతులు ఇబ్బందులు పడాల్సిన వచ్చేది. కొనుగోళ్లలో పెద్ద



ఎత్తున అవినీతి జరుగుతోందనే ఆరోపణలు రావడంతో రెండేళ్ల క్రితం టోకెన్ విధానాన్ని ప్రవేశపెట్టారు.అవకతవకలకు తావు లేకుండా సజావుగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ముందుగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసిన సమయంలో నిర్వాహకులు రైతు పేరు, వివరాలు నమోదు చేసుకుంటారు. మండల వ్యవసాయ అధికారులు ధాన్యం తేమ శాతం పరిశీలిస్తారు. 17 శాతం తేమ వచ్చినసంబంధిత రైతుకు టోకెన్ అందిస్తారు. దాని ప్రకారం ధాన్యా న్ని బస్తాల్లో ఎప్పుడు నింపుతారు, మిల్లుకు ఎప్పుడు తరలిస్తారో.. చెబుతారు.

# పరికరాల కొరత.. సాగని విద్యుదీకరణ



నల్గొండ : దిమ్మె నిర్మించినా ఏర్పాటు చేయని విద్యుత్తు నియంత్రిక

పెరుగుతున్న విద్యుత్తు సర్వీసులకు అనుగుణంగా చేపడుతున్న విద్యుదీకరణ పనులకు బ్రేకులు పడుతున్నాయి. సంస్థలో పరికరాల కొరత వేధిస్తోంది. వానాకాలం పంటల నూర్పిడి పూర్తి కానుండటంతో నిలిచిన, కొత్తగా చేపట్టాల్సిన పనులు ప్రారంభించేందుకు గుత్తేదారులు ముందుకు వస్తున్నా.. విద్యుదీకరణ పనులకు కావాల్సిన ప్రధాన పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయి. దీంతో రైతులు, వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక చోట కాకుండా దాని పరిధిలోని గ్రామాల్లో సరఫరాలో అంతరాయం చోటు చేసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు 10 వేలకు పైగా ఉచిత వ్యవసాయ బోరుబావుల సర్వీసులను ఇటీవల విడుదల చేసింది. వాటికి కరెంటు సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుదీకరణ పనులు చేపట్టాల్సి ఉంది. చాలా ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు రైతులు సొంత ఖర్చులతో దిమ్మెలు నిర్మించుకుని పరికరాల కోసం ఎదురు చూస్తున్నారు. లోవోల్టేజీ ఉన్న ప్రాంతాల్లో టీఎస్డీ స్కీం ద్వారా నియంత్రికల సామర్థ్యం పెంచాల్సి ఉంది. రైతులు విద్యుత్తు నియంత్రికల కోసం డీడీలు చెల్లించినా.. మంజూరైన స్తంభాలు, తీగ, ఏబీ స్విచ్‌లు, హెడ్జ్ ఫ్యూజుల కాసారాలు, క్లాంపులు వంటి సామగ్రి నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం అధికారులు అందించలేకపోతున్నారు. నియంత్రికల వద్ద కరెంటు సరఫరాను నియంత్రించడంలో కీలకమైన ఏబీ స్విచ్‌ల కొరత ఎప్పటి నుంచో వేధిస్తోం ది. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే విద్యుత్తు ఉపకేంద్రాల్లో కరెంటు సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఒక చోట కాకుండా దాని పరిధిలోని గ్రామాల్లో సరఫరాలో అంతరాయం చోటు చేసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు 10 వేలకు పైగా ఉచిత వ్యవసాయ బోరుబావుల సర్వీసులను ఇటీవల విడుదల చేసింది. వాటికి కరెంటు సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుదీకరణ పనులు చేపట్టాల్సి ఉంది. చాలా ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు రైతులు సొంత ఖర్చులతో దిమ్మెలు నిర్మించుకుని పరికరాల కోసం ఎదురు చూస్తున్నారు. లోవోల్టేజీ ఉన్న ప్రాంతాల్లో టీఎస్డీ స్కీం ద్వారానియంత్రికల సామర్థ్యం పెంచాల్సి ఉంది. అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ నియంత్రికల కొరతతో పనుల్లో జాప్యం నెలకొంటుంది. దేవరకొండ, నల్గొండ, ఆలేరు, మునుగోడు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున పనులు చేపట్టాల్సి ఉండగా.. పరికరాల కొరతతో అవాంతరాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ, యాదాద్రి భువనగిరి సర్కిళ్ల పరిధిలో సుమారు 1050కి పైగా విద్యుత్తు నియంత్రికలు, 1125కిపైగా ఏబీ స్విచ్‌ల కొరత నెలకొంది. ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా విద్యుత్తు శాఖలపై సమీక్ష నిర్వహించారు. పరికరాల కొరతను అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో పాటు సీఎండీతో చర్చించినట్లు తెలిసింది. మంత్రి కోమటిరెడ్డిచొరవతో 250 వరకు నియంత్రికలు అందజేస్తామని హామీ ఇచ్చారని సమాచారం. ఈ మేరకు ఇటీవల వంద ట్రాన్స్‌ఫార్మర్లు నల్గొండ జిల్లాకు చేరినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇంకా 900లకు పైగా విద్యుత్తు నియంత్రికలు తక్షణం అవసరం ఉంది. వెంకటేశ్వర్లు, ఎస్ఈ, విద్యుత్తు సంస్థ నల్గొండ సర్కిల్ కొత్తగా బాధ్యతలు స్వీకరించాను. పూర్తి వివరాలు తెలుసుకుంటాం.